జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం, 25 ఏప్రిల్ 2025 | సంపుటి: 18 | సంచిక: 48 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , చైత్రమాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 06:15 AM , సూర్యాస్తమయం : 06:32 PM. దిన ఆనందాది యోగము : వర్ధమాన యోగము , ఫలితము: ఉద్యోగము దైవ దర్శనం తీర్థయాత్రలకు మంచిది

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## పాక్ గగనతలం మూసివేత

**ప్రత్యామ్నాయా మార్గాల్లో విమాన ప్రయాణాలు**

న్యూఢిల్లీ,ఏప్రిల్24(ప్రజాజ్యోతి): భారత్- పాక్ మధ్య నెలకొన్న ద్వైపాక్షిక ఉద్రిక్తతల నేపథ్యంలో టాటా గ్రూపునకు చెందిన విమానయాన సంస్థ ఎయిరిండియా కీలక ప్రకటన చేసింది. భారత్‌కు చెందిన విమానాలకు తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు- ప్రకటించిన

మిగతా1 2లో..

## మోడీకి ఇజ్రాయిల్ ప్రధాని ఫోన్

**కాశ్మీర్ ఘటనపై సంపూర్ణ మద్దతు**

న్యూఢిల్లీ,ఏప్రిల్24(ప్రజాజ్యోతి): ప్రధాని నరేంద్రమోడీకి, ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ ఫోన్ చేశారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ఇరువురు నేతలు చర్చించుకున్నట్లు- విదేశాంగ

మిగతా 2లో..

## ఉగ్రవాదులు ఎక్కడ నక్కినా వెతికి శిక్షిస్తాం

**వారికి మద్దతు ఇస్తున్న వారిని సైతం వదలబోం**

కలలో కూడా ఊహించని విధంగా శిక్ష వేస్తాం

వారు భారీ మూల్యం చెల్లించుకోవాల్సిందే

బీహార్ పర్యటనలో మోడీ ఘాటు హెచ్చరిక



పట్నా,ఏప్రిల్24(ప్రజాజ్యోతి): ఉగ్రవాది ఎక్కడ నక్కినా సరే వెతికి మరీ శిక్షిస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న వారికి కలలో కూడా ఊహించని విధంగా కఠిన శిక్ష విధిస్తామన్నారు. ఇది భారతీయ ఆత్మపై జరిగిన దాడి అని ప్రధాని అభివర్ణించారు. ఇందుకు వారు భారీ మూల్యం చెల్లిచుకోక తప్పదన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా బిహార్‌లోని మధుబనిలో ఏర్పాటు-చేసిన కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా పహల్గాంలో ఉగ్రదాడి గురించి ఆయన ప్రస్తావిస్తూ.. ముష్కరులకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. తొలుత తన ప్రసంగం ఆరంభంలో పహల్గాం మృతులకు

మిగతా 2లో..

## హైదరాబాద్‌లో వరుస ఈవెంట్స్

**నిఘా హెచ్చరికలతో భద్రత కట్టుదిట్టం**

హైదరాబాద్,ఏప్రిల్24(ప్రజాజ్యోతి): కశ్మీర్ పహల్గాం ఉగ్రదాడి జరిగిన తరుణంలో మరిన్ని దాడులు జరిగే అవకాశం ఉందని కేంద్ర నిఘావర్గాల హెచ్చరికతో తెలంగాణ ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. నిఘా హెచ్చరికలతో పోలీసు శాఖ అప్రమత్తం అయ్యింది. హైదరాబాద్ లో ప్రతిష్టాత్మకమైన ఈవెంట్లు ఉన్న తరుణంలా

మిగతా 2లో..

## ములుగు కర్రగుట్టల్లో ఎన్‌కౌంటర్

**ఐదుగురు మావోయిస్టుల మృతి**

ములుగు,ఏప్రిల్24(ప్రజాజ్యోతి): ములుగు జిల్లాలోని తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భీమారంపాడు సమీపంలోని అటవీప్రాంతంలో

మిగతా 2లో..

## నేటినుంచి భారత్ సమ్మిట్

**ఘనంగా నిర్వహిస్తామన్న భట్టి**

హైదరాబాద్,ఏప్రిల్24(ప్రజాజ్యోతి): భాగ్యనగరంలో భారత్ సమ్మిట్ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నట్లు- తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. నేటి నుంచి జరిగే ఈ సమ్మిట్‌కు ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో నిపుణులను ఆహ్వానిస్తున్నట్లు- తెలిపారు. ప్రపంచశాంతి, అహింస, న్యాయం, పెట్టుబడులే లక్ష్యంగా ఈ సమ్మిట్ నిర్వహించనున్నట్లు- చెప్పారు. ఈ సమ్మిట్‌లో ప్రపంచం నలుమూలల

మిగతా 2లో..

## అప్రమత్తతతో నౌకాదళం

- భారత్-పాక్ ఉద్రిక్తతల వేళ కీలక పరిణామం
- సీ స్కిమ్మింగ్ టార్గెట్‌ను టెస్ట్ చేసిన భారత్
- లక్ష్యాన్ని ఛేదించిన వీడియో విడుదల



ముంబై,ఏప్రిల్24(ప్రజాజ్యోతి): భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరిన వేళ కీలక పరిణామాలు చోటు చేసుకొంటున్నాయి. నౌకదళం పూర్తిగా అప్రమత్తతతో ఉంది. తాజాగా గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్ ఐఎన్ఎస్ సూరత్ తొలిసారి గగనతలంలో వస్తున్న లక్ష్యాన్ని అత్యంత కచ్చితత్వంతో ఛేదించింది. ఈ మేరకు నౌకాదళం వీడియోను విడుదల చేసింది. సీ స్కిమ్మింగ్ టార్గెట్‌ను కచ్చితమైన సమన్వయంతో విజయవంతంగా ఛేదించినట్లు- వెల్లడించింది. సముద్ర మార్గంలో రాడార్లను తప్పించుకోవడానికి నీటిపై అతి తక్కువ ఎత్తులో వచ్చే డ్రోన్లు, క్షిపణులు

మిగతా 12లో..

## ఉగ్రవాద నిరోధక చర్యలకు పూర్తి మద్దతు

- పహల్గామ్ దాడి హేయమైన చర్య
- అఖిలపక్ష సమావేశం తీవ్రంగా ఖండన
- భవిష్యత్‌లో మళ్లీ దాడులు జరక్కుండా చర్యలు
- విపక్షాల సూచనకు ప్రభుత్వం అంగీకారం
- కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడి
- రాష్ట్రపతితో అమిత్ షా, జైశంకర్‌ల భేటీ
- కాశ్మీర్ దాగి ఘటన పరిణామాలపై చర్చ
- రెడ్ ఫైల్‌తో వెళ్లడంపై సర్వత్రా ఆసక్తి



న్యూఢిల్లీ,ఏప్రిల్24(ప్రజాజ్యోతి): ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకుంటామని అఖిలపక్ష నేతలకు కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశం

## భారత్‌తో మేమూ కటీఫ్

- ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొంటాం
- సైన్యం అందుకు సన్నద్ధంగా ఉంది
- ప్రకటించిన ఇస్లామాబాద్
- సరిహద్దుల్లో భారత జవాన్‌ను బంధించిన పాక్
- తక్షణమే విడుదల చేయాలని భారత్ డిమాండ్

12 లో

## రెండుమూడు వారాల్లో కాళేశ్వరం నివేదిక

**సిద్ధంచేస్తున్న జస్టిస్ పినాకి చంద్రఘోష్**

హైదరాబాద్,ఏప్రిల్24(ప్రజాజ్యోతి): కాళేశ్వరం కమిషన్ ఫైనల్ రిపోర్టు రెండు మూడు వారాల్లో పూర్తి కానుంది. ప్రస్తుతం కమిషన్ విజిలెన్స్ రిపోర్టును స్టడీ చేస్తోంది. ఇప్పటి వరకు వివిధ కోణాల్లో ఇంజినీర్లను, నిర్మాణ సంస్థలను ప్రశ్నించి వారి వద్ద నుంచి అఫిడవిట్లను స్వీకరించిన కమిషన్ త్వరలోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తోపాటు- అప్పటి మంత్రులు హరీశ్ రావు, ఈటల ను ప్రశ్నించే

మిగతా 2లో..



## పోలీస్ శాఖకు సిఎం రేవంత్ అభినందనలు


హైదరాబాద్,ఏప్రిల్24(ప్రజాజ్యోతి): ఇండియా జస్టిస్ రిపోర్ట్ - 2025 లో తెలంగాణ పోలీస్ శాఖ దేశంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ నేపథ్యంలో డీజీపీ జితేందర్, ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డి లను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సిఎస్ శాంతికుమారి కూడా వారిని అభినందించారు.

## ముగిసిన వాన్స్ భారత పర్యటన

**జైపూర్ నుంచి అమెరికాకు తిరుగు ప్రయాణం**



న్యూఢిల్లీ,ఏప్రిల్24(ప్రజాజ్యోతి): అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ భారత్ పర్యటన ముగిసింది. జె.డి. వాన్స్ తన భార్య, ముగ్గురు పిల్లలు గురువారం జైపూర్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో వాషింగ్టన్‌కు బయలుదేరినట్లు- అధికారులు తెలిపారు. సోమవారం రాత్రి వాన్స్ కుటుంబం ఢిల్లీ నుండి జైపూర్ చేరుకుంది. మంగళవారం రాజస్థాన్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో దౌత్యవేత్తలు, మేధావులను ఉద్దేశించి అమెరికా-భారత్ సంబంధాలపై ప్రసంగించారు. అంతకు ముందు ఆయన కుటుంబసమేతంతగా అంబర్ కోటను సందర్శించారు. జైపూర్ చేరుకోవడానికి ముందు బుధవారం ఆగ్రాలోని తాజ్‌మహల్‌ను కూడా సందర్శించారు. వాన్స్ సోమవారం ఢిల్లీలోని అక్షర్‌ధామ్ ఆలయ సందర్శనతో తన భారత పర్యటనను ప్రారంభించిన సంగతి తెలిసిందే. అనంతరం ప్రధాని మోడీతో సమావేశమయ్యారు.



# సంపాదకీయం

## ఉగ్రవాదుల ఏరివేతకు కాశ్మీర్‌ను జల్లెడ పట్టాలి !

పర్యాటక స్వర్గధామం అయిన జమ్మూ కాశ్మీర్‌లో నరమేథం సృష్టించడం ద్వారా అక్కడ సాధారణ పరిస్థితులు రాకుండా...సామాన్య జనం అక్కడ లేకుండా..ముఖ్యంగా హిందువులను లేకుండా చేయాలన్న ముస్లిం ఉగ్రవాదుల కుట్రలో భాగమే తాజా నరమేధానికి నిదర్శనం. 370 ఆర్టికల్ రద్దు తరవాత కాశ్మీర్ అభివృద్ధి చెంది, పర్యాటకంగా పునరుత్తేజం పొందడాన్ని ఉగ్రవాదులు, వారికి సహకరిస్తున్న పాక్ జీర్ణించుకోవడం లేదు. ఈ దాడిని ముందే పసిగట్టడంలో కూడా భద్రతాబలగాలు విఫలం అయ్యారు. ఇకపోతే ఇదొక అనుభవంగా, గుణపాఠంగా కాశ్మీర్‌ను మొత్తం మిలిటరీకి అప్పగించాలి. శ్రీలంకలో ఈలం అన్నది లేకుండా చేసేందుకు సైనిక చర్య చేపట్టి విజయం సాధించారు. అనేక దేశాల్లో ఇలాంటి ఆపరేషన్లు జరిగాయి. ఇప్పుడు కాశ్మీర్‌లో జల్లెడ్ పట్టాలి. అణువణువు పరిశీలించాలి.. అక్కడి స్థానికులను రక్షిస్తూనే... కొత్తగా వస్తున్న వారిపై నిఘా పెంచాలి. జల్లెలడ పట్టాలి. లెఫ్ట్ తీవ్రవాదం కన్నా ఇస్లామిక్ తీవ్రవాదం చాలా ప్రమాదకరం. మావోయిస్టులను ఏరివేసే పనిని పక్కన పెట్టి కాశ్మీర్‌లో ఇస్లామిక్ తీవ్రవాదులను ఏరివేసే కార్యక్రమాలను ముమ్మరం చేయాలి. ఈ క్రమంలో పాక్‌తో సరిహద్దుల్లో భద్రత పటిష్టం చేయాలి. అలాగే ఆక్రమిత కాశ్మీర్‌లో నరమేధానికి శిక్షణ ఇస్తున్న శిబిరాలను లేపేయాలి. అవసరమైతే పాక్ ఆక్మిత కాశ్మీర్‌ను విలీనం చేసుకోవాలి. అందుకు కార్యాచరణ సిద్దం చేయాలి. భారత్ అంటే బలమేమిటో సత్తా చాటి పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పాలి. మాటలతో పాక్ దారికి రాదు. దానికి గట్టిగా ఉద్ది చెప్పేందుకు సైనిక చర్యకు దిగాలి. 2008లో ముంబై దాడి తర్వాత సివిలియన్లపై జరిగిన రెండో అతిపెద్ద ఉగ్రదాడి ఇదే. జమ్మూ కాశ్మీర్ ప్రాంతం పాకిస్తానీ తీవ్రవాదులకు ఇంకా నిలయంగానే ఉందని ఈ సంఘటన చెపుతున్నది. ఉగ్రసంస్థ మతపరమైన లక్ష్యాలను సాధించడానికి లేదా ఒక నిర్దిష్ట మత సమూహానికి వ్యతిరేకంగా దాడులు నిర్వహిస్తోంది. ప్రస్తుతం జరిగిన సంఘటన ఈ రకమైనదే. తహావూర్ హుస్సేన్ రాణాను అమెరికా భారత్‌కు అప్పగించిన తర్వాత దేశంలో ఉగ్రవాద చర్యలు జరిగే అవకాశం ఉందనే సమాచారం కేంద్ర ఇంటెలిజెన్స్ సంస్థ ముందుగానే తెలిపింది. అయితే, కేంద్రం, జమ్మూకాశ్మీర్ ప్రభుత్వం సున్నిత పర్యాటక ప్రాంతమైన జమ్మూలో ముందుగానే కేంద్ర, రాష్ట్ర బలగాలను అప్రమత్తం చేయడంలో కొంత విఫలమైనట్టు ఒప్పుకోవాలి. ఇప్పటికైనా పర్యాటకులకు ఆటంకం లేకుండా నిరంతర గస్తీని పెంచాలి. బలగాలను ప్రతి గ్రామంలోనూ మోహరించాలి. ప్రపంచంలో ఇస్లామిక్ ఉగ్రవాదం భయంకరమైనదిగా నరరమేథం సృష్టిస్తోంది. దీనిని ప్రపంచ ముస్లింలు కూడా తీవ్రంగా వ్యతిరేకించాలే చర్యలకు పూనుకోవాలి. జమ్మూకాశ్మీర్లో మతపరమైన లక్ష్యాలు సాధించేందుకు ఉగ్రదాడులు జరుగుతున్నాయి. ఇస్లామిక్ టెర్రరిస్ట్ గ్రూపులు అయిన లష్కర్ –ఏ –తోయిబా, జైష్ –ఏ –మహమ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాద సంస్థలు ఈ దాడులు చేస్తున్నాయి. వీరిని ఏరివేసేందుకు ఎలాంటి మీనమేషాలు లెక్కించరాదు. ఎంత కఠినమైన పనయినా వీరిని కలుపు మొక్కల్లా ఏరిపారేయాల్సిందే. రాష్ట్ర ప్రభుత్వానికి ఉగ్రవాదాన్ని అణచివేసే శక్తి లేకుపోవడం వల్ల కేంద్ర మిలిటరీ వ్యవస్థ జమ్మూకాశ్మీర్ ప్రాంతాన్ని తమ అధీనంలో ఉంచుకోవాల్సిన అవసరం ఉంది. పాక్ తన కుయుక్తులను కేవలం ఉగ్రదాడులకే ఉపయోగిస్తోంది. పాక్‌ను ఇక ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మడం కాదు...దానిని అన్ని రకాలుగా నిర్వీర్యం చేయాలి. ఇప్పటికే అనేక మారణహోమాలు సాగాయి. ఇలాగే మిన్నకుంటే మరిన్ని దాడులు జరుగుతాయి. భారత్‌పై కన్నేస్తే అంతే సంగతులు అన్నట్లుగా పరిస్థితులు మారాలి. ఇజ్రాయిల్ తరహా శిక్షణతో సైన్యాన్ని రాటుదేలించాలి. పాక్‌ను ప్రపంచంతో వేరు చేసే అన్ని చర్యలు తీసుకోవాలి. అలాగే భారత్ నుంచి ఎలాంటి సాయం అందకుండా చూడాలి. ఈ క్రమంలో ఇలాంటి టెర్రరిస్టుల దాడులను తీవ్రంగా తీసుకోవాల్సిన బాధ్యత కేంద్రంపైనే ఉంది. తాజా దాడిలో ప్రత్యేకంగా హిందూవర్గంవారిని గుర్తించి మరీ కాల్పులు జరపడం అందరూ ఆలోచించా ల్సిన విషయం. పహల్గాంలో జరిగిన సంఘటనలో బాధితుల ముందు తీవ్రవాదులు చేసిన వ్యాఖ్యలు అత్యంత అమానవీయమైనవి. దేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు వారి వ్యాఖ్యల్లో కనిపిస్తున్నాయి. గత మూడేళ్లుగా కాశ్మీర్ పర్యాటక రంగం పుంజుకుంది. కాశ్మీరీలకు ఉపాధి అవకాశాలు బాగా పెరిగాయి. ఈ తీవ్రవాదులు చేసిన మతాధార మారణకాండ..పుంజుకుంటున్న కాశ్మీర్ ఆర్థిక పరిస్థితిని తిరిగి దెబ్బతీసే అవకాశం ఉంది. అలాగే కాశ్మీర్ పర్యాటక రంగం మళ్లీ దెబ్బతింటే, అది కాశ్మీరీల ఉపాధిపైన తీవ్రమైన ప్రభావం చూపనుంది. ఈ క్రమంలో కేంద్రం తీసుకున్న కొన్ని చర్యలు సమర్థనీయమైనవే. పాక్ పౌరులకు భారత్‌లోకి నో ఎంట్రీ సార్క్ వీసాలన్నీ రద్దుచేయడాన్ని స్వాగితించాల్సిందే. 28మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా హతమార్చడమే కాకుండా ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందిన వారు లేదా, ఆ దేశంతో సంబంధాలున్న స్థానిక ఉగ్రవాదులుగా నిర్ధారణ అయిన నేపథ్యంలో భారత్ ఈ దాడిని తీవ్రంగా పరిగణించింది. సౌదీ అరేబియా పర్యటనను అర్ధంతరంగా కుదించుకుని బుధవారం ఉదయం భారత్ తిరిగివచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ ఉదయంనుంచి కశ్మీర్‌లో పరిస్థితిపైన ఎడతెరిపి లేకుండా కేంద్రమంత్రులు, ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. సాయంత్రం ప్రధాని మోడీ అధ్యక్షతన అత్యవసరంగా సమావేశమైన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సంచలన నిర్ణయాలు తీసుకొంది. సార్క్ ఒడంబడికలో భాగంగా సభ్యదేశమైన పాకిస్థాన్ పౌరులకు జారీచేసిన వీసాలన్నిటినీ రద్దు చేస్తున్నట్లు, ఈ వీసాలున్న పాకిస్థాన్ పౌరులు 48గంటల్లోగా భారత్‌ను వదిలి వెళ్లాలని, ఆ దేశ పౌరులను దేశంలోకి అనుమతించేది లేదని విదేశాంగ శాఖ ప్రకటించింది. ఇప్పటికే సరిహద్దు దాటిన పాక్ పౌరులు మే 1లోగా తిరిగి వెళ్లిపోవాలని ఆదేశించింది. అటారీ వాఘా వద్ద ఇరుదేశాల సరిహద్దుల్లో ఉన్న ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టునుసైతం తక్షణం మూసి వేయాలని నిర్ణయించింది. పాకిస్థాన్ ఉగ్రవాద కార్యకలాపాలకు మద్దతును నిలిపివేసే దాకా సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపి వేయాలని కూడా సమావేశం నిర్ణయించింది. 1960లో ఇరు దేశాల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం సింధు నదితో పాటుగా దాని ఉపనదుల ద్వారా పాక్‌లోని లక్షలాది ఎకరాలకు సాగు నీటితో పాటు పలు ప్రాంతాలకు తాగు నీరు లభిస్తుంది. మన దేశంలోని పాక్ దౌత్య కార్యాలయంలో ఉన్న రక్షణ లేదా, మిలిటరీ సలహాదారులను వెనక్కి పంపించి వేయాలని నిర్ణయించింది. అలాగే పాక్‌లోని మన దౌత్యకార్యాలయంలో ఉన్న ఈ సలహాదారులను కూడా వెనక్కి పిలిపిస్తారు. మే 1నుంచి మొత్తంమీద ఇరు దేశాల హైకమిషన్ కార్యాలయాల్లో సిబ్బందిని ఇప్పుడున్న 55నుంచి 30 కి కుదించాలని నిర్ణయించారు. ఇవ చేస్తూనే కాశ్మీర్‌ను మిలిటరీ కేంద్రంగా మార్చాలి. అక్కడ నిరంతర నిఘా పెంచాలి. ఉగ్రవాదుల ఏరివేతకు జల్లెడ పట్టాలి.

## రెండుమూడు వారాల్లో కాళేశ్వరం నివేదిక

మొదటిపేజీ తరువాయి..

అవకాశం ఉందని తెలుస్తోంది. అక్రమాలపై విచారణ కోసం గత ఏడాది మార్చి 12న జస్టిస్ పినాకి చంద్రఘోష్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు- చేసింది. వివిధ కారణాలతో విచారణ ఆలస్యం అవుతుండటంతో ఇప్పటికే పలుసార్లు కమిషన్ గడవును పొడిగించగా ఈ నెలాఖరుతో గడువు ముగియనుంది. ఈనేపథ్యంలో మరోసారి ప్రభుత్వం కమిషన్ గడవు పొడిగించనున్నట్లు- సమాచారం. అయితే ప్రస్తుతం విచారణ కీలక దశకు చేరుకుంది. కమిషన్ తుది దశ విచారణను ఇవాళ ప్రారంభించింది. ఇప్పటికే అధికారులు, నిర్మాణ సంస్థలు, నిపుణులను ప్రశ్నించిన కమిషన్ దాని ఆధారంగా 400 పేజీల నివేదికను సిద్ధం చేసినట్లు- తెలిసింది. దాదాపు 90 శాతం రిపోర్టు పూర్తిచేసిన కమిషన్ ఎన్‌డీఎస్‌ఏ ఫైనల్ రిపోర్టు కోసం ఎదురుచూస్తున్నట్లు- సమాచారం. ఈ మేరకు తది నివేదిక కోసం ఎన్డీఎస్‌ఏకు మరోసారి లేఖ రాసింది. ఆ నివేదిక మరో మూడు వారాల్లో వచ్చే అవకాశం ఉంది. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వానికి ఫైనల్ రిపోర్టును అందజేయనుంది.



## ఉగ్రవాద నిరోధక చర్యలకు పూర్తి మద్దతు

మొదటిపేజీ తరువాయి..

వివరాలను కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. జమ్మూకశ్మీర్ ఆర్థిక వ్యవస్థ పుంజుకుని, పర్యాటకం వృద్ధి చెందుతున్న ఒవైసీ సహా ఆయా పార్టీలకు చెందిన ముఖ్య నేతలు హాజరయ్యారు. పహల్గాం ఉగ్రదాడిని అందరం ముక్తకంఠంతో ఖండించాం. కేంద్రం తీసుకునే ఏ చర్యకై–నా పూర్తి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చినట్లు రాహుల్ గాంధీ తెలిపారు. కశ్మీర్‌లో శాంతియుత పరిస్థితుల కోసం కేంద్రం తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశామని మల్లికార్జున ఖర్గే అన్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో ప్రభుత్వం వెన్నంటే ఉన్నాం. ప్రధాని మోదీ వీలైనంత త్వరగా అన్ని పార్టీల అధ్యక్షులతో సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశామని టిఎంసి నేత సుదీప్ బందోపాధ్యాయ అన్నారు. జమ్మూ అయిన రాష్ట్రపతిని కలవడంతో ఏదో పెద్దగా జరగబోతుందనే వార్తలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా, ఈ సమావేశానికి వెళ్లిన ఇద్దరు మంత్రులు, రాష్ట్రపతి ముందు 'రెడ్ ఫైల్' ఉంచారు. ఇప్పుడు ఈ రెడ్ ఫైల్ హాట్ టాపిక్‌గా మారింది. ఇందులో ఏముందనే విషయం ఆసక్తిగా మారింది. పాకిస్తాన్‌పై ఏదైనా సైనిక చర్య ఉంటుందా..? మరేదైనా చర్య తీసుకుంటారా..? అని అంతా ఎదురుచూస్తున్నారు. పహల్గాం ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో భారత్ – పాక్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. పహల్గాంలో 26మంది భారతీయుల్ని ఉగ్రవాదులు కిరాతకంగా కాల్చి



సమయంలో స్థానిక పరిస్థితులను ప్రభావితం చేసే లక్ష్యంతోనే పహల్గాం ఉగ్రదాడి జరిగింది. ఈ ఘటన, తదనంతరం తీసుకున్న చర్యలను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అఖిలపక్ష నేతలకు వివరించారు. ఉగ్రదాడికి దారితీసిన లోపాలు, అవి పునరావృతం కాకుండా తీసుకుంటున్న చర్యల గురించి ఇంటెలిజెన్స్ బ్యూరో, కేంద్ర హోంశాఖ అధికారులు వివరించారు. ఉగ్రవాదంపై పోరులో ప్రభుత్వం వెన్నంటే ఉన్నట్లు అన్ని పార్టీల నేతలు చెప్పారని కిరణ్ రిజిజు తెలిపారు. పార్లమెంట్ సముదాయంలోని భవనంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ కీలక భేటీ నిర్వహించారు. సమావేశం ప్రారంభానికి ముందు ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా నేతలందరూ నిలబడి రెండు నిమిషాల పాటు– మౌనం పాటించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు జైశంకర్, నిర్మలా సీతారామన్, కిరణ్ రిజుజు, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో అమాయక పౌరులపై జరిగిన దారుణమైన ఉగ్రదాడి దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని అన్ని పార్టీల నేతలు ముక్తకంఠంతో ఖండించారు. ఈ ఘటన నేపథ్యంలో దేశ రాజకీయ వర్గాలన్నీ భద్రతా అంశంపై ఒక్కటై చర్చలకు సిద్ధమయ్యాయి. భవిష్యత్తులో ఇటు–వంటి దాడులు మరలా జరగకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అమిత్ షా ఉగ్రదాడి జరిగిన తీరును వివరాయించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం చేపట్టిన తక్షణ చర్యలను సమావేశంలో పాల్గొన్న నేతలకు తెలిపారు. దేశ భద్రత విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ఒకటిగా ఉండాలని సమావేశం సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. మొత్తంగా ఈ సమావేశం దాదాపు రెండు గంటలు జరిగింది. ఈ సమావేశంలో ఉగ్రదాడులను అఖిలపక్ష పార్టీలు ఖండించాయి. కాశ్మీర్ ఉగ్రదాడి అనంతర పరిణామాల నేపథ్యంలో అమిత్ షా, విదేశాంగ మంత్రి జై శంకర్‌లు రాష్ట్రపతిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. సర్వ సైన్యాధ్యక్షుడు చంపిన ఘటనను అత్యంత తీవ్రంగా పరిగణించిన కేంద్రం.. పాక్‌తో సింధు నదీ జలాల ఒప్పందాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అలాగే, పాక్ జాతీయులకు అన్ని వీసాలను రద్దు చేస్తున్నట్లు– తాజాగా ప్రకటించింది. ఇందుకు ప్రతిగా పాక్ సైతం భారత విమానాలకు గగనతలాన్ని మూసివేయడం వంటి చర్యలు తీసుకుంది. ఇరుదేశాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో భేటీ కావడం కీలక ప్రాధాన్యం సంతరించుకుంది. పహల్గాం ఉగ్రదాడి ఘటనకు సంబంధించి పలు అంశాలను ఆమెకు వివరించినట్లు– సమాచారం. ఈ భేటీకి సంబంధించిన ఫోటోను రాష్ట్రపతి తన 'ఎక్స్' ఖాతాలో షేర్ చేశారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి నేపథ్యంలో భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ చైనా, కెనడాతో సహా జి20 దేశాల ఎంపిక చేసిన రాయబారులతో సమావేశం నిర్వహించింది. ఈ భేటీ– దాదాపు 30 నిమిషాల పాటు కొనసాగినట్లు సమాచారం.



# ఉగ్రవాదులు ఎక్కడ నక్కినా వెతికి శిక్షిస్తాం

మొదటిపేజీ తరువాయి..

ప్రధాని నివాళులర్పించారు. మోదీతో పాటు సభలోని వారంతా ఒక నిమిషం పాటు మౌనం పాటించి అంజలి ఘటించారు. అనంతరం దాడి సాయుధదళాల సలహాదారులను వెనక్కు పిలిపించుకోవడంతో పాటు– ఇక్కడున్న పాక్ రక్షణ శాఖ సలహాదారులను కూడా దేశం స్వర్గధామాన్ని నిర్వీర్యం చేసేందుకు సమయం ఆసన్నమైంది. ఉగ్రమూకల వెన్నెముకను 140 కోట్ల మంది విరిచేస్తారని ప్రధాని గట్టిగా




గురించి ప్రధాని స్పందించారు. వారు భారత్ ఆత్మపై దాడి చేసే దుస్సాహసం చేశారు. ప్రపంచానికి మేము చెప్పేది ఒక్కటే.. ఉగ్రవాదులను, వారికి సాయమందించిన వారందరికీ గుర్తించి శిక్షిస్తాము. భూమి అంచుల వరకూ వారిని వెంటాడి పట్టుకుంటాము. ఉగ్రవాదంతో భారత్ ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీయలేరని మోదీ నిప్పులు చెరిగారు. పహెల్గామ్‌లోని బైసారంలో పర్యటనకు వచ్చిన టూరిస్టులను మంగళవారం నాడు ఉగ్రవాదులు కిరాతకంగా హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది మృతి చెందారు. ఈ దాడి కుట్రదారు పాక్‌పై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.

బుధవారం మోదీ అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ కమిటీ– పాక్‌పై పలు చర్యలకు ఉపక్రమించింది. సింధు నదీ జలాల ఒప్పందాన్ని నిలుపుదల చేయడంతో పాటు– దౌత్య పరమైన చర్యలకు ఉపక్రమించింది. పాక్‌లో భారత వీడాలని ఆదేశించింది. ఈ క్రమంలో ప్రధాని మాట్లాడుతూ ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా ఉంది. క్షతగాత్రులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఈ ఉగ్రదాడి కారణంగా ఓ తల్లి కుమారుడిని కోల్పోయింది. ఓ సోదరికి జీవిత భాగస్వామి దూరమయ్యాడు. కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతిఒక్కరిలోనూ బాధ, ఆగ్రహం ఉన్నాయి. ఇది కేవలం పర్యాటకులకు జరిగిన దాడి మాత్రమే కాదు.. భారత ఆత్మపై దాడి చేసేందుకు శత్రువులు చేసిన సాహసం అని మోదీ అన్నారు. పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా. బాధితులకు న్యాయం చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తాం. ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉంది. ఉగ్రవాదుల హెచ్చరించారు. ఈ సందర్భంగా భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలియజేశారు. మానవత్వాన్ని విశ్వసించే ప్రతిఒక్కరూ మాకు అండగా నిలిచారు. వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నా. ఉగ్రవాదంతో భారత ఐకమత్య స్ఫూర్తిని బద్దలు కొట్టలేరు. ఉగ్రవాదానికి శిక్ష తప్పదని మోదీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కూడా ఉగ్రవాదుల ఘాతుకాన్ని ఖండించారు. ఉగ్రవాదంపై పోరులో యావత్ దేశం ఏకమైందని అన్నారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు నరమేధానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టుముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు.

# ఎన్డీఏ కూటమిలో చేరేందుకు కేటీఆర్ తహతహ

## జనతా గ్యారేజీలో హీరో కొడుకే విలన్.. అద్దంకి దయాకర్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,ఏప్రిల్24(ప్రజాజ్యోతి): ఎన్డీఏ కూటమికి దగ్గరయ్యేందుకు కేటీఆర్ ప్రయత్నాలు మొదలు పెట్టారని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏపీ సీఎం చంద్రబాబుకి మాజీమంత్రి కేటీఆర్ వల వేస్తున్నారని అన్నారు.

మాజీ సీఎం కేసీఆర్ డైరెక్షన్‌లోనే కేటీఆర్ చంద్రబాబు గురించి పాజిటివ్‌గా మాట్లాడుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష పదవి బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గురువారం గాంధీభవన్‌లో అద్దంకి దయాకర్ మీడియాతో మాట్లాడారు. కనీసం కేసీఆర్ కుటు–ంబం నుంచి కాకుండా వేరే వెలమనైనా బీఆర్ఎస్ అధ్యక్షుడిని చేయగలరా అని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ప్రశ్నించారు. కేటీఆర్‌కి దమ్ముంటే పార్టీ అధ్యక్ష పదవి తీసుకొని బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తేవాలని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ సవాల్ విసిరారు.

అధ్యక్ష పదవి చేపట్టిన రెండు సంవత్సరాలకే కాంగ్రెస్ పార్టీని రేవంత్‌రెడ్డి అధికారంలోకి తెచ్చారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీకి జాతీయ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎవరని ప్రశ్నల వర్షం కురిపించారు. కేటీ–ఆర్ వర్కింగ్ ప్రెసిడెంటో, నాన్ వర్కింగ్ ప్రెసిడెంటో ఆయనకే తెలియాలని ఎద్దేవా చేశారు. 25 సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీకా.. టీ–ఆర్ఎస్ పార్టీకా అని నిలదీశారు. తెలంగాణలో టీ–ఆర్ఎస్ పార్టీ లేదని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ పుట్టి రెండేళ్లు అయిందని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ చెప్పారు. జనతా గ్యారేజ్ సినిమాలో ఓనర్ కొడుకు విలన్ అయ్యారని.. బీఆర్ఎస్ పార్టీ జనతా గ్యారేజ్ అయితే పార్టీ ఓనర్ కొడుకు కేటీఆర్ విలనా అని సెటైర్లు గుప్పించారు. కమలం పువ్వు కాడికి గులాబీ పువ్వును అంటగడుతున్నారని విమర్శించారు. చంద్రబాబు తాము వేర్వేరు కాదని కేటీఆర్ ఇప్పుడు ఎందుకు అంటు–న్నారని ప్రశ్నించారు. చంద్రబాబుకి తమకు సారూప్యత ఉందని కేటీ–ఆర్ చెప్పడం లేదా అని నిలదీశారు. హెచ్‌సీయూ భూముల విషయంలో బీఆర్ఎస్ హ్యాండిల్స్ నుంచి ఫొటోలు ఎందుకు డిలీట్ చేస్తున్నారో చెప్పాలని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ప్రశ్నల వర్షం కురిపించారు.

## మోడీకి ఇజ్రాయిల్ ప్రధాని ఫోన్

మొదటిపేజీ తరువాయి..

మంత్రిత్వ శాఖ ప్రతినిధి గురువారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దాడికి పాల్పడిన టె–ర్రరిస్టుల్ని, వారి మద్దతుదారుల్ని న్యాయం ముందు నిలబెట్టాలనే భారతదేశ దృఢ సంకల్పానికి ఇజ్రాయిల్ మద్దతుగా నిలిచింది. జోర్డాన్ రాజు అబ్దుల్లా –2 కూడా ప్రధాని మోడీకి ఫోన్ చేసినట్లు– విదేశాంగ శాఖ తెలిపింది. ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ, భారత దేశానికి మద్దతుగా ఉంటామని చెప్పారు. బుధవారం, భారతదేశంలోని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ పహల్గామ్ దాడిని తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదంపై పోరాటంలో సాంకేతికత, పద్దతి మరియు నిఘా వంటి రంగాలలో భారతదేశానికి నిరంతర సహకారం ఉంటు–ందని ఆయన హామీ ఇచ్చారు. అంతకుముందు, ఈ రోజు తెల్లవారుజామున విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌కి ఫ్రెంచ్ విదేశాంగ మంత్రి జీన్ నోయెల్ బారోట్ ఫోన్ చేసి, సంఘీభావం ప్రకటించారు.

## పాక్ గగనతలం మూసివేత

మొదటిపేజీ తరువాయి..

నేపథ్యంలో ఇకపై ప్రత్యామ్నాయ మార్గంలో విమానాలు నడపనున్నట్లు వెల్లడించింది. దీంతో ఆ మేర ప్రయాణ సమయం పెరగనుంది. భారత్‌కు చెందిన విమానాలకు పాకిస్థాన్ తన గగనతలం నుంచి ప్రయాణాలపై ఆంక్షలు విధించింది. దీంతో ఉత్తర అమెరికా, యూకే, యూరప్, పశ్చిమాసియా దేశాల నుంచి వచ్చే,వెళ్లే విమానాలు ప్రత్యామ్నాయ సుదూరపు మార్గంలో ప్రయాణిస్తాయి. ప్రయాణికులకు కలిగిన ఈ అసౌకర్యానికి మేం చింతిస్తున్నాం. గగనతలం మూసివేత మా చేతిలో లేని వ్యవహారం. ఏదేమైనా ఎయిరిండియా ప్రయాణికులు, సిబ్బంది భద్రత మాకు ముఖ్యం'అని ఎయిరిండియా ఎక్స్ పోస్ట్‌లో పేర్కొంది. పాకిస్థాన్ ఎయిర్‌స్పేస్ మూసివేతతో తాము నడిపే కొన్ని అంతర్జాతీయ విమానాలపై ప్రభావం పడుతోందని ఇండిగో సంస్థ పేర్కొంది. వీలైనంత తొందరగా గమ్యస్థానాలకు చేర్చడంలో తమ సిబ్బంది ప్రయత్నిస్తారని తెలిపింది. ఒకవేళ మీరు ప్రయాణించబోయే విమానంపైనా దీని ప్రభావం ఉంటే స్టేటస్ చెక్ చేసి తమ వెబ్‌సైట్ ద్వారా రీ బుకింగ్ లేదా రిఫండ్‌ను పొందొచ్చని ప్రయాణికులకు సూచిస్తూ 'ఎక్స్' వేదికగా ట్రావెల్ అడ్వైజరీని జారీ చేసింది.

## నేటినుంచి భారత్ సమ్మిట్

మొదటిపేజీ తరువాయి..

నుంచి వచ్చిన నాయకులు, నిపుణులకు తెలంగాణ ప్రభుత్వ విజన్ గురించి వివరిస్తాం. ఇందిరా మహిళా శక్తి బజార్లు, గ్రామాల్లో ఉపాధి కల్పన తదితర అంశాల గురించి చెబుతాం. ఎకనమిక్ జస్టిస్, పొలిటికల్ జస్టిస్, సోషల్ జస్టిస్, జెండర్ జస్టిస్, యూత్ జస్టిస్, ఎకలాజికల్ జస్టిస్, పీస్ జస్టిస్ పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తాం అని మంత్రి తెలిపారు.

## ములుగు కర్గగుట్టల్లో ఎన్‌కౌంటర్

మొదటిపేజీ తరువాయి..

భద్రతా బలగాలతో జరిగిన భీకర పోరు ఐదుగురు మావోయిస్టులు మరణించారు. మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు హిడ్మాతో పాటు దాదాపు 2500 మంది మావోయిస్టులు భీమారంపాడు సమీపంలోని కర్రగుట్టలో ఉన్నట్లు నిఘావర్గాలకు ఇటీవల సమాచారం అందింది. దీంతో కర్రగుట్ట అటవీ ప్రాంతంలో భద్రతాబలగాలు రెండు రోజులుగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టింది. అటవీ ప్రాంతం మొత్తాన్ని అష్టదిగ్బంధనం చేయడంతో పాటు హెలికాప్టర్లతోనూ మావోయిస్టుల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలోనే తారసపడ్డ మావోయిస్టులపై కాల్పులు జరిపి ఐదుగుర్ని హతమార్చారు. ఈ కూంబింగ్ ఆపరేషన్ నేపథ్యంలో భీమారంపాడు గ్రామస్తులు ఎవరూ కూడా బయటకు రావద్దని భద్రతా బలగాలు హెచ్చరికలు జారీ చేశాయి. కాగా, ఈ ఆపరేషన్ గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## హైదరాబాద్‌లో వరుస ఈవెంట్స్

మొదటిపేజీ తరువాయి..

సెక్యూరిటీని అలర్ చేసింది. ఏప్రిల్ 25, 26 తేదీల్లో భారత్ సమ్మిట్, మే 7 నుంచి మిస్ వరల్డ్-2025 ఈవెంట్లు ఉండటంతో పోలీసు వర్గాలు పటిష్టమైన నిఘా ఏర్పాటు- చేస్తున్నారు.

భారత్ సమ్మిట్ లో జాతీయ, అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక పరమైన అంశాలపై చర్చ జరగనుంది. ఈ సమ్మిట్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సహా వంద దేశాల నుంచి దాదాపు 400 మంది హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. అదేవిధంగా మిస్ వరల్డ్ పోటీ-లకు 140 దేశాల నుంచి కం-టె-స్టెంట్స్ హాజరవుతారు. ఇవన్నీ అత్యంత ప్రతిష్టాత్మక కార్యక్రమాలు కావడంతో పోలీస్ యంత్రాంగానికి సవాల్ గా మారింది. ఈ కార్యక్రమాలకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు కార్యాచరణ రూపొందిస్తున్నారు. అందులో భాగంగా హెచ్ఐసీసీ, సైబరాబాద్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు పటిష్టమైన నిఘా ఏర్పాటు-చేయనున్నారు. కశ్మీర్ పహల్గాం ఉగ్రదాడి జరిగిన తరుణంలో దేశ వ్యాప్తంగా మరిన్ని ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందన్న కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికలతో రాష్ట్ర పోలీసులు అప్రమత్తం అయ్యింది. దీంతో కౌంటర్ ఇంటెలిజెన్స్ సహా అన్ని విభాగాలు అప్రమత్తం అయ్యాయి. హైదరాబాద్ సహా దేశంలో ఉగ్రవాద ప్రభావిత రాష్ట్రాల్లు మరింత అప్రమత్తంగా ఉండాలన్న హెచ్చరికలు జారీ చేసిన క్రమంలో ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేకంగా మానిటరింగ్ చేస్తోంది. ఈ క్రమంలో సీఎస్ శాంతికుమారి రాష్ట్ర పోలీస్ యంత్రాంగాన్ని అలర్ట్ చేశారు.

# నకిలీ ఎస్సి కుల ధృవీకరణ పత్రంతో ఉద్యోగం చేస్తున్న అధికారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి

## భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం ఎస్ఎస్‌డి సంఘాల డిమాండ్

**వాంకిడి ఏప్రిల్ 24, (ప్రజా జ్యోతి) :** కొమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని వ్యవసాయ శాఖలో నకిలీ ఎస్సి కుల ధ్రువీకరణ పత్రాలతో ఉద్యోగం చేస్తున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రావూరి శ్రీనివాస్ పై వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం, సమతా సైనిక్ దళ్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం వాంకిడి మండల కేంద్రంలో నీ జేత్వాన్ బుద్ధ విహార్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భారతీయ బౌద్ధ మహాసభ, అంబెడ్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని ప్రకాశం జిల్లాకు చెందిన రావూరి శ్రీనివాస్ రావు గత ఎనిమిది ఏళ్లుగా ప్రభుత్వం కళ్ళు గప్పి దొంగ పత్రాలతో ఉద్యోగం చేస్తున్నప్పటికి ఆయన కుల దృవీకరణ పై విరిఫికేషన్ జరగకపోవడం దారుణమని అన్నారు.రెండు తెలుగు రాష్ట్రాల్లో హరిజన మాల అనే కులం ఎస్సి జాభితలో లేదని,ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్‌లో కూడా ఇక్కడ జరికలేదని ఆయన అన్నారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహిం చిన శాఖ పరంగా నిర్వహించిన వెరిఫికేషన్‌లో సదరు అధికారి భాగో



తం బయట పడిందని అన్నారు. ఇప్పటికే ఈ విషయంలో శాఖ లోని యూనియన్ల ద్వారా రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్,డైరెక్టర్ లకు పిర్యాదు చేసినట్లు తెలిపారు.కొత్తగా జిల్లా ఏర్పడ్డ సందర్భంగా ఈ జిల్లాలో వచ్చిన ప్రభుత్వ ఉద్యోగులు స్వంత రాష్ట్రానికి వెల్లె అవకాశం వచ్చిన ఇక్కడి నుండి సదరు అధికారి వెళ్లలేదని,అదేవిధంగా వ్యవసాయ శాఖ లో పనిచేస్తున్న ఎస్సి ఎస్టీ వర్గానికి చెందిన ఉద్యోగుల పట్ల ఆయన ప్రవర్తన గత కొద్ది రోజులుగా అనుమాన కల్గిస్తున్నదని,ఇదే శలో పనిచే స్తున్న ఒక అధికారి సదరు జిల్లా వ్యవసాయాధికారి అమ్మాయి ఇంటర్ పాస్ కాగా ఉన్నత చదుల కొరకు అప్పికేషన్ చేయడానికి వెళ్ళగా కూడా ఈ విషయం బయటికి వచ్చిన దానికి సదరు అధికారి నీ భయపెట్టి విషయం దాచి పెట్టినట్లు తెలిసింది అని నాయకులు పెర్గొన్నారు.నకిలీ ఎస్సి కుల ధ్రువీకరణ పత్రంపై జిల్లాలో జిల్లా స్థాయి అధికారి హోదాలో పనిచేస్తున్న కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యవసాయాధికారి రావూరి శ్రీనివాస్ పై వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నీ ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు కోరారు.ఈ సమావేశంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా ఆర్గనైజర్ విజయ్ ఉప్రే, సమతా సైనిక్ దళ్ జిల్లా ఇన్చార్జి దుర్గం సందీప్,మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జైరాం ఉప్రే, కార్యదర్శి రాంటెకె ప్రతాప్,మాలి సంఘం నాయకుడు నానాజీ, అంబేద్కర్ సంఘం నాయకులు రోషన్, దుర్గం మనోజ్,జైపాల్, మహేష్, రమేష్ పోచలు, మాజీత్, చునార్కర్ నూతన్,శ్రీకాంత్, ఎక్నాథ్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా రాధాకృష్ణ ఆలయ నూతన విగ్రహ ప్రతిష్ఠ

### - హాజరైన మాజీ మంత్రి ఐకే రెడ్డి




**నిర్మల్ డివిజన్ రిపోర్టర్, ఏప్రిల్24, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని భాగ్యనగర్‌లోని శ్రీ రాధా కృష్ణ దేవాలయంలో నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం వైభ వంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్ర కరణ్ రెడ్డి గారు హాజరయ్యారు. వేద పండి తుల మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఈ సందర్భంగా ఐకే రెడ్డి మాట్లాడుతూ తాను దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఆలయ అభివృద్ధికి రూ.50 లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని అనేక ఆలయాలను అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. అనంతరం ఐకే రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జి.ఈశ్వర్, మాజీ జడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, పిఎసియస్ చైర్మన్ రమణ రెడ్డి, పాకాల రాంచేందర్, శ్రీకాంత్ యాదవ్, వినయ్, రవి, సత్యనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం ద్వారా పెండింగ్ భూ సమస్యలకు పరిష్కారం

### కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ డివిజన్ రిపోర్టర్, ఏప్రిల్24, (ప్రజాజ్యోతి) :** రైతులకు వారి భూములపై సమగ్ర హక్కులు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం భూ భారతి 2025 చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. జిల్లా లోని లోకేశ్వరం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వ హించిన భూభారతి అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ధరణి ద్వారా పరిష్కారం కాని సమస్యలకు కొత్త భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో సాదాబైనామాల ద్వారా కొనుగోలు చేసిన వ్యవసాయ భూములపై పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రభుత్వం క్రమబద్ధీ కరించేందుకు వీలు కల్పించిందని వివరించారు. భూముల హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణ కోసం కొత్త చట్టం అమలులో దరఖాస్తు చేసుకునే వెసులు బాటు ఉందని, ఆ దరఖాస్తులను ఆర్డీఓ, కలెక్టర్ పరిశీలించి నిర్ణయం తీసుకుంటారని చెప్పారు.




అభ్యంతరాలుంటే కలెక్టర్ దగ్గర అప్పీల్, ఆపై ల్యాండ్ ట్రిబ్యూనల్ వద్ద అవకాశాలు ఉన్నాయని వివరించారు. పురాతన అప్పీల్ వ్యవస్థలతో పోలిస్తే, ఈ కొత్త రెవెన్యూ కోర్టుల ద్వారా రైతులకు వేగవంతమైన న్యాయం లభిస్తుందని చెప్పారు. భూసమస్యలు, భూ వివాదాలపై రైతులకు ఉచిత న్యాయ సహాయం అందుతుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి వార్షికంగా వాటిని ప్రజల ముందు ప్రదర్శిస్తారని, ఆధార్ తరహాలో భూమికి ప్రత్యేక భూదార్ నంబర్ కేటాయించి ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. గ్రామాల్లో గ్రామ పాలన అధికారుల నియామకంతో రైతుల భూ సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయన్నారు. రైతులు అడిగిన వివిధ భూ సమస్యలకు కలెక్టర్ సమాధానం ఇచ్చారు. అనంతరం లోకేశ్వరంలోని ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలన్నారు. వరి కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను కల్పించాలన్నారు. ఎండలు అధికంగా ఉన్నందున రైతులు విశ్రాంతి తీసుకునేందుకు వీలుగా టెంట్ తప్పకుండా ఉండాలన్నారు. నిరంతరం రైతులకు త్రాగు నీటిని అందుబాటులో ఉంచాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి సంబంధించిన రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. వరి కొనుగోలుకు సంబంధించిన అన్ని రకాల రిజిస్టర్లను తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున సరిపడినన్ని టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. నిర్ణిత సమయానికి వరి కోనుగోలు ప్రక్రియ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, తహసిల్దార్ మోతీరామ్, ఎంపిడిఓ రమేష్, నిర్మల్, భైంసా ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు భీమ్ రెడ్డి, ఆనంద్ రావు పటేల్, పిఏసిఎస్ చైర్మెన్ రత్నాకర్ రావు, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్లో పర్యటకులపై దాడి అమానుషం

### - మరణించిన గాయపడిన పౌరులకు నష్టపరిహారం చెల్లించాలి
### - ఆదివాసి కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద నాయక్



**ఖానాపూర్ ప్రతినిధి ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి :** కాశ్మీర్ పహాల్గం లో పోలీస్ మిల్ట్రీ తరహాలో వచ్చి విచక్షణ రహితంగా పర్యటకులపై బుల్లెట్‌తో దాడులు చేసిన పాకిస్తాన్ ప్రేరేపిత లస్కార్ తోహిబా ఉగ్రవాదులను అంతమొందించాలని ఆది వాసి కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద నాయక్అన్నారు ఉగ్రదాడిలో మరణించిన వారికి కోటి రూపాయలు గాయపడిన పౌరులకు 25 లక్షల నష్టపరిహారాన్ని కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలన్నారు. కాశ్మీర్లో పర్యటకులను కీరతాకంగా చంపిన జిహాదీ పాక్ ప్రేరేపిత లస్కారే తోహిబా ఉగ్రవాదులను అంతమొందించాలన్నారు వాణిజ్య వ్యాపార పర్యటక రంగాలపై ఆంక్షలు విధించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సామాన్య పౌరులపై ఉగ్రవాదులు దాడులు హెయామైనా చర్య అని ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్లో అలజడి సృష్టించడమే పాక్ ప్రధాన ఉద్దేశమన్నారు.కట్టడి చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు దేశవ్యాప్తంగా ఉన్న ఈ ఘటనను ముక్తకంఠంతో ప్రతి ఒక్కరు ఖండించాలని తెలిపారు.

# శనిత్రయోదశి రోజున హనుమంతునికి ప్రత్యేక పూజలు

### పట్వారి గోపాలకృష్ణ జ్యోషి

**నిర్మల్ డివిజన్ రిపోర్టర్, ఏప్రిల 24, (ప్రజాజ్యోతి):** సనాతన ధర్మంలో శని దేవుడు మరియు హనుమంతుడి ఆరాధనకు శనివారం అత్యంత పవిత్రమైనదిదని అందులో త్రయోదశి తిథి శనివారం రావటం ఎంతో విశేషమని నిర్మల్ మండల డిడిఎన్ అర్చకులు, హనుమత్ ఉపాసకులు పట్వారి గోపాలకృష్ణ జ్యోషి అన్నారు. రేపు శనిత్రయోదశి సందర్భంగా ఆయన ప్రజాజ్యోతి ప్రతినిధి తో మాట్లాడుతూ శనివారం త్రయోదశి ప్రత్యేకంగా శని దేవుడు మరియు హనుమంతుడి భక్తికి అంకితం చేయబడిందని ఆయన తెలి పారు. “కర్మ ఫలదాతా” అని పిలువబడే శని దేవుడు, మన మంచి మరియు చెడు పనుల ఫలితాలను ఇస్తాడని ఒక వ్యక్తి జాతకంలో శని గ్రహం యొక్క స్థానం అననుకూలంగా ఉంటే, అది కుటుంబ వివాదాలు, వృత్తి అవరోధాలు, మానసిక ఒత్తిడి వంటి అనేక సవాళ్లకు దారితీస్తుందని ఆయన అన్నారు. శని దేవుని పూజించడం ఈ ప్రతికూల ప్రభావాలను శాంతపరచడా నికి, సానుకూల మార్పులను తీసుకురావడానికి అలాగే జీవితంలో శ్రేయస్సును ఆహ్వానించడానికి సహాయపడుతుం దని ఆయన సూచించారు. శని దేవునికి, హనుమం తుడికి మధ్య ఉన్న సంబంధం త్రేతాయుగంలోని ఒక ముఖ్యమైన కథలో పాతుకుపోయిందని తెలియ చేస్తు రావణుడు శని దేవుడిని ఇతర గ్రహాలతో పాటు బంధించినప్పుడు, హనుమంతుడు వారిని రక్షించాడని అందుకు కృతజ్ఞతగా శని దేవుడు మరియు హనుమంతుడు ఆశీర్వదించి, శని యొక్క హానికరమైన ప్రభావాల వల్ల తన భక్తులు ప్రభావితం కాకుండా ఉంటారని తెలిపారు. ఈ కారణంగా, శనివారాలలో హనుమంతుడిని పూజించడం చాలా పవిత్రమైనదిగా పరిగణించ బడుతుందని జ్యోషి తెలిపారు. అంతేకాకుండా మనకు ఈ నెల 26న శనివారం రోజున శనిత్రయోదశి రావటం విశేషమనీ కనుక ఈ రోజున హనుమంతుడిని ప్రార్థించడం వలన ధైర్యం, బలం మరియు మానసిక స్థితిస్థాపకతను అందిస్తుందనీ, ఇది జీవిత సవాళ్లను అధిగమించడంలో సహాయపడుతుందని ఆయన తెలియచేశారు.

# సేంద్రియ ఎరువులె శ్రేయస్కరం

### ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెద్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్ ప్రతినిధి ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) :** సేంద్రియ ఎరువుల ద్వారా పండించిన పంటలను వాడటం ఆరోగ్యానికి శ్రేయస్కరమని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెద్మ బొజ్జు పటేల్ తెలిపారు.గురువారం ఉట్నూర్ మండల కేంద్రంలో హార్టికల్చర్ సిఫీఎఫ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మామిడి పండ్ల నూతన ఆర్గానిక్ దుకాణాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రైతులు తమ పంట పొలాలలో రసాయానిక ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువులు వాడకంపై దృష్టి సారించాలని అన్నారు.రసాయన ఎరువులు వాడకం వల్ల భూసారం దెబ్బతిని నష్టాలు కలుగుతాయని పేర్కొన్నారు.మన పూర్వీకులు సేంద్రియ ఎరువులను వాడి రుచికరమైన పండ్లను,ధాన్యాలను పండించేవారని,దాంతో వారు శారీరికంగా మానసికంగా దృఢంగా ఉండి రోగాల బారిన పడకుండా ఉండే వారని తెలిపారు.నాడు మనం వాడే రసాయనాలను వాడి, భూమీతో పాటు ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని సూచించారు. రైతులకు మేలు చేసే విధంగా ప్రభుత్వాలు కసరత్తు చేస్తున్నాయని,ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోనీ రైతులు స్వశక్తితో మెలగడానికి ప్రభుత్వాలు చేయితనందిస్తున్నాయనీ తెలిపారు. సేంద్రియ పద్ధతి ద్వారా పండించిన పండ్లను, ధాన్యాలను ప్రతి ఒక్కరూ తప్పకుండా కొనుగోలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తా,జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బానోత్ జైవంత్,పిఏసిఎస్ చైర్మన్ సామాప్రభాకర్ రెడ్డి, ఆర్టీఏ జిల్లా కమిటీ మెంబర్ దూట రాజేశ్వర్, హార్టికల్చర్ అధికారులు, సిపిఎఫ్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాల్లో ఇప్ప పువ్వుకు ప్రత్యేక స్థానం

### ఖానాపూర్ శాసనసభ్యులు వెద్మ బొజ్జు పటేల్ బొజ్జు పటేల్





**ఖానాపూర్ ప్రతినిధి ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) :** ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలలో ఇప్పపువ్వుకు ప్రత్యేక స్థానం ఉందని ఖానాపూర్ నియోజవర్గ శాసనసభ్యులు వెద్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం ఉట్నూరు మండల కేంద్రంలోని కేబి కాంప్లెక్స్ లోని పిఎంఆర్సి భవనంలో నిర్వహించిన ఇప్పపువ్వ పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు.ముందుగా ఇప్పపువ్వుతో తయారుచేసిన లడ్డు, జొన్న గట్కా, మక్క గట్క, గారెలు, పలు రకాల వంటకాల స్టాల్ ను పరిశీలించారు.అనంతరం ఇప్పపువ్వ చెట్టుతో పాటు జ్యోతి ప్రజ్వలన చేసి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఇప్పపువ్వుతో అనేక రకాల లాభాలు ఉన్నాయని పేర్కొన్నారు.రక్తహీతనతో బాధపడుతున్న వారికి ఇప్పపువ్వ లడ్డుతో హిమోగ్లోబిన్ శాతం పెరుగుతుందని తెలిపారు.ఆదివాసీల జీవితాలతో ఇప్పపువ్వుతో విడదీయని అనుబంధం ఉందని,ప్రతి ఒక్కరూ ఇప్పపువ్వును వినియోగించాలన్నారు. నాడు జిల్లా కలెక్టర్గా పని చేసి, నేడు ఎస్ ఇ ఆర్ పిసీఈఓ గా విధులు నిర్వహిస్తున్న దివ్య దేవరాజన్ ఇప్పపువ్వ పండుగను ప్రారంభించారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తా, సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరి బాయి,జిల్లా సార్మేడి దుర్గు పటేల్, ఏపిఓ(పివిటీజి) మెస్రం మనోహర్, అధికారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా జరగాలి

### దిలావర్పూర్ ఇందిరమ్మ కమిటీ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ సీఈఓ గోవింద్




**ఖానాపూర్ ప్రతినిధి ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం లోని దిలావర్పూర్ గ్రామపంచాయతీలో గురువారం ఇందిరమ్మ కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశానికి నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ సీఈఓ ఐ గోవింద్ పాల్గొని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎంపికకు పలు సూచనలు చేశారు పారదర్శకంగా గ్రామపంచాయతీలో పనులు చేపట్టాలని వేసవికాలంలో తాగునీటి కొరత లేకుండా చూడాలని అన్నారు అనంతరం పంచాయతీ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఎంపీడీవో సునీత ఎంపీ ఓ రత్నాకర్ రావు పంచాయతీ కార్యదర్శి పలువురుతో ప్రతిజ్ఞ చేయించారు.

# భూ భారతి చట్టం ద్వారా పెండింగ్ భూసమస్యలకు పరిష్కారం

### జిల్లా కలెక్టర్ రాజర్శి

**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 24 :** భూభారతి అవగాహన సదస్సులో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్ స్థానంలో ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై బజార్ హత్నూర్ మండల కేంద్రంలో నిర్వహించిన రైతుల అవగాహన సదస్సు కార్యక్రామానికి ముఖ్య అతిథులుగా ఎంపి గోడం నగేష్, అడ్డి భోజారెడ్డి, జిల్లా కలెక్టర్‌తో కలిసి పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి తెలంగాణ రాష్ట్ర గీతాన్ని అలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా రైతులు పలువురు మాట్లాడుతూ రైతులకు పథకం పేరుతో పనిలేదని తాము ఆన్లైన్ రైతులము కాదని తెలిపి తమకు ఇచ్చిన హామీ రుణమాఫీ చేయాలని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ సాఫ్ట్వేర్ పేరు మార్చితే రైతులకు న్యాయం జరగదని కేవలం పేరు మారింది కానీ అధికారులు వారే ఉన్నారని, లోపం సాఫ్ట్వేర్‌లో కాదు అధికారుల్లో ఉంద న్నారు. అధికారులు సక్రమంగా రైతుల పక్షాన పనిచేస్తేనే న్యాయం జరుగుతుం దని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. తెలంగాణ ప్రభుత్వం ధరణి స్థానంలో భూభారతి పోర్టల్ తీసుకొచ్చిందని ఇందులో రైతులకు సంబంధించిన పలు సమస్యలకు పరిష్కారం ఉంది. ధరణి లో లేనివి ఇందులో ఉన్నవి. సాదా బైనామా. ముటేషన్ కుటుంబంల మధ్య చిన్న చిన్న సమస్యలను కలెక్టర్, ఆర్డిఓ, తహసిల్దార్, స్థాయిలో తీర్చవచ్చని అన్నారు.దేశంలో ఆదిలా బాద్ స్థానం ఐదవ స్థాయిలో నిల్పి భారత ప్రధాని చేతుల మీదగా అవార్డు పొందిన జిల్లా కలెక్టర్ రాజర్శిషాను ఈ కార్యక్రమంలో రైతులు విలేకరులు పలు పార్టీల వారు శాలువాలు కప్పి సన్మానం చేశారు. అనంతరం ప్రజలు వివిధ సమస్యల మీద ఫిర్యాదులు ఇవ్వగా స్వీకరించారు. అంతకు ముందుగా ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామల, ఏఎంసీ చైర్మన్. బొడ్డు గంగారెడ్డి. సిగజ్జరా. విశ్రాంతి ఉపాధ్యాయులు. భాస్కర్ రెడ్డి. బోజారెడ్డి. పలువురు రైతులు. మాజీ ఎంపీటీసీ. ప్రజాప్రతినిధులు తదితరులు మాట్లాడుతూ భూ సమస్యలు పంట చేనుకు రహదారి లేమి సమస్యలను లేవనెత్తుతూ జిల్లా కలెక్టర్ కు విన్నపం చేశారు. అనంతరం ప్రజా పాలనలో భాగంగా గతంలో పిప్పిరి గ్రామంలో జరిగిన సభకు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా వచ్చిన మేరకు రాంనగర్ సుభద్ర భాయి అనే మరుగుజ్జు మహిళ తనకు సొంత ఇల్లు కావాలని ముఖ్యమంత్రికి విన్నపం చేయగా స్పందించిన ఉప ముఖ్యమంత్రి ఆమెకు వెంటనే ఇందిరమ్మ ఇల్లును మానవియాకోణంలో మంజూరు చేయగా అది పూర్తి కావచ్చిందని కలెక్టర్ తెలిపారు. సుభద్ర అబ్బాయిని అవగాహన సద స్సుకి కలెక్టర్ పిలిపించి సన్మానం చేసి ఆమె పాడిన పాట తుక్కుడుజీ మహారాజ్ భజన కీర్తనకు ముగ్ధడు అయ్యారు. పాట విన్నసబికులు కారతాల ధ్వనులు చేసి సుభద్ర భాయి కి అభినందనలు తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ గారిని ఇందిరమ్మ ఇంటికి రిబ్బెన మీరే కట్ చేసి ప్రారంభం చేయాలి అని సుభద్ర భాయి అడగ్గానే తప్పకుండా వస్తానని జిల్లా కలెక్టర్ రాజర్శిషా రాంనగర్ కు చెందిన సుభద్రా భాయికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల్ తాసిల్దార్ శ్యాంసుందర్. డిప్యూటీ తహసిల్దార్ హీరాలాల్. ఆర్ ఐ నూర్ సింగ్. మరియు సిబ్బంది.ఎంపీడీవో శ్రీనివాస్. గ్రామ పంచాయితీ సెక్రటరీ సునీల్ రెడ్డి. మరియు నాయకులు గ్రామ ప్రజలు. ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల బాధలు

### - ఇల్లు కట్టకున్న బిల్లులు స్వాహా అయినట్లు గత ప్రభుత్వాల్లో రికార్డులు




**ఖానాపూర్ ప్రతినిధి ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) :** సుదీర్ఘకాలం తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తిరిగి ప్రతిష్టాత్మకంగా ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని ఎన్నికల హామీలో భాగంగా లబ్ధిదారుల దరఖాస్తులు తీసుకొని జాబితాలు తయారు చేశారు ఇంతవరకు సమంజసం సంతోషంగా లబ్ధిదారులు ఆనందపడ్డారు అయితే ఆదిలోనే హంసపాదు అన్నట్లు ఇప్పుడిప్పుడే ఇండ్ల జాబితాను ఇల్లు సాంక్షన్ అయ్యిందన్న సంతోషం బాధాకరంగా మారింది నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం లోని ఖానాపూర్ పట్టణంతో సహా పలు మండల కేంద్రాల్లో గ్రామాల్లో ఇండ్లు కట్టుకోకుండా గతంలోనే ఇల్లు కట్టేశారని బిల్లులు లేపారని లిస్టులు సూచించడంతో సమయంలో పడుతున్నట్లు తెలిసింది గత ప్రభుత్వ పాలకుల వివిధ పార్టీల రాజకీయ నాయకుల పడుతూ పేదల పేరా ఇండ్లు తీసుకొని బిల్లులు లేపుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

ఇందిరమ్మ ఇల్లు వచ్చింది అన్న సంతోషం గతంలోనే కట్టేశారన్న మాటతో లబ్ధిదారుల బాధలు వర్ణతీతంగా మారాయి ఈ జాబితాను చూసి స్థానిక ఎమ్మెల్యే వెద్మ బొజ్జ పటేల్ సైతం ఆశ్చర్యానికి గురయ్యారు నిజమైన నిరుపేదలకు ఎలాగైనా నేను నిర్మించాలని పేద బడుగు బలహీన వర్గాలు స్థానిక ఎమ్మెల్యే తో పాటు జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు తమ పేరా ఇల్లు సాంక్షన్ చేసుకుని బిల్లులు లేపిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు.

# గ్రామ పాలన అధికారుల నియామకంతో భూసమస్యలకు సత్వర పరిష్కారం

### నర్సాపూర్ జి.భూభారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ డివిజన్ రిపోర్టర్, ఏప్రిల్ 24, (ప్రజాజ్యోతి) :** జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు విస్తృతంగా కొనసాగుతున్నాయి. జిల్లా లోని నర్సాపూర్. జి మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రజలకు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల భూ సమస్యలు సులువుగా పరిష్కరించేందుకు వీలుగా నూతన భూభారతి చట్టం రూపొందించబడిందని తెలిపారు. గ్రామాల్లో గ్రామ పాలన అధికారులను నియమించడం ద్వారా, ప్రజల భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందన్నారు. ఎంతోమంది అనుభవజ్ఞులైన అధికారులు, భూ చట్టాల నిపుణులు, న్యాయ నిపుణులు రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను తెలుసుకొని, ఎన్నో రాష్ట్రాల భూ చట్టాలను పరిశీలించిన తర్వాత సమగ్ర భూభారతి చట్టాన్ని రూపొందించారని తెలిపారు. నూతన భారతి చట్టం అమలుతో తహసీల్దార్ స్థాయిలోనే ఎన్నో భూ సమస్యలు పరిష్కారం అవుతాయి అని అన్నారు. అన్ని భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారానికి నిర్ణీత గడువును విధించారని తెలిపారు. సాదా బైనామా ప్రక్రియ తిరిగి వినియోగంలోకి రాబోతుందని అన్నారు. భవిష్యత్తులో ఎటువంటి భూ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకై రైతుల పట్టాదారు పాసుపుస్తకంలో వారి భూములకు సంబంధించి వివరాలను మ్యాపింగ్ రూపంలో పొందుపరుస్తారన్నారు. ఈ సమావేశంలో భాగంగా రైతుల ఎదుర్కొంటున్న పలు భూ సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భూభారతి చట్టం ద్వారా అన్ని భూ సమస్యల పరిష్కారం లభిస్తుందని వారికి హామీ ఇచ్చారు. ఈ భూభారతి అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో పుష్పలత, మండల ప్రత్యేక అధికారి అంజి ప్రసాద్, రైతులు ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## "భూ భారతి"చట్టం ద్వారా భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది

– జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్




గద్వాల ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి ప్రతినిధి):భూమి వివాదాలను పరిష్కరించి,రైతులకు న్యాయం చేయడమే లక్ష్యంగా భూభారతి చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చినట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.గురువారం మల్దకల్ మండలంలోని ఒక కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం-2025 పై అవగాహన సదస్సు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని భూభారతి చట్టంపై అందులోని అంశాలపై వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,భూ భారతి చట్టం ద్వారా భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు.ధరణి స్థానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే,మ్యాపింగ్, వారసత్వ భూములు,పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని తెలిపారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూధార్ సంఖ్య కేటాయించు చేస్తారని,దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదన్నారు. గతంలో భూ సమస్యల పరిష్కారానికి కోర్టులకు వెళ్లాల్సి ఉండేదని,ఈ చట్టం ద్వారా అలాంటి సమస్యలకు అప్పీల్ చేసుకుంటే కలెక్టర్ స్థాయిలో పరిష్కరించడం జరుగుతుందన్నారు.భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.భూ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.అవగాహన సదస్సుల అనంతరం అధికారులు గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు.రైతులు భూభారతి చట్టంపై అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పలువురి అనుమానాలు,సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, ఆర్డీఓ శ్రీనివాస రావు,మల్దకల్ తహసీల్దార్ షాహీదబేగం, మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్, వివిధ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ధాన్యాన్ని ప్రభుత్వ కేంద్రాల్లోనే విక్రయించాలి

– ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి




నాగర్ కర్నూల్, ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి రైతులు తాము పండించిన పంటలను ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని ఎమ్మెల్యే డా.రాజేష్ రెడ్డి అన్నారు. గురువారం నాగర్ కర్నూల్ మండలం తూడుకుర్తి గ్రామంలో %ాజా% ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు కల్గకుండా ప్రభుత్వమే గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సకాలంలో ధాన్యం కొంటుందని,సన్నరకం వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇచ్చి ప్రోత్సహిస్తుందని దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు.అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన డెంటల్ హాస్పిటలను ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, కార్యకర్తలు, యువకులు, పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి




నాగర్ కర్నూల్, ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి తెలకపల్లి మండల పరిధిలోని లక్కారం గ్రామంలో గురువారం నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను, డ్రైనేజీ పనులను ఎమ్మెల్యే %నతి%.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చేయడంలో ఎల్లప్పుడు ముందు ఉంటానని గ్రామాలు ను అభివృద్ధి చేయడమే ప్రభుత్వం ధ్యేయమని అని,మన ప్రజా ప్రభుత్వం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు.అనంతరం తెల్కపల్లి మండ పరిధిలోని చిన్న ముద్దునూరులో %ాజా% ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల స్థలాలను పరిశీలించిన మద్దూర్ ఎంపీడీవో

– ఖాజీపూర్ గ్రామానికి తొలి విడతలో 12 ఇందిరమ్మ ఇండ్లు



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్24: మద్దూర్ మండలంలో వివిధ గ్రామాల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల జాబితాను అధికారులు సిద్ధం చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రతీ పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలనేది రేవంత్ రెడ్డి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.దీనిలో భాగంగానే ఆరు గ్యారెంటీల్లో ఇందిరమ్మ ఇంటి పథకానికి ఎక్కువ ప్రాధాన్యతను ఇచ్చింది. అర్హులైన వారి నుంచి ప్రజాపాలన, గ్రామసభల ద్వారా దరఖాస్తులను స్వీకరించారు. తొలి విడతగా ఇంటి స్థలం ఉన్నవారికి ప్రాధాన్యతను ఇస్తూ నారాయణపేట జిల్లా మద్దూర్ మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామంలో అధికారులు ఇండ్ల స్థలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మద్దూర్ ఎంపీడీవో నరసింహారెడ్డి,పంచాయతీ కార్యదర్శి ఎండి.షాజీల్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సి.చంద్రప్ప,వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన కేజీబీవీ విద్యార్థినులు

– అభినందించిన డిఇఓ రమేష్ కుమార్





నాగర్ కర్నూల్, ఏప్రిల్ 24ప్రజా జ్యోతి ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన నాగర్ కర్నూల్ జిల్లాలోని 6 కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో జూనియర్ కళాశాలల విద్యార్థినులను నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ గురువారం సన్మానించి అభినందించి ఉన్నత చదువులపై పలు సలహాలు సూచనలు ఇచ్చి భవిష్యత్తులో కూడా మంచి ఫలితాలు సాధించాలన్నారు.మార్చ్ 2025 న ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో నాగర్ కర్నూల్ జిల్లాలో కస్తూర్బా గాంధీ విద్యాలయం (కేజీబీవీ) విద్యార్థినులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారని డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో బైపిసిలో కేజీబీవీ చారకొండ విద్యార్థిని యం గ్రహిత 1000 కి మార్కులకు 975 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి లో 16వ స్థానంలో నిలిచింది. ఎంపీసీలో నాగర్ కర్నూల్ కేజీబీవీ విద్యార్థిని వి.కృష్ణవేణి 943/1000 మార్కులు సాధించింది.సీఈసీలో కేజీబీవీ తెలకపల్లి విద్యార్థిని బి.దివ్య 941/1000 మరియు ఎంపీహెచ్డబ్ల్యూలో కేజీబీవీ కల్వకుర్తి విద్యార్థిని పి.హేమలత 966/1000 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ప్రథమ సంవత్సరం ఫలితాలలోనూ కేజీబీవీ విద్యార్థులు సత్తాచాటారు.ఎంపీసీలో కేజీబీవీ కొల్లాపూర్ విద్యార్థిని బి.అనూష 470 మార్కులకు 462, బైపీసీలో కేజీబీవీ నాగర్ కర్నూల్ విద్యార్థిని జి.విజయ 440 మార్కులకు 433, సీఈసీలో కేజీబీవీ బిజినపల్లి విద్యార్థిని ఆర్.పుష్ప 500 మార్కులకు 467 మరియు ఎంపీహెచ్డబ్ల్యూలో కేజీబీవీ తెలకపల్లి విద్యార్థిని యం.అనూష 500 మార్కులకు 492 మార్కులు సాధించారు. మొత్తం జిల్లాలోని 11 కేజీబీవీ కళాశాలల్లో ప్రథమ సంవత్సరంలో 556 మంది విద్యార్థినులు పరీక్షకు హాజరుకాగా 409 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 527 మంది హాజరుకాగా 441 మంది ఉత్తీర్ణత సాధించారు.అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను జిల్లా విద్యాశాఖాధికారి ఏ.రమేష్ కుమార్ ప్రత్యేకంగా విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులను అధికారుల సమక్షంలో శాలువాతో సత్కరించి అభినందించి విద్యార్థినిలకు స్వీట్లు పంపిణీ చేశారు. విద్యార్థులను ఉన్నత చదవులు చదవించాలని, విద్యార్థినిలకు మంచి భవిష్యత్తు ఉంటుందని, తొందరపడి పెళ్లిళ్లు చేసి బాలిక జీవితాలను నాశనం చేయకూడదని డి ఈ ఓ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గణాంక అధికారి మర్రిపల్లి మధుసూదన్ రెడ్డి, జిసిడిఓ శోభారాణి, సమగ్ర శిక్ష అభియాన్ కార్యాలయ పర్యవేక్షకులు సుజాత, సీనియర్ అసిస్టెంట్ తిరుపతమ్మ, ప్రత్యేక అధికారులు మంజుల, హసీనా, రమాదేవి, సుమిత్ర, నారాయణమ్మ,ఉపాధ్యాయులు, విద్యార్థినిల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రతి పనిని సమర్థవంతంగా అమలు చేయాలి


– జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు




గద్వాల ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి ప్రతినిధి): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన గ్రామీణ అభివృద్ధి పనులను జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు పరిశీలించారు. గురువారం ఇటిక్యాల మండలంలోని ఇటిక్యాల, ధర్మవరంలోని చేపట్టిన పొలం బాట నిర్మాణ పనులు పరిశీలించి,గ్రామీణ ప్రాంత రైతుల రవాణా సౌకర్యాల మెరుగుదలకు తోడ్పడే ఈ రోడ్ ఫార్మేషన్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు.గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రతి పనిని సమర్థవంతంగా అమలు చేయాలని,ఉపాధి హామీ కూలీలకు నిరంతరంగా ఉపాధి కల్పించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా వేసవిలో అధిక ఉష్ణోగ్రతల సమస్యలలో, కూలీలు ఉదయం వేళల్లోనే పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కూలీలకు వేసవి కాలం నేపథ్యంలో గ్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించడంతో పాటు కనీస వసతులు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓలు అజర్ మొహినుద్దీన్, ఏపీఓలు పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.

## ధరణితో సాధ్యం కాని భూ సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కరించుకోవచ్చు

– జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ - మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి




నర్వ ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి :- ధరణితో సాధ్యం కాని ఎన్నో భూ సమస్యలకు కొత్త చట్టం భూ భారతి ద్వారా పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. గత ధరణి చట్టం స్థానంలో ప్రభుత్వం కొత్తగా భూ భారతి పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిన్నారు. భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా గురువారం మక్తల్ నియోజకవర్గంలోని ఉట్కూర్,నర్వ మండల కేంద్రాల్లోని రైతు వేదికలలో ఏర్పాటు చేసిన భూ భారతి వగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలో ఉన్న సమస్యలను గుర్తించి ధరణి స్థానంలో రైతులకు మేలైన చట్టం తేవాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ధరణిని రద్దుచేసి రైతు సంఘాలు, రెవెన్యూ అధికారులు, మేధావులతో చర్చలు జరిపి ధరణి స్థానంలో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు.కొత్త చట్టాన్ని గత జనవరిలో రూపొందించిన ప్రభుత్వం కేవలం మూడు నెలల్లో రూల్స్ ను కూడా తీసుకొచ్చిందని తెలిపారు. గతంలో చట్టం తీసుకు రావడానికి 13 సంవత్సరాలు పట్టిందన్నారు.కొత్త చట్టం పై అవగాహన కల్పించేందుకు ఈ నెల 17న మక్తల్ లోనూ రెవెన్యూ సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కొత్త చట్టం లో 4,5,6,సెక్షన్లు రైతులకు ఉపయోగపడే ప్రొవిజన్స్ ఉన్నాయని చెప్పారు. అలాగే సాదా బైనామా ల పరిష్కారానికి కూడా కొత్త చట్టం లో ప్రత్యేక ప్రొవిజన్ ఉందని,మిషన్ మోడ్ లో భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. గతంలో అన్ని అధికారాలు కలెక్టర్ వద్దనే ఉండేవని, ఇప్పుడు తహసీల్దార్, ఆర్డీఓ, రెవెన్యూ కలెక్టర్ స్థాయిలోనూ అధికారాలు ఉన్నాయన్నారు.పైలెట్ మండలంలో వచ్చిన భూ సమస్యలను మిషన్ మోడ్ లో పరిష్కారం చూపిస్తామని, ఆయా సమస్యల పరిష్కారానికి ఎంత సమయం పడుతుందో తెలుసుకుని జూన్ 2 తర్వాత జిల్లాలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల నుండి భూ సమస్యల దరఖాస్తులు స్వీకరించి కొత్త చట్టం ప్రకారం పరిష్కారం చూపిస్తామన్నారు. ఇంతకుముందు నర్వ మండల కేంద్రంలోని బీసీ కాలనీకి రహదారి కావాలని కోరిన వెంటనే రహదారి సౌకర్యం కల్పించిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు సదస్సులో బీసీ కాలనీ మహిళలు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఆయా సదస్సులలో ఉట్కూరు, నర్వ మండలాల తహసీల్దార్లు చింత రవి, మల్లారెడ్డి, నర్వ ఎంపీడీవో శ్రీనివాస్, సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నర్వ మండల వ్యవసాయాధికారి అఖిల, రెవెన్యూ అధికారులు, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## జగదీశ్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి




నాగర్ కర్నూల్, ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి నాగర్ కర్నూల్ పట్టణం లోని గాయత్రి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న తెలకపల్లి మండలం పెద్దపల్లి గ్రామస్తుడు జగదీశ్వర్ రెడ్డిని ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి పరామర్శించి ఆరోగ్యం గురించి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.

## పాకిస్తాన్‌ను ఉగ్రవాద దేశంగా ప్రకటించాలి

పహల్గాం దాడిని తీవ్రంగా ఖండిస్తూ మఖ్తల్‌లో హిందువులు నిరసన



మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి): కాశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండిస్తూ నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలో విశ్వహిందూ పరిషత్,భజరంగదళ్,ఏబీవీపీ,అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి,బీజేవైఎం,ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం మరియు హిందూ ధార్మిక సంఘాల సభ్యులు ఉగ్రవాదుల దిష్టిబొమ్మతో భారీ నిరసన ర్యాలీ నిర్వహించి 167 జాతీయ రహదారిపై స్వామి వివేకానంద చౌరస్తాలో పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం చేసి ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి సంతాపం ప్రకటిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా హిందూ ధార్మిక సంఘాల సభ్యులు మాట్లాడుతూ పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల దాడిలో ఒక మతాన్ని టార్గెట్ చేస్తూ కాల్పులు జరపడం దారుణమన్నారు. పాకిస్తాన్ ఉగ్రమూకలు టూరిస్ట్ లైన 28 మంది అమాయకులైన భారతీయులను నిర్దాక్షిణ్యంగా కాల్చి వేసిన ఘటన యావత్ భారతదేశాన్ని కంటతడి పెట్టించే విధంగా చేసిన ఉగ్రమూకలను వారికి సహకరించిన మతోన్మాదులను ఎక్కడ ఉన్నా వెంటాడి దొరక పట్టి ఉరి తీసి కోత కోయాలని, పాకిస్తాన్ ను ఉగ్రవాద దేశంగా ప్రకటించాలన్నారు. పహల్గాంలో పాకిస్తాన్ ఉగ్రవాదులు టూరిస్ట్ ల పై జరిపిన దాడి ఒక విపరీతపు చర్యగా భావిస్తున్నామన్నారు. ఈ భారతదేశం లో పుట్టిన ప్రతి ఒక్కరూ వందేమాతరం వాదాల్సిందేనని లేదంటే దేశం విడిచిపెట్టి వెళ్లిపోవాలని హెచ్చరించారు. జమ్ము కాశ్మీర్లో జరిగిన దాడితోనైనా హిందూ సమాజం కులాలను పక్కనపెట్టి దాడి జరిగింది నా కుటుంబ సభ్యుల పైననే అని ముక్తకంఠంతో ఖండిస్తూ ముందుకు రావాలన్నారు. ఇప్పటికైనా హిందూ సమాజం మేలుకోకపోతే మన పక్కనే ఉగ్రమూకలు ఉన్న గుర్తించలేమన్నారు. పహల్గాం దాడిని హిందూ సమాజం సంఘటితమై తీవ్రంగా ఖండిస్తూ మతోన్మాద ఉగ్రవాదాన్ని అంతమొందించేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని,అందుకు దేశమంతా ప్రభుత్వానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి సంతాపం ప్రకటిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. కేంద్ర ప్రభుత్వం ఉగ్రదాడికి పాల్పడ్డ నిందితులను కఠినంగా శిక్షించాలని స్థానిక తాసిల్దార్‌కు మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, భజరంగదళ్, ఏబీవీపీ, అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి, బీజేవైఎం, ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం హిందూ ధార్మిక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ జైలును సందర్శించిన న్యాయసేవ కార్యదర్శి నసీమ్ సుల్తానా

నాగర్ కర్నూల్,( టౌన్ )ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి నసీం సుల్తానా గురువారం నాగర్ కర్నూల్ పట్టణం లోని సబ్ జైలును సందర్శించారు. ఈ సందర్భంగా జైల్లో కల్పిస్తున్న సౌకర్యాలు,తినే ఆహార పదార్థాలను, వంటగదిని,వాష్ రూమ్ ను పరిశీలించి ఖైదీలతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరిని కేసు వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎవరికైనా న్యాయ సహాయం కావలిస్తే మా సంస్థ తరఫున ఉచితంగా న్యాయ సహాయం అందించి ప్రభుత్వ న్యాయవాదిని నియమిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సి%ల్ అడ్వకేట్ శ్రీరామ్ అడ్వ.పవన్ శేఖ,డిఫెన్స్ కౌన్సిల్ అడ్వకేట్ సాయి,జైల్ సూపరింటెండెంట్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవం



**రాయపర్తి, ఏప్రిల్ 24, ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో ఘనంగా జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవం నిర్వహించారు. మండలం లోని కొండూరు గ్రామంలో నిర్వహించిన ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పంచాయితీ అధికారిని కటకం కల్పన హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 24 న పంచాయితీ రాజ్ దినోత్సవాలను నిర్వహిస్తామని అన్నారు. దేశ ప్రగతిని పెంపొందించేందుకు ప్రతి గ్రామ పంచాయితీ కూడా కి పాత్ర పోషిస్తుందని అన్నారు.గ్రామాల్లో ప్రజలను చైతన్యవంతం చేసేందుకు గాను దేశ, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామపంచాయితీలకు పెద్దపీట వేస్తున్నదని అన్నారు.అంతే కాకుండా ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దటానికి గ్రామ పంచాయితీ మరియు గ్రామ పంచాయితీ సిబ్బంధి చేస్తున్న సేవలు ఎనలేనివని కొనియాడారు.గ్రామాల్లో ప్రతి ఒక్కరూ ఇంటింటికి మరుగు దొడ్డి నిర్మాణం చేయాలని,చెత్త చెదారాన్ని విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వృథా నీటిని వర్షపు నీటిని ప్రతి ఇంటిలో నీటి గుంతలు తీసి భూగర్భ జలాలు పెంచే విధంగా చూడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.గ్రామంలో పరిశుభ్రత వైపు ప్రతిఒక్కరూ ముందడుగు వేయాలని కోరారు. అనంతరం ఉపాధి పనులను పర్యవేక్షించి కూలీలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్య క్రమంలో జిల్లా పంచాయితీ అధికారిని తో పాటుగా గ్రామ ప్రత్యేక అధికారి కూచన ప్రకాష్ ,పంచాయితీ కార్యదర్శి నిమ్మల రాజు,సీనియర్ నాయకులు రాంరెడ్డి,మాజి సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి, పంతంగి యాకయ్య,రాయిని యాకయ్య,యూత్ నాయకులు సురేష్,ప్రశాంత్ రాంబాబు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గెలుపు మనదే కావాలి

**– బిఆర్ఎస్ నాయకుల తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టండి..– కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు ఫలితం తప్పకుండా ఉంటుందన్న రాజేష్**



**కొడకండ్ల రూరల్, ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి):** బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరిస్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చెయ్యాలని రాజేష్ నాయక్ యూత్ కాంగ్రెస్ నాయకులకు దిశ నిర్దేశం చేశారు.ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డిల ఆదేనుసారం గురువారం మండలంలోని లక్ష్మక్కపల్లి, రామన్నగూడెం, పాకాల,గ్రామ యువ కాంగ్రెస్ నాయకులతో రాజేష్ నాయక్ సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రానున్న స్థానిక ఎన్నికల్లో అన్ని గ్రామాల సర్పంచుల గెలుపే లక్ష్యంగా పని చేస్తూ ఎంపిటిసి, జడ్పిటిసి సభ్యులను గెలిపించుకొని ప్రతి గ్రామంపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురాలని యూత్ సభ్యులకు సూచించారు. మన ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పనులను ఓర్వలేక టిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టే విధంగా యువ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లవేళల సిద్ధంగా ఉండాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల యాకేష్ యాదవ్, ఏఎంసీ నారెడ్డి వెంకట్ రెడ్డి ,లక్ష్మక్క పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీను, రామన్నగూడెం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సోమన్న, పాకాల గ్రామ పార్టీ అధ్యక్షులు తుడి యుగంధర్ రెడ్డి, లక్ష్మక్కపల్లి గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పరశురామ్,రామన్నగూడెం గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అజయ్, పాకాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఏకంబరం, మరియు యువజన కాంగ్రెస్ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఖాళీ

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డికి మద్దతుగా పార్టీలో చేరిన నాయకులు**

**తొర్రూరు, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) :** పాలకుర్తి నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుంది. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి క్యూ కడుతున్నారు. అందులో భాగంగా ఈ రోజు గాంధీ భవన్‌లో టిపీసీసీ అధ్యక్షుడు బి మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి నాయకత్వంలో పనిచేయడానికి పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తొర్రూరు మండల అభివృద్ధి కమిటీ చైర్మెన్, నియోజకవర్గ స్థాయి నాయకుడు డా.పొనుగోటి సోమేశ్వర్ రావు ఆధ్వర్యంలో సుమారు 500 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి టీపీసీసీ చీఫ్ బి. మహేష్ కుమార్ గౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులలో తొర్రూరు మాజీ సర్పంచ్ రాజేష్ నాయక్, రాయపర్తి మాజీ ఎంపిపి కంజర్ల ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీలు సొమ్లు నాయక్, బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ జాటోత్ సురేష్ నాయక్, రాజేందర్, భోజ్యా, బానోత్ శ్రీను, జాతోత్ నరేష్, పద్మా యకేందర్, రవి నాయక్, కృష్ణ మూర్తి, నరసింహ నాయక్, మైనారిటీ నాయకులు ఎం.డి. అన్వర్, యూత్ నుంచి వీరమనేని రాజు, గుగులోతు అశోక్, నెహ్రూ నాయక్, మహిళా విభాగం నుంచి కేతావత్ అనుజా, దారవత్ అనిత, విమల తదితరులు వున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు క్లీన్ స్వీప్ చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మా అత్త కోడళ్ళ ను తక్కువ అంచనా వేసి మాజీ మంత్రి ఎర్రబెల్లి ఏదో ఆశతో ఉన్నారని, వారు ఆశలు వదులుకుంటే వారికే మంచిదని చెప్పారు. ఈ చేరికలు ఇంకా కొనసాగుతాయని, ఇంకా చాలా మంది నాయకులు రావడానికి సిద్ధంగా ఉన్నారు అన్నారు.



**బిఆర్ఎస్ పనితీరు నచ్చకపోవడముతో కాంగ్రెస్ లో చేరాను......**

**.......డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు...... :** పాలకుర్తి నియోజకవర్గం లో గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఘోర పరాజయం పాలైనప్పటికీ. పాలకుర్తి నియోజకవర్గం నాయకుడు ఎలాంటి సమీక్షలు నిర్వహించకుండా, కనీసం బిఆర్ ఎస్ పార్టీ సంస్థ గత నిర్మాణం చేపట్టకుండా, గ్రామాల, మండలాల్లోని కార్యకర్తలను నిరుత్సాహపరిచే రీతిలో వ్యవహరించడంతో విసుగు చెందాను. పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, సేవా దృక్పథంతో అమెరికా నుంచి వచ్చి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి పాలకుర్తి నియోజకవర్గంలో అఖండ మెజార్టీతో గెలుపొందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి నాయకత్వంలో పనిచేయడానికి నిర్ణయించుకున్నాను. వారి సారథ్యంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని భావించి పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. నాతో పాటుగా పార్టీలో చేరిన మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు, ముఖ్య నాయకులందరికీ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నుండి తరలి వచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

- స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి అన్ని స్థానాలు క్లీన్ స్వీప్ చేస్తాం
- తొర్రూరు మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పోనుగోటి
- సోమేశ్వరరావు ఆధ్వర్యంలో 500 మంది కాంగ్రెస్ పార్టీలో చేరిక
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సీ రెడ్డి





**రాయపర్తి, ఏప్రిల్ 24, ప్రజా జ్యోతి :** పాలకుర్తి నియోజకవర్గంలో రోజురోజుకు రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. నియోజకవర్గవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతోంది. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి క్యూ కడుతున్నారు. అందులో భాగంగా గురువారం గాంధీ భవన్‌లో పీ సీ సీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి నాయకత్వంలో పనిచేయడానికి గురువారం తొర్రూరు మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ పొనుగోటి సోమేశ్వర్ రావు ఆధ్వర్యంలో సుమారు 500 మంది కార్యకర్తలు వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మహేష్ కుమార్ గౌడ్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరుతున్నారని తెలిపారు. కలిసికట్టుగా పనిచేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలోని అన్ని స్థానాలు క్లీన్ స్వీప్ చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మా అత్త కోడళ్ళ ను తక్కువ అంచనా వేస్తూ ఎర్రబెల్లి దయాకర్ రావు ఏదో భ్రమలో ఉన్నారని అలాంటి ఆశలు వదులుకుంటే వారికే మంచిదని హితవు పలికారు. ఈ చేరికలు ఇంకా కొనసాగుతాయని, మరెందరో నాయకులు రావడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నుంచి తరలి వచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్‌కు తగిన గుణపాఠం చెప్పాలి

**– గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి డిమాండ్**



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి) :** జమ్మూ కాశ్మీర్లోని పెహల్గంలో పర్యా టకులపై దాడి చేసిన పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాదులను మట్టుపెట్టి అందుకు పాకి స్థాన్ దేశానికి తగిన గుణపాఠం చెప్పాలని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి డిమాండ్ చేశారు. గురువారం తన కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌పై ఇలాంటి దయ దక్షిణ లేకుండా భారత్ ప్రతీకారం తీర్చుకోవాలని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మీనమేషాలు లెక్కపెట్టకుండా అవసరమైతే పాకిస్తాన్ పై యుద్ధం ప్రకటించి ఆ దేశానికి గట్టిగా బుద్ధి చెప్పాలని అన్నారు. ఇకనుంచి ఏ ఉగ్రవాదైనా భారత్ వైపు కన్నెత్తి చూడాలంటే భయం కలగాలని అన్నారు. అందుకోసం అందరూ పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా కలిసికట్టుగా ముందుకు రావాలని కోరారు. తీవ్రవాదుల దాడిలో ప్రాణాలు పోగొట్టుకున్న 26 మంది పర్యాటకుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని ఈ సందర్భంగా తెలిపారు.

# మేడేను విజయవంతం చేయాలి




**నర్సంపేట, ఏప్రిల్ 24, ప్రజా జ్యోతి :** నర్సంపేట పట్టణం యందు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన లారీ ట్రాన్స్పోర్ట్ కార్యాలయం నందు ఏఐటీయూసీ సివిల్ సప్లై హమాలీ కార్మికుల నర్సంపేట మండల అధ్యక్షులు ఓదెల కనుక మల్లు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ పాల్గొని మాట్లాడుతూ. మే 1 రోజున మే డే సందర్భంగా ప్రతి కార్మికుడు ఎర్ర చొక్కా ధరించి కార్మిక హక్కుల సాధనకై పోరాడుతూ పక్కకు ఆవిష్కరణ చేస్తూ ర్యాలీలో పాల్గొని మేడే ఉత్సవాలు విజయవంతం చేయాలని కోరారు, ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు రవి, ముసుకు కుమార్, అనిల్ కుమార్, రమేష్, భోజలక్ష్మయ్యా,వెంకన్న స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# పాహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**– టీకేఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ వలి**



**ఆత్మకూరు, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి) :** జమ్ము పాహల్గంలో తీవ్రవాదులు విచక్షణ రహితంగా కాల్పులు జరిపి 28 మంది భారత పర్యాటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాద దుశ్చర్యను తెలంగాణ తురక కాశ సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండించింది. మంగళవారం జమ్ము కాశ్మీర్ పాహల్గాంలో భారత పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన హత్యాకాండ అమానుషం, పిరికి పంద చర్య, క్షమించరాని క్రూరమైన చర్య అని తెలంగాణ తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ వలి ఒక ప్రకటనలో తెలిపారు. మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరు ఈ చర్యలను ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారకీ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఈ దాడిలో అనేక మంది తీవ్రంగా గాయపడ్డారని వారు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంతటి దాడికి ఒడిగట్టిన ఉగ్రమూఖలను పట్టుకొని కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

# ఏఐసిసి ఇంచార్జి మీనాక్షి నటరాజన్‌తో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సీ రెడ్డి భేటీ



**రాయపర్తి, ఏప్రిల్ 24, ప్రజా జ్యోతి :** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసిసి) తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి లు గురువారం హైదరాబాదులోమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకుంటున్న చర్యలను మీనాక్షి నటరాజన్‌కు వివరించారు. పార్టీ నిర్మాణం, స్థానిక రాజకీయ పరిస్థితులు, బూత్ స్థాయిలో కార్యాచరణ ప్రణాళికలను గురించి వారితో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పార్టీ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి చర్చించగా, సానుకూలంగా స్పందించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని ఎంపీపీ, జెడ్పీటీసీ, అన్ని గ్రామాల్లో సర్పంచ్ స్థానాలను మన పార్టీ క్లీన్ స్వీప్ చేయడానికి కృషి చేయాలని కోరారు.

# వాసం సత్తెమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి, ఏప్రిల్ 24, ప్రజా జ్యోతి :** రాయపర్తి మండలం కోలన్ పల్లి గ్రామంలో వాసం సత్తమ్మ గురువారం అనారోగ్యం తో మరణించగా, వారి పార్థివ దేహానికి ఘనంగా నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించిన రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తి తీర్చడం కోసమే చలివేంద్రాలు ఏర్పాటు

**– జిల్లా పంచాయతీ అధికారిని కటకం కల్పన**



**రాయపర్తి, ఏప్రిల్ 24, ప్రజా జ్యోతి :** రాయపర్తి మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గురువారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన జిల్లా పంచాయతీ అధికారినీ కటకం కల్పన, తాసిల్దార్ ములకనూరి శ్రీనివాస్, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున బాట సారుల కోసం చలివేంద్ర కేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రతి ఒక్కరు చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు బయట తిరిగి వడదెబ్బకు గురికాకూడదు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి కిషన్ ఎంపిఓ కూచన ప్రకాష్, పంచాయతీ కార్యదర్శి వల్లే వినోద్ కుమార్, మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, ఉస్మాన్, అయిత రాజు మరియు గ్రామస్తులు, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# న్యాయమూర్తి కంచ ప్రసాద్‌కు డాక్టరేట్



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి) :** నగరంలోని 42వ డివిజన్ రంగశాయి పేట ప్రాంతానికి చెందిన కంచ ప్రసాద్ కు కాకతీయ యూనివర్సిటీ నుంచి గురువారం డాక్టరేట్ (పీహెచ్డీ) అవార్డును ప్రకటించారు. ప్రస్తుతం న్యాయమూర్తిగా పనిచేస్తున్న కంచ ప్రసాద్ న్యాయశాస్త్రంలో వరంగల్ కాకతీయ యూనివర్సిటీ నుండి ఎల్ఎల్ బి, గుంటూరు లోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుండి ఎల్ ఎల్ ఎం విద్యను పూర్తి చేశారు. ఇటీవలే జగిత్యాల జిల్లా నుండి సికింద్రాబాద్ 10వ అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ గా బదిలీపై వెళ్లి పదవి బాధ్యతలు స్వీకరించారు. కంచ ప్రసాద్ న్యాయ శాస్త్ర విభాగంలో "జువైనల్ జస్టిస్ సిస్టం ఇన్ ఇండియా ఏ స్టడీ విత్ రిఫరెన్స్ టు ఫంక్షనింగ్ ఆఫ్ చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ ఇన్ తెలంగాణ స్టేట్" అనే అంశం మీద రీసెర్చ్ చేసి థీసెస్ సమర్పించినందుకు గాను కాకతీయ యూనివర్సిటీ వారు కంచ ప్రసాద్ కు డాక్టరేట్ (పి హెచ్ డి)ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ డాక్టర్ కంచ ప్రసాద్ కు శుభాకాంక్షలు తెలిపారు. న్యాయ శాస్త్రంలో ఎల్.ఎల్.బి, ఎల్.ఎల్.ఎం విద్యను పూర్తి చేసి ఒక జడ్జిగా ఉద్యోగ బాధ్యతను నిర్వర్తిస్తూనే న్యాయ శాస్త్రానికి సంబంధించిన అంశంపై రీసెర్చ్ చేసీ డాక్టరేట్ అందుకున్న ప్రసాద్ 42వ డివిజన్ రంగశాయిపేట వాస్తవ్యుడు కావడం మా అందరికీ గర్వకారణమని అన్నారు.

# ఏఐసిసి ఇంచార్జితో ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సీరెడ్డి భేటీ



**తొర్రూరు, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) :** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ(ఏఐసిసి) తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకుంటున్న చర్యలను మీనాక్షి నటరాజన్‌కు వివరించారు. అలాగే పార్టీ నిర్మాణం, స్థానిక రాజకీయ పరిస్థితులు, బూత్ స్థాయిలో కార్యాచరణ ప్రణాళికలను గురించి వారితో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పార్టీ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి చర్చించగా, సానుకూలంగా స్పందించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని ఎంపీపీ, జెడ్పీటీసీ, అన్ని గ్రామాల్లో సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేయడానికి కృషి చేయాలని సూచించారు.

# ఇంటర్ రాష్ట్రస్థాయి మూడవ ర్యాంకర్ గడల రాంచరణ్‌కు ఘన సన్మానం



**తొర్రూరు, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో తొర్రూర్‌కు చెందిన గడల రాంచరణ్ రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు సాధించి తన ప్రతిభను చాటుకున్నాడు. హనుమకొండలోని ప్రతిభ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న రాంచరణ్ మంగళవారం తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రథమ సంవత్సరం బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను గడల రామ్ చరణ్ 436 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు కైవసం చేసుకుని కళాశాల కీర్తి పతాకాన్ని ఎగురవేశాడు. ఈ సందర్భంగా గురువారం హనుమకొండ లోని ప్రతిభ జూనియర్ కళాశాల క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల డైరెక్టర్లు కేఎల్ఎన్ ఆచార్య, కే.సత్యనారాయణ రెడ్డి, శ్రవణ్ రావు, తిరుపతి తదితరులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి మూడవ ర్యాంకు సాధించిన గడల రాంచరణ్ ను శాలువా పూల బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్లు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి తమ కళాశాల ప్రత్యేకతను మరోసారి చాటిచెప్పిన విద్యార్థి గడల రాంచరణ్ ను ప్రత్యేకంగా అభినందించారు. రాంచరణ్ ఇదేవిధంగా భవిష్యత్తులో కూడా రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో రామ్ చరణ్ మాట్లాడుతూ తమ కళాశాల అధ్యాపక బృందం కృషి, అంకిత భావంతో చేసిన విద్యా బోధన, కళాశాల యాజమాన్యం ప్రోత్సాహం వల్లనే తాను రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించినట్లు పేర్కొన్నాడు.

# నర్సంపేట వాకర్స్ అసోసోయేషన్ ఆధ్వర్యంలో కోవత్తుల ర్యాలీ




**నర్సంపేట, ప్రజాజ్యోతి :** పహాల్గామ్ ఉగ్రదాడిలో అమరులైన వారికి నర్సంపేట ఐ ఎం ఎ,జనవిజ్ఞాన వేదిక,సోషల్ థింకర్స్ ఫోరం, వరంగల్ రోడ్ వాకర్స్ అసోసోయేషన్ ఆధ్వర్యంలో కోవత్తుల ర్యాలీ నిర్వహించి మరణించిన వారికి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నర్సంపేట అధ్యక్షులు వీఎం జేయుడు. నర్సంపేట మాజీ కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్, వైద్యులు రవికృష్ణ, రాజేష్, మనోజ్ లాల్, మోహన్, రాంచందర్, జన విజ్ఞాన వేదిక సభ్యులు ఇంద్రసేనారెడ్డి, పెండెం భాస్కర్ కూతురు వీరారెడ్డి పెరుమాండ్ల రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, శ్రీకాంత్, జగన్ వీరభద్రరావు, సుధాకర్, భాస్కర్, ఒలిగే నర్సింగరావు, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించిన ఎస్ఐ బాబు

మఠంపల్లి ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి: మఠంపల్లి మండల కేంద్రంలో మేరీ మాత తిరుణాల సందర్భంగా ఏసుమల్ల మేరమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఏసుమల్ల రాములు



పర్యవేక్షణలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను మఠంపల్లి ఎస్సై పి.బాబు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదురికిషోర్ రెడ్డి,మహేష్ గౌడ్,జయ భారత రెడ్డి,ప్రసాద్, చౌరి,ముక్కంటి బాలరాజు మత్తయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతిపై అవగాహన సదస్సు

**మునుగోడు, ఏప్రిల్ 24, ప్రజా జ్యోతి న్యూస్:** మునుగోడు మండల పరిధిలోని స్థానిక మణికంఠ ఫంక్షన్ హాల్ లో భూభారత్ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య



అతిథులుగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రైతులకు భూభారత్ ఒక వరం లాంటిదని ప్రతి పేద రైతుకు అందుబాటులో ఉంటుందని భూమి సమస్య లు ఉన్నచోట స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ దగ్గరికి వెళ్లి వెంటనే నెల రోజులలో సమస్య పరిష్కారం చేసుకోవచ్చని ఇంతకుముందు ఉన్న ధరణి పాస్ బుక్ ల వల్ల ఎంతోమంది రైతులు ఇబ్బందుల పడ్డారని ఇకనుండి ఏ ఒక్క రైతు నష్టపోకుండా ఉంటుందని గతంలో నష్టపోయిన రైతులు కూడా పాస్ బుక్ సమస్యలు ఉంటే పరిష్కారం జరుగుతుందని ఇకనుండి భ భారతి చట్టం అమలు అయిన తర్వాతికి ప్రతి పేద రైతు నష్టపోకుండా ఉంటుందని రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమానికి కుంభం శ్రీనివాస్ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మార్కెట్ చైర్మన్ దోటీ నారాయణ ఎండిఓ శ్రీదేవి ఎమ్మార్వో నరేందర్ డిప్యూటీ ఎమ్మార్వో నరేష్ డిపిఆర్ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన నిరుపేదలకు ఇవ్వాలి

నాంపల్లి, ఏప్రిల్,24(ప్రజా జ్యోతి): గురువారం నాడు మండల కేంద్రంలోని మండల సిపిఐ పార్టీ కౌన్సిల్ సమావేశం పార్టీ కార్యాలయంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఊరుపాక వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆర్ అంజయ్య చారి




హాజరై మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన నిరుపేదలకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఘనంగా మేడే ఉత్సవాలను గ్రామ గ్రామాన నిర్వహించాలన్నారు. సిపిఐ పార్టీ గ్రామ శాఖ సమావేశాలు జరపాలని పిలుపునిచ్చారు. పార్టీ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. రైతులు పండించిన వడ్లకు ఎలాంటి ఆంక్షలు విధించకుండా ప్రభుత్వం వడ్లు కొనుగోలు జరపాలని, సమయానికి రైతులకు బస్తాలు అందించి వడ్లు కొనుగోలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్, సహాయ కార్యదర్శి నేతాళ్ల రాజు, మండల కార్యవర్గ సభ్యులు కోరే సత్తయ్య, దండిగా వెంకటయ్య, గిరి స్వామి, కానుగుల మహేష్, బుషిపాక యాదయ్య, దశరథ, బుషిపాక యాదయ్య, అగ్గిరాజు, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

### స్వర్ణ భారతీ ట్రస్టు సేవలు అభినందనీయం
### కోదాడ తహసిల్దార్ వాజీద్

కోదాడ టౌన్, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి): కోదాడ స్వర్ణ భారతి ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని కోదాడ తహసిల్దార్ వాజిద్ అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక రంగా థియేటర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన హైటెక్ చలివేంద్రం వద్ద దాతలు పందిరి సత్యనారాయణ, షర్మిల 31వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి సహకారంతో మండుటెండలో వెళ్లే పాదచారులకు చల్లటి మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో ప్రజలు దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడంతో పాటు దాతలు ముందుకు వచ్చి చేయూతనందించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో గరినే శ్రీధర్, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగండ్ల రాజశేఖర్, కార్యనిర్వాహక అధ్యక్షులు ఓరుగంటి కిట్టు, ఉపాధ్యక్షులు యాద సుధాకర్, సభ్యులు గుడు గుంట్ల సాయి, వెంకటరమణ, సుధాకర్, శ్రీనివాసరావు, హైమావతి, రంగారావు, సురేందర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# ధరణిలో గుర్తించిన లోపాలన్నింటిని భూ భారతి ద్వారా సరి చేసుకోవచ్చు

### భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు భూ భారతి మంచి అవకాశం
### నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నాంపల్లి, ఏప్రిల్,24(ప్రజా జ్యోతి):** భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు భూ భారతి చట్టం – 2025 మంచి అవకాశం అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పేర్కొన్నారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా, నాంపల్లి మండల కేంద్రంలో నక్క సునంద ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా ఆమె హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. జూన్ 2 నుండి భూ భారతి చట్టం అందుబాటులోకి రానుందని, రైతులు వారి భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుకొనేందుకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ధరణి లో వీఆర్వో వ్యవస్థను తీసివేయడం జరిగిందని, దీనివల్ల ఇబ్బందులు ఏర్పడగా, తిరిగి రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రతి గ్రామానికి ఒక గ్రామ పాలన అధికారిని నియమించనున్నదని తెలిపారు. జిల్లాలో 33 మండలాలు ఉండగా,12 మంది సర్వేయర్లు మాత్రమే ఉన్నారని, ఎవరైనా భూములను అన్యాక్రాంతం చేసిన లేదా వివాదాలు ఏర్పడినప్పుడు సర్వే నిర్వహించేందుకు సర్వేయర్ల కొరత ఉందని ,ఇలాంటి సమస్యలను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వమే లైసెన్స్ సర్వేయర్లను నియమించి సర్వే సమస్యలను తీర్చనున్నట్లు ఆమె తెలిపారు. సాదా బైనామా, ఇతర సమస్యలను పరిష్కరించేందుకు గతంలో సిసిఎల్ఏ కు అవకాశం ఉండేదని, కానీ ఇప్పుడు భూ భారతిలో సరిచేసే అధికారం ఆర్డీవో కు



ఉందని, అలాగే పొరపాట్లు, తప్పులు సరి చేసే అవకాశం 90 శాతం తహసిల్దార్ తోనే పరిష్కారం అవుతాయని తెలిపారు. రైతులకు రుణాలు అవసరం అయితే బ్యాంకులో భూమి కాగితాలు, ఇతర డాక్యుమెంట్లు సమర్పించాల్సిన అవసరం లేదని, భూ భారతి పోర్టల్ ఆన్లైన్లో నమోదైన వివరాల ఆధారంగా రుణం ఇవ్వడం జరుగుతుందన్నారు. భూ భారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాంపల్లి మండలంలో ఆర్ ఐ కొరతను దృష్టిలో ఉంచుకొని ఒక ఆర్ఐని నియమించడం జరిగిందని వెల్లడించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గట్టుపల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టం వల్ల రైతులకు ఎంతో మేలు కలుగుతుందని అధికారులు రైతులకు న్యాయం చేసే దిశగా కృషి చేయాలని కోరారు. ప్రాథమిక వ్యవసాయ సంఘం కార్యాలయం సొంత భవనం త్వరలో మంజూరు చేయిస్తామని అన్నారు. చండూరు ఆర్డీవో శ్రీదేవి మాట్లాడుతూ భూ భారతి, ధరణి మధ్య ఉన్న తేడాలు, ప్రయోజనాలను వివరించారు.ఈ సందర్భంగా రైతులు భూములకు సంబంధించిన సమస్యలను వివరించారు.అంతకు ముందు తహసిల్దార్ దేవసింగ్ భూ భారతి చట్టంలోని సెక్షన్లు, ఇతర అంశాలపై రైతులకు తెలియజేశారు. సింగిల్ విండో చైర్మన్ వేదిక మీద ఉన్న వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి,సర్వే ల్యాండ్ రికార్డ్ ఏ డి శ్రీనివాస్, ఎంపీడీవో శర్మ, పీహెచ్సీ డాక్టర్ భవాని, ఏపీవో వెంకటేశం, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, రైతులు తదితరులు హాజరయ్యారు.

## రజతోత్సవ సభకు పండుగలా తరలి రావాలి

### ఎల్కతుర్తి సభను విజయవంతం చేయాలి
### నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ మంకెన చిన్నకోటిరెడ్డి

నిడమనూరు ,ఏప్రిల్ 24(ప్రజాజ్యోతి): రజతోత్సవ సభకు పండుగలా తరలి రావాలని నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ మంకెన చిన్నకోటిరెడ్డి పిలుపునిచ్చారు.ఎల్కతుర్తి సభను విజయవంతం చేయాలని అన్నారు.గురువారం మండలంలోని వేంపాడు స్టేజి వద్ద నిడమనూరు, మాడుగులపల్లి మండలాల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ మంకెన చిన్నకోటిరెడ్డి హాజరైయ్యారు .అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి స్థాపించి 25 సంవత్సరాల నిండుతున్న నేపథ్యంలో ఏప్రిల్ 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ముఖ్య నాయకులకు , కార్యకర్తలకు పిలుపునిచ్చారు.అదేవిధంగా అధికార కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్లలో అడ్డగోలుగా హామీలు ఇచ్చి, ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని అన్నారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్,మాజీ యం.పి.పి ముఖ్య సలహాదారుడు బొల్లం రవి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటి సత్యపాల్ ,ప్రధాన కార్యదర్శి నల్లమోతు వెంకటేశ్వర్లు,మాజీ బిఆర్ఎస్ అధ్యక్షుడు పగిళ్ల సైదులు, ధర్మాపురం గ్రామ తాజా మాజీ సర్పంచ్ చింతరెడ్డి యాదగిరి రెడ్డి,మహిళా అధ్యక్షురాలు కళావతి, బిఆర్ఎస్ నాయకులు బొల్లం సైదులు,నిడమనూరు పిఏసిఎస్ డైరెక్టర్ కేశ బోయిన జానయ్య గౌడ్,ధన్ పాల్ రెడ్డి, పెదమాము మధు,లక్ష్మారెడ్డి,మేకల అనిల్ , మాజీ సర్పంచులు,,మాజీ యం.పి.టి.సి లు, పార్టీ సీనియర్ నాయకులు,పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ,తదితరులు ,పాల్గొన్నారు.





## మదర్ డైరీకి యాభై కోట్లు మంజూరు చేసి ఆదుకోవాలి: జూలకంటి రంగారెడ్డి

ఆలేరు, ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి): నష్టాల్లో కూరుకుపోయిన మదర్ డైరీకి రూ.50 కోట్లు మంజూరు చేసి ప్రభుత్వం తక్షణంగా ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉ






పాధ్యక్షుడు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఆలేరు పట్టణంలోని వైఎస్ఎన్ గార్డెన్‌లో గురువారం నిర్వహించిన తెలంగాణ పాల రైతుల రాష్ట్ర సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ డైరీల వల్ల రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మదర్ డైరీ పలు బిల్లులు పెండింగ్‌లో ఉంచడంతో పాడి రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని విమర్శించారు. రైతుల కష్టార్జిత ఆస్తులను అమ్మే చర్యలను తాము సహించబోమన్నారు. ప్రభుత్వం మదర్ డైరీకి రూ.50 కోట్లు ఆర్థిక సహాయం తక్షణమే మంజూరు చేయాలని, ప్రతి 15 రోజులకు పాల బిల్లుల చెల్లింపు, పెండింగ్‌లో ఉన్న ఇన్సెంటివ్‌లను వెంటనే చెల్లించాలని, లీటర్ పాలకు రూ.80 చెల్లించాలని, పాడిపశువులకు దాణా, గడ్డి యంత్రాలకు సబ్సిడీ, పాలరైతులకు రూ.3 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు, పశువులకు ప్రభుత్వ భీమా కల్పించాలి అన్నారు. ఈ కార్యక్రమానికి పాల సంఘం రాష్ట్ర కన్వీనర్ మంగ నరసింహులు అధ్యక్షత వహించగా, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, రాష్ట్ర నాయకులు పోతిరెడ్డి సుదర్శన్, తీగల సాగర్, సీనియర్ నాయకులు, మదర్ డైరీ మాజీ డైరెక్టర్లు, వివిధ పాల సంఘాల ప్రతినిధులు, పెద్ద ఎత్తున పాడి రైతులు హాజరయ్యారు.

# మే డే స్ఫూర్తిని కొనసాగిద్దాం

### లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాటానికి సిద్ధం అవ్వాలి:ఐఎఫ్టియు

ఆలేరు, ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి): ఆర్ఎస్ఎస్, బిజెపి సర్కార్ కార్మిక హక్కులను కాలరాసే విధంగా తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ, 139వ మే డేను ప్రతిజ్ఞా దినంగా జరుపుకోవాలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్టియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచకొండ జనార్ధన్ పిలుపునిచ్చారు. గురువారం ఆలేరు పట్టణ కేంద్రంలోని న్యూ డెమోక్రసీ కార్యాలయంలో 139వ మే డే పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, కార్మికులు చరిత్రలో కొట్టుకుని సాధించుకున్న హక్కులను, పనిగంటల నియమాలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మార్చేందుకు కేంద్రం నూతన లేబర్ కోడ్లను తీసుకొచ్చింది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో అసంఘటిత రంగ కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారిలో చాలా మందికి కనీస భద్రతలు లేవని పేర్కొన్నారు. కొత్తగా తెచ్చిన లేబర్ కోడ్లు వారి భవిష్యత్తును మరింత సంక్షోభంలోకి నెట్టే అవకాశముందని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే లేబర్ కోడ్లను వెంటనే వెనక్కి తీసుకోవాలని, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ వర్కర్లను క్రమబద్ధీకరించాలని, సుప్రీంకోర్టు తీర్పు మేరకు కనీస వేతనం రూ.28,000 అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం చట్టాన్ని నిర్దాక్షిణ్యంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం ఆపరేషన్ గ్రీన్ హంట్ పేరుతో గిరిజనులను హత్య చేస్తున్నదని, దేశ ఖనిజ సంపదను కొందరు కార్పొరేట్ దోపిడీకి అనుకూలంగా ఉపయోగించుకుంటోందని ఆరోపించారు. ఈ ఆపరేషన్‌ను వెంటనే నిలిపివేయాలని, జవానులు ప్రాణాలు కోల్పోయే పరిస్థితికి కేంద్రం




బాధ్యత వహించాల్సిందిగా డిమాండ్ చేశారు. పుల్వామాలో ప్రాణాలు కోల్పోయిన జవానులందరికీ శ్రద్ధాంజలి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మ, సుదర్శన్, గడ్డం నాగరాజు, నాయకులు పంజాల మురళి, కుర్రి మార్కండేయ, భూష శ్రీశైలం, తమ్ముడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హైవేలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు బిక్షమయ్య గౌడ్ ఆర్థిక సాయం



ఆలేరు, ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి): ఆలేరు పట్టణం నాల్గవ వార్డుకు చెందిన గణగాని సంటయ్య మరియు మొరిగాడి పరుశరాములు హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ గురువారం వారి కుటుంబాలను పరామర్శించి ఇరువురి కుటుంబాలకు రూ.5,000 చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వంతో పాటు సమాజం కూడా ఇటువంటి కుటుంబాలకు సహాయసహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, మాజీ కో ఆప్షన్ సలహాదారు రాజేష్ గౌడ్, వార్డు అధ్యక్షుడు సీస సత్తయ్య గౌడ్, పట్టణ అధ్యక్షుడు ఎండి గోరమియా, గంగాధరి సుధీర్, పల్లె మహేష్ గౌడ్, అంబాల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు వి ఆర్ కళాశాలలో కంప్యూటర్ శిక్షణ తరగతులు ప్రారంభం

ఆలేరు, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి): ఆలేరు పట్టణంలోని వెంకటరమణ జూనియర్ కళాశాల ప్రాంగణంలో గురువారం కంప్యూటర్ శిక్షణ తరగతులను మాజీ మండల విద్యాధికారి పటేల్ సుధాకర్ రెడ్డి ప్రారంభించారు.



వి ఆర్ కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించే తరగతులు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగనున్నాయి. ఉదయం బాలికలకు, మధ్యాహ్నం బాలురకు తరగతులు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శిక్షణ నిర్వహకులు వంశి రెడ్డి తెలిపారు. ఇరవై సంవత్సరాల అనుభవం కలిగి ఉండగా, శిక్షణ అనంతరం ప్రభుత్వ గుర్తింపు పొందిన సర్టిఫికెట్ అందజేయనున్నట్లు తెలిపారు. ఆలేరు ప్రాంతంలో శిక్షణ కేంద్రాల కొరతతో విద్యార్థులు ఇప్పటివరకు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చిందని నిర్వాహకులు తెలిపారు. ఈ క్రమంలో ఇప్పుడు పునఃప్రారంభమైన శిక్షణ కేంద్రం స్థానిక విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాళం అయ్యప్ప, శిక్షణ నిర్వాహకులు వంశి రెడ్డి, మైండ్ ట్రీ అకాడెమీ ప్రతినిధులు శ్రావణ్ కుమార్, అంకం రాము, పెండెం స్వామి, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నడిగూడెంలో పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు

నడిగూడెం, ఏప్రిల్ 24, ప్రజా జ్యోతి: గ్రామాల అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఎంపీడీవో దాసరి సంజీవయ్య అన్నారు. గురువారం నడిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం నందు నిర్వహించిన పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలలో పాల్గొని మాట్లాడుతూ 93 వ రాజ్యాంగ సవరణ ద్వారా 1994 ఏప్రిల్ 24 వ తారీఖు నాడు పంచాయతీరాజ్ దినోత్సవంగా జరుపుకుంటారని పంచాయతీరాజ్ దినోత్సవ ఆవశ్యకతను గురించి తెలిపారు.గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడమే పంచాయతీరాజ్ వ్యవస్థ ఉద్దేశమన్నారు.అనంతరం పంచాయతీరాజ్ దినోత్సవం పురస్కరించుకొని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమారాణి, ప్రజలు పాల్గొన్నారు.



# చలో ఆర్ డిఓ ఆఫీస్



**తేది:24/4/2025 నిజాంబాద్ ప్రజాజ్యోతి న్యూస్** జై గౌడ గౌడ సోదరులకు నా యొక్క విజ్ఞప్తి దయచేసి మన గౌడ కుల ఆశిత్వాన్ని కాపాడుకోవడానికి రేపు అనగా 25 4 2025 నాడు నిజాంబాద్ రూరల్ గౌడ సంఘం ప్రతి గ్రామం నుండి అలాగే మోపాల్ మండల్ గ్రామ సంఘాలు విలేజిలు గౌడ కులస్తులు అందరూ మరియు టి ఎఫ్ టి గ్రామాలే గాని టి సి ఎస్ గ్రామాలే గాని ఈ యొక్క సభను మన గౌడుల కులస్తుల ఐక్యత చూపిద్దాం దయచేసి అందరూ ఊరువాడ గౌడ కులస్తుల ఆత్మాభిమానాల మన మహిళల ఆత్మ అభిమానాల పై విడీసీల దౌర్జన్యాలు అంచముందించేందుకు నేను సైతం సిద్ధం ప్రతి గౌడ్ అనే వ్యక్తి కచ్చితంగా రేపు జరిగే సభను విజయవంతం చేయాలని నా యొక్క విజ్ఞప్తి నిజాంబాద్ రూరల్ మండలం గౌడ కులస్తులు అలాగే మోపాల్ మండల గ్రామ అలాగే గ్రామ గ్రామాన ఉండే గౌడ కులస్తులు అందరూ పాల్గొనాలని నా యొక్క విజ్ఞప్తి సర్దార్ సర్వాయి పాపన్న వారసులై కదిరి రావాలని మనసారా కోరుకుంటూ జై గౌడ జై జై గౌడ గౌడ ఐక్యత వర్ధిల్లాలి వీడీసీలను వెంటనే రద్దు చేయాలి మంత్రి రవీందర్ గౌడ్ నిజామాబాద్ జిల్లా రూరల్ గౌడ సంఘం జిల్లా కమిటీ ధన్యవాదములు

## దుబాయ్ నివాసి యన్ఆర్ఐ ఆర్మూర్ సిఎస్ఐ కలవడం జరిగింది

**తేది:24/4/2025 ప్రజాజ్యోతి న్యూస్ ఆర్మూర్** దుబాయ్ నివాసి యన్ ఆర్ఐ , ఆర్మూర్ సి ఎస్ ఐ కాంపౌండ్ గుమ్మడి జయ్ రాజ్ బాబీ గారు ఇటీవల దుబాయ్ నుండి ఇండియా వచ్చారు ,తన చిరకాల మిత్రుడు సోదరుడు ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్,చార్టెడ్ అకౌంటెంట్ ఈరావత్రి రాజశేఖర్ గారిని ఈరోజు మర్యాద పూర్వకంగా తన మిత్రబృందంతో వచ్చి ఈ ఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో రాజ్ శేఖర్ గారిని కలవడం జరిగింది ,జయరాజ్ తో పాటు వారి మిత్రబృందాన్ని సాధారణంగా ఆహ్వానించారు,బాబీ గారు చాలా రోజులకు కలవడం తన చిన్ననాటి హైస్కూల్ స్మృతులు జ్ఞాపకం చేసుకున్నారు ,ఈ కార్యక్రమంలో బాబీ మిత్రబృందం ఆర్మూర్ పట్టణ బీజేపీ మాజీ అధ్యక్షుడు డ్యాగ ఉదయ్ కుమార్, బాజిరెడ్డి దయా సాగర్ ,అంబల్ల తిరుపతి, అర్జుల్ సురేశ్,రాంప్రసాద్ ,ఎలక్ట్రికల్ రమణ పాల్గొన్నారు



# ఉన్నత విద్య అభివృద్ధికి కృషి: పోచారం

## – ఘనంగా ఎస్ఆర్ఎన్కె డిగ్రీ కళాశాల రజతోత్సవ వేడుకలు









**ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ ఏప్రిల్ 24.** బాన్సువాడ నియోజకవర్గంలో ఉన్నత విద్య అభివృద్ధికి కృషి చేస్తున్నామని, 25 ఏళ్ల క్రితం ప్రారంభించిన ఎస్ ఆర్ ఎన్ కె డిగ్రీ కళాశాలలో 13 వేల మంది విద్యార్థులు చదువుకోగా, 10 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయని ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బాన్సువాడ %ూ=చీఖ% ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కాలేజీ ఏర్పాటు చేసిన నుండి గత సంవత్సరం వరకు 13,050 మంది పట్టభద్రులు అవుతే అందులో సుమారు పదివేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగస్తులు ఉన్నారని, మిగతా మూడు వేల మంది ప్రైవేట్ రంగాలలో రాణిస్తున్నారని అన్నారు. 1994వ సంవత్సరంలో తాను ఎమ్మెల్యే అయిన తర్వాత ఈ ప్రాంత ప్రజలు, నాయకుల కోరిక మేరకు ఈ ప్రాంతంలో డిగ్రీ కళాశాల కోసం అప్పటి సీఎం దృష్టికి తీసుకువెళ్లి ఒక సంవత్సరం పాటు కష్టపడితే 1997 లో కాలేజీ శాంక్షన్ జీవో ఇచ్చారని తెలిపారు. 28 ఆగస్టు 1998 లో అప్పటి ముఖ్యమంత్రి చేతుల మీదుగా కాలేజీని ప్రారంభించుకున్నామని, ఈ కాలేజీ జీవో వచ్చిన తర్వాత స్థలం కోసం చూస్తుండగా అప్పట్లో ఈ స్థలంలో శ్రీ రామ్ నారాయణ కేడియా ఫ్యాక్టరీ ఉండేదని, కాలేజీ గురించి వారికి తెలవగానే వారి ఫ్యాక్టరీ స్థలం సుమారుగా 12 ఎకరాల స్థలాన్ని ఉచితంగా విరాళంగా ఇచ్చారని, అందుకే ఈ కాలేజీకి ఆయన పేరు శ్రీ రామ్ నారాయణ ఖెడియా ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ అని పెట్టుకున్నామని అన్నారు. ఈ కాలేజీ స్థాపింపబడినప్పటి నుండి ఈ కాలేజీలో పనిచేసిన అధ్యాపకులు గాని ప్రిన్సిపాల్స్ గాని చాలా పట్టుదలతో పని చేశారని అన్నారు. ఇప్పుడు ఈ కాలేజీలో 42 మంది టీచింగ్ స్టాఫ్, 19 మంది నాన్ టీచింగ్ స్టాఫ్, మూడు కంప్యూటర్ ల్యాబ్స్, 12 సైన్స్ ల్యాబ్స్, 52 క్లాస్ రూమ్ లతో అన్ని హంగులతో కొనసాగుతుందన్నారు. ఉన్నత విద్య శాఖ కమిషనర్ దేవసేన మాట్లాడుతూ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఒక సంకల్పంతో ఈ ప్రాంత పేద, మధ్య తరగతి కుటుంబాల కోసం ఏర్పాటు చేసిన కళాశాల అని, దీన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని ప్రశంసించారు. కళాశాల అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కాలేజీ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఇప్పటితో ఆగకుండా గోల్డెన్ జూబ్లీ కొనసాగాలని, ఎమ్మెల్యే పోచారం పాల్గొనాలని, ఈ పరంపర భవిష్యత్తులో ఉండే నాయకులు,అధ్యాపకులు, విద్యార్థులు కష్టపడి శ్రమించి ఈ కాలేజీ పేరును ఇంకా అత్యున్నత స్థాయికి తీసుకువెళ్లాలని పేర్కొన్నారు. జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కార్ బాన్సువాడ లో ఎస్ ఆర్ ఎన్ కె కళాశాల అభివృద్ధి కి పోచారం చేస్తున్న కృషి ని ప్రశంసించారు. స్థల ప్రదాత అయిన ఖేడియా వల్లే ఇంత గొప్ప కళాశాల ఏర్పాటు సాధ్యం అయిందన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ కళాశాల అభివృద్ధి కి అన్ని విధాలుగా కృషి చేస్తానన్నారు. కాగా ఈ వేడుకల్లో కశ్మీర్ లో తీవ్రవాదుల కాల్పుల్లో మృతి చెందిన వారికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు ప్రముఖులను సన్మానించారు. తెలుగు లో పిహెచ్ డి చేసి, కవులపై పరిశోధనాత్మక పుస్తకం రాసిన అఫ్రీన్ తన పుస్తకాన్నీ ఎమ్మెల్యే పోచారం నకు అంకితం చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ శ్రీ కాసుల బాలరాజు, పోచారం సురేందర్ రెడ్డి, పోచారం భాస్కర్ రెడ్డి, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఖేడియా మనుమడు, బాన్సునాడ నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు, కాలేజీ ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ‘రేవంత్ రెడ్డి గోబ్యాక్, కేసీఆర్ కమ్ బ్యాక్ ‘

- ఇది తెలంగాణ సకలజనాభి ప్రాయం – రేవంత్ ది దిక్కుచి లేని దిక్కుమాలిన పాలన
- అవినీతి, అణచివేత, కేసులు, అరెస్టులు, భూకబ్జాలు తప్ప అణాపైసంత అభివృద్ధి ఉందా
- కేసీఆర్ హయాంలో ‘ప్రతీ ఇంట్లో సంక్షేమం, ప్రతీ కంట్లో సంతోషం’
- రేవంత్ హయాంలో ‘ ప్రతీ ఇంట్లో సంక్షోభం, ప్రతీ కంట్లో విషాదం
- కాంగ్రెస్ సర్కార్ దుర్నీతికి మసకబారిన కేసీఆర్ పదేళ్ల ప్రగతి వైభవం
- ఆరు గ్యారెంటీలకు పాతరేసిన కాంగ్రెస్ సర్కార్
- కాంగ్రెస్ పాలనలో సీఎం ఫ్యామిలీ తప్ప ఎవరూ సంతోషంగా లేరు
- వరంగల్ బీఆర్ఎస్ సభతో కాంగ్రెస్ సర్కార్ పతనం ఆరంభం
- తెలంగాణ సుభిక్షంగా ఉండాలంటే మళ్ళీ కారు,సారు కేసీఆర్ రావాల్సిందే
- వరంగల్ సభకు గులాబీ శ్రేణుల సమాయత్తం
- బీఆర్ఎస్ రజతోత్సహం తెలంగాణ ఇంటి పండుగ
- నిజామాబాద్ జిల్లాతో బీఆర్ఎస్ ది పేగు బంధం
- బీఆర్ఎస్ పార్టీకి తొలి అధికార పదవినందించిన చరిత్ర నిజామాబాద్ జిల్లాదే
- కేసీఆర్ను మూడోసారి సీఎం చేయడంలోనూ నిజామాబాద్ జిల్లాదే ప్రధాన పాత్ర
- ఓరుగల్లు పొరుగడ్డకు తండోపతండాలుగా తరలిపోదాం
- ఆర్మూరు టూ వరంగల్ గులాబీ మయం చేద్దాం
- దారిపొడవునా ‘జై తెలంగాణ, జై కేసీఆర్’ నినాదాలు మారుమోగాలి
- ఇందూరు జిల్లా పంతం, ఇందిరమ్మ హింసారాజ్యం అంతం’
- ఆర్మూర్ నియోజక వర్గంలో ‘గులాబీ ఆర్మీ పంతం దుష్ట కాంగ్రెస్ – భ్రష్ట బీజేపీల అంతం’
- పార్టీ మహాసభకు గులాబీ దుస్తులు ధరించి కదం తొక్కుదాం
- బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి





**తేది:24/4/2025ప్రజాజ్యోతి నిజామాబాదు** ‘రేవంత్ రెడ్డి గోబ్యాక్, కేసీఆర్ కమ్ బ్యాక్ ‘ అనేది తెలంగాణ సకలజనాభి ప్రాయమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి పిలుపు నిచ్చారు. పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం ఆయన అందుబాటులో ఉన్న నేతలతో వరంగల్ సభకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లేందుకు చేస్తున్న ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డిది ఒక దిక్కుచి లేని దిక్కుమాలిన పాలన అని మండిపడ్డారు. అంతులేని అవినీతి, అణచివేత, కేసులు, అరెస్టులు, భూకబ్జాలు తప్ప రాష్ట్రంలో అణాపైసంత అభివృద్ధి ఉందా? అని నిలదీశారు. కేసీఆర్ హయాం తెలంగాణకు స్వర్ణయుగమని, అభివృద్ధి పరుగులు పెట్టిందని, ‘ ప్రతీ ఇంట్లో సంక్షేమం, ప్రతీ కంట్లో సంతోషం’ కనిపించిందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రానికి శనిలా దాపురించిన రేవంత్ హయాంలో అభివృద్ధి, సంక్షేమం మూసీలో కలిసిపోయి ‘ ప్రతీ ఇంట్లో సంక్షోభం, ప్రతీ కంట్లో విషాదం కనిపిస్తున్నదని విమర్శించారు.కాంగ్రెస్ సర్కార్ దుర్నీతికి కేసీఆర్ పదేళ్ల ప్రగతి వైభవం మసకబారుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చి ఎన్నికల హామీలను మొత్తం పాతరేసిన కాంగ్రెస్ పదహారు నెలల పాలనలో సీఎం రేవంత్ రెడ్డి ఫ్యామిలీ తప్ప ఎవరూ సంతోషంగా లేరన్నారు. వరంగల్ బీఆర్ఎస్ సభతో కాంగ్రెస్ సర్కార్ పతనం ఆరంభం కావడం తథ్యమని ఆయన చెప్పారు.హామీ ఇవ్వక పోయినా 13 లక్షల మంది పేదింటి ఆడపిల్లలకు 11,000 కోట్లు ఖర్చుపెట్టి కళ్యాణ లక్ష్మి పథకం అమలు చేసిన ఘనత కేసీఆర్ ది. రైతుబంధు, రైతు బీమా, ఉచిత చేప పిల్లల పంపిణీ, ఉచిత గొర్రెల పంపిణీ, కేసీఆర్ కిట్టు, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్టు, కంటి వెలుగు, అమ్మ ఒడి హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం ఇలా అనేక పథకాలు చెప్పకపోయినా అమలు చేశాం. రుణమాఫీ, రైతు భరోసా, కల్యాణ లక్ష్మి, కొత్త ఇరిగేషన్ ప్రాజెక్టులు, 24గంటల కరెంట్, ఇంటింటికి మిషన్ భగీరథ మంచినీళ్లు, మెరుగైన వైద్యం, సర్కారు విద్యా సంస్థలలో సౌకర్యాలు, ప్రభుత్వ, ప్రయివేటు రంగాలలో ఉద్యోగ అవకాశాలు, పెన్షన్లు మళ్లీ కావాలంటే బీ ఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ రావాల్సిందే.తెలంగాణ సుభిక్షంగా ఉండాలంటే మళ్ళీ కారు,సారు కేసీఆర్ రావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారు అని జీవన్ రెడ్డి అన్నారు. కాగాఈనెల 27 వ తేదీన వరంగల్ నగరంలోని ఎల్కతుర్తి వద్ద జరగనున్న బీఆర్ఎస్ ప్లీనరీ మహాసభకు తరలివెళ్లేందుకు నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా గులాబీ శ్రేణులు సమాయత్తం కావాలని ఆయన పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లాతో బీ ఆర్ఎస్ ది పేగు బంధమన్నారు. బీ ఆర్ఎస్ ఆవిర్భావం తరువాత పార్టీకి తొలి అధికార పదవిని అందించిన చరిత్ర నిజామాబాద్ జిల్లాదన్నారు. మళ్లీ పార్టీకి పూర్వవైభవం తేవడంలో, కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిగా చేయడంలో కూడా నిజామాబాద్ జిల్లా ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. ‘ఇందూరు జిల్లా పంతం, ఇందిరమ్మ హింసారాజ్యం అంతం’ అనే దీక్షతో వరంగల్ బాటపడదా మన్నారు. సమైక్యాంధ్ర పాలనలో ఆర్మూర్ లో జరిగిన బీఆర్ఎస్ ప్లీనరీ సందర్భంగా ‘ఆర్మూర్ ప్లీనరీ పంతం, తెలంగాణ సొంతం, సమైక్య పాలన అంతం’ అనే నినాదంతో పనిచేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అలాగే ఇప్పుడు వరంగల్ రజతోత్సహ మహాసభ స్ఫూర్తిగా ఆర్మూర్ నియోజక వర్గంలో ‘గులాబీ ఆర్మీ పంతం –దుష్ట కాంగ్రెస్, భ్రష్ట బీజేపీల అంతం’అనే దీక్ష చేపడదామని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సహం తెలంగాణ ఇంటి పార్టీ పండుగగా ఆయన అభి వర్ణించారు. ఓరుగల్లు పొరుగడ్డకు తండోప తండాలుగా తరలిపోయి కేసీఆర్ నాయకత్వానికి అండగా నిలుద్దామని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. ఆర్మూరు టూ వరంగల్ గులాబీ మయం చేద్దామని, దారి పొడవునా ‘జై తెలంగాణ,జై కేసీఆర్’ నినాదాలతో మారుమోగిద్దామని ఆయన అన్నారు. వరంగల్ పార్టీ మహాసభకు నేతలు, కార్యకర్తలు గులాబీ దుస్తులు ధరించి కదం తొక్కాలని జీవన్ రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో జడ్పి మాజీ ఛైర్మన్ దాదన్నగారి విఠల్ రావు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుజీత్ సింగ్,సత్యప్రకాష్,శేఖర్,రాజేశ్వర్ రెడ్డి,వెల్మల్ రాజన్న,మచ్చర్ల సాగర్,మస్త ప్రభాకర్,పూజ నరెంధర్,ముత్యం,రజనీష్,పోల సుధాకర్,అభిలాష్,ఏజాజ్ మరియు పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల
# సంఘం నిజామాబాద్ ఆధ్వర్యంలో గౌరవం




**తేది:24/4/2025 ప్రజాజ్యోతి న్యూస్ నిజామాబాదు** తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నిజామాబాద్ ఆధ్వర్యంలో గౌరవంకరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి సభ్యులు మల్కా కొమురయ్య గారికి మరియు అర్బన్లి ఎమ్మెల్యే గన్పాల్ సూర్యనారాయణ గుప్తా గారికి మరియు తపస్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు కాసుగంటి హనుమంతరావు సురేష్ గారికి సత్కరించి పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లను వెంటనే రీ ఎంగేజ్ చేసేలా చొరవ చూపాలని కోరడం జరిగింది అంతే కాకుండా సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె విరమణ ఒప్పందాలను అమలు చేయడానికి ప్రభుత్వ పెద్దలతో ఉన్నతాధికారులతో మాట్లాడవలసిందిగా కోరడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కే రాజు వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ మహిళా అధ్యక్షురాలు గంగమణి సంస్కృతిక కార్యదర్శి బాబు డివిజన్ అధ్యక్షులు యూసుఫ్ అలీ పి టి ఐ ల సంఘం జిల్లా అధ్యక్షులు రమేష్ సమగ్ర శిక్షా ఉద్యోగ సంఘం నాయకులు అఫ్సర్,మోహన్ మధుసూదన్ ప్రసన్న శ్రీనివాస్ కేజీబీవీ %ఎతీ% లు సునీత ,కవిత నాగరాణి, నితిన్ రాజేశ్వర్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.




# భూభారతి’తో నిర్ణీత గడువు లోపు భూ సమస్యలు పరిష్కారం

## – కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



**బాల్కొండ ఆర్ సి ఏప్రిల్ 24 ప్రజాజ్యోతి** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో పహల్గామ్ మృతులకు నివాళులు అర్పించిన సదస్సు నిర్ణీత గడువు లోపు భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం దోహదపడుతుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. భూమి హక్కుల రికార్డులలో ఏవైనా లోటుపాట్లు, తప్పులు ఉంటే వాటిని సవరించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ నూతన ఆర్.ఓ.ఆర్ – 2025 చట్టం వెసులుబాటు కల్పిస్తుందని అన్నారు. భీంగల్, వేల్పూర్ మండల కేంద్రాలలో భూభారతి చట్టంపై గురువారం రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ముందుగా జమ్మూ కాశ్మీర్ పహల్గామ్లో ఉగ్రవాద దాడిలో మృతి చెందిన వారికి ఈ సదస్సులో రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్, ఈ కొత్త చట్టం వల్ల రైతులకు, ప్రజలకు చేకూరే ప్రయోజనాలు, చట్టంలో పొందుపర్చిన కీలక అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ధరణి రికార్డులను భూభారతిలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరికైనా భూముల రికార్డుల విషయంలో తప్పులు ఉంటే, ఈ చట్టం అమలులోకి వచ్చిన ఏడాది కాలం లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అధికారులు గ్రామాలకు వచ్చి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. ఈ అర్జీలను పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా తప్పులను సవరిస్తారని, ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. మొదటి అంచెలో ఆర్డీఓ అప్పీలును పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటారని, అయినా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని, ల్యాండ్ ట్రిబ్యునల్ ను కూడా అప్పీలు చేసుకునేందుకు భూభారతి చట్టం అవకాశం కల్పిస్తుందని వివరించారు. అప్పీలు చేసుకున్న సన్న చిన్నకారు, పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారని అన్నారు. రైతులు భూ సమస్యలపై కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, నిర్దిష్ట కాల వ్యవధిలో వాటిని పరిష్కరించి, రైతుల భూములపై వారికి హక్కులు ఏర్పరుస్తూ, వారికి పూర్తి భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పట్టా పాస్ బుక్కులలో సమగ్ర వివరాలతో, హద్దులను పేర్కొంటూ భూమి పటం (మ్యాప్) పొందుపరుస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు సర్వే మ్యాప్ రూపొందించి పట్టా పాస్ బుక్కుకు జత పరుస్తారని అన్నారు. ఆధార్ తరహాలోనే భూముల వివరాలతో కూడిన భూధార్ నెంబర్ కేటాయిస్తారని తెలిపారు. ఈ చట్టంలో ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు కూడా హక్కుల రికార్డు ఉంటుందన్నారు. ఎవరైనా మోసపూరితంగా హక్కుల రికార్డులు తారుమారు చేసి ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే అలాంటి పట్టాలను రద్దు చేసే అధికారం భూభారతి ద్వారా అధికారులకు కల్పించారని వివరించారు. ధరణిలో కొన్ని భూ సమస్యల పరిష్కారానికి అవకాశం ఉండేది కాదని, అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. ప్రస్తుతం తహసీల్దార్, ఆర్డీఓ లకు దరఖాస్తులు చేసుకుని సమస్యలు పరిష్కరించుకునేలా భూభారతి వెసులుబాటు కల్పిస్తుందని అన్నారు.. సాదాబైనామా పెండింగ్ దరఖాస్తులను కోర్టు స్టే విధించడం వల్ల ధరణిలో పరిష్కరించేందుకు అవకాశం లేకపోయిందని, ప్రస్తుతం కొత్త ఆర్ ఓ ఆర్ చట్టంలో పెండింగ్ దరఖాస్తులను ఆర్డీఓలు పరిశీలించి క్రమబద్ధీకరిస్తారని తెలిపారు. అర్హులైన రైతులు ఈ చట్టంపై అవగాహనను పెంపొందించుకుని, భూ సమస్యలు ఉంటే గ్రామ సభలలో అధికారులకు అర్జీలు అందించి పరిష్కరించుకోవాలని, ధరణి పోర్టల్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సదస్సులో డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, ఆర్మూర్ ఆర్డీఓ రాజా గౌడ్, స్థానిక అధికారులు, మార్కెట్ కమిటీలు, సొసైటీల చైర్మన్లు, రైతులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

### పరిశుభ్రత పచ్చదనం.. ఆరోగ్యమే మహాభాగ్యం
### మాజీ సర్పంచ్ మద్దికుంట నవీన్

చిన్నకోడూర్, ఏప్రిల్ 24( ప్రజాజ్యోతి):
మండల పరిధి విఠలాపూర్ గ్రామంలో ప్రభుత్వ నీటి వలన చేపట్టినటువంటి పల్లె ప్రగతి కార్యక్రమం పర్యవేక్షణ కోసం ప్రతి గ్రామపంచాయతీకి గాను ఒక ప్రత్యేక అధికారి నియమించారు ప్రతి గ్రామపంచాయతీలో ప్రభుత్వం డాక్టర్ ట్రాలీ ట్యాంకర్ దోజర్లు కొనుగోలు చేయడం ద్వారా ప్రతి ఇంటి నుంచి తడి పొడి చెత్తను వేరుచేసి. సేకరణ







చేస్తున్నారని అన్నారు .ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మద్దికుంట నవీన్ మాట్లాడుతూ హరితహారం నాటిన మొక్కలను సంరక్షించడం పారిశుద్ధం పచ్చదనం పనులు చేపడుతున్న మన్నారు. గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్ల పేర్లు గ్రామములో వాడవాడల గోడలపై పేర్లు ఫోన్ నెంబరు రాయించారు .ద్వారా ఆ వీధిలో ప్రజలకు తమ పరిశుద్ధ సమస్యలుప్రజల .సమస్యలుకోసంసమస్యలు .వస్తే. సంప్రదిస్తున్నారు( పజల .సహకా రంతోశ్రమదానం. చేపట్టినిరంతరం. కొనసాగిస్తున్నా మన్నారు. ప్రజలు అందరూ శ్రమదానం ద్వారానే వారి ఇండ్లలో పరిసరాల పరిశుభ్రతం వీధులు శుభ్రంపర్చి శ్రమదానం ద్వారా గ్రామాన్ని మరింత అభివృద్ధి వేగవంతం చేస్తున్నారనిసూచించారు.

## పర్యాటకులపై ఉగ్రదాడి హేయమైన చర్య, దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం



అల్లాదుర్గం ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి)
అల్లాదుర్గం. జమ్ము కాశ్మీర్ లోని పహాల్గం సమీపంలో మొన్న జరిగిన ఉగ్రదాడి హేయమైన చర్యని ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిజెపి జిల్లా నాయకులు, అల్లాదుర్గం నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు బ్రహ్మం తెలిపారు. ఈ సందర్భంగా గురువారం మాట్లాడుతూ పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు హిందూ పర్యాటకులపై విచక్షణ రహితంగా కాల్పులు జరపడం, క్షమించరాని నేరమని ఈ దాడుల్లో 28 మంది పర్యాటకుల ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఉగ్రదాడిలో గాయపడిన క్షతగాత్రులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. దాడికి పాల్పడిన మతోన్మాద, మత చందస్సా ఉగ్ర సంస్థల్ని భారత ప్రభుత్వం తగిన గుణపాఠం చెప్పాలని, బాధితులను ఆదుకోవాలని కోరారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇలాంటి దాడులు దేశంలో ఏడాదికి ఒకటి రెండు జరిగేవని. బిజెపి అధికారంలోకి వచ్చిన 10 ఏళ్ల తర్వాత అమాయకులపై ఎక్కడ ఉగ్రదాడులు జరగలేదని ఇది మొదటిసారి కావడం విచారకరమన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేస్తుందని, ఈ దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులను తగిన శాస్త్రి తప్పదని ప్రతిపక్ష పార్టీలు, దేశం కోసం ఏకమై పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు.

## ఉగ్ర మూకలను అంతమొందించాలి

### అమరులకు నివాళులర్పిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

కొల్చారం ( ప్రజాజ్యోతి)
జమ్మూ కాశ్మీర్ పహాల్గం లో హిందూ యాత్రికులపై జరిగిన ఉగ్రదాడికి నిరసనగా బుధవారం మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టి పల్లి గ్రామ యువత ఆధ్వర్యంలో పోతంశెట్టిపల్లి కెనరా బ్యాంకు నుండి టీ-జంక్షన్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ






నిర్వహించారు. ఈ అమానవీయ ఘటనకు సంఘీభావం తెలపారు. భవిష్యత్తులో ఏదైనా దాడి జరపాలంటే భయపడేలా ఉగ్రమూకలను అంతమొందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ దాడిని దేశం అంతా ఖండిస్తుందని ప్రాణాలు కోల్పోయిన అమరులందరికి అశ్రునివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల బిజెపి అధ్యక్షులు హరీష్, బిజెపి మాజీ అధ్యక్షులు దయాకర్, కొమ్ముల రాజగౌడ్, నర్సింలు, కన్నయ్య,దుర్గాప్రసాద్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, ప్రదీప్,తిరుపతి, సత్తి ,ప్రవీణ్, శ్రీనివాస్ ,వెంకట్ ,తేజ, శ్రీహరి, వెంకటేశం, సిద్దు, తదితరులు పాల్గొన్నారు.

## జెరూసలేం తీర్థయాత్రకీ వెళుతున్న మాజీ ఏ.జి.పి నాథానేయల్

జహీరాబాద్, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి న్యూస్ )
సంగారెడ్డి జిల్లా నియోజకవర్గ జహీరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా||సిద్ద్ం. జ్వల్ రెడ్డి స్వగృహంలో గురువారం రోజున పవిత్ర జెరూసలేం తీర్థయాత్రకీ వెళుతున్న శుభ సందర్భంగా మాజీ ఏ.జి.పి నాథానేయల్ ని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా||సిద్ద్ం. జ్వల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ముబీన్, మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, ఆశ్విన్ పాటిల్, అక్షయ్ జాడే, పెంటారెడ్డి, బి.మల్లికార్జున్, నర్సింహా యాదవ్ ,రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- అవసరం ఉంటే తప్ప సోషల్ మీడియాను ఉపయోగించవద్దు
- విద్యార్థి దిశ చాలా కీలకం
- సక్రమ మార్గంలో వెళ్లేవారు ఉన్నత స్థితికి వెళ్తారు
- మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన
- హుస్నాబాద్ ఏఎస్ఐ మనెమ్మ

హుస్నాబాద్, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి):
విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హుస్నాబాద్





ఏఎస్ఐ మనెమ్మ అన్నారు. జిల్లా పరిషత్ బాయ్స్ హై స్కూల్ హుస్నాబాద్ ఓపెన్ ఇంటర్ ఎగ్జామ్స్ విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి గురువారం హుస్నాబాద్ షీటీం తో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు తెలిసి తెలియని వయసులో ప్రేమ పెళ్లి అంటూ జీవితాలు నాశనం చేసుకోవద్దని తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. పెద్దలను గురువులను గౌరవించాలని సూచించారు. ఇష్టపడి చదివే వారు తప్పకుండా ప్రయోజకులు అవుతారని జీవితంలో మంచిగా స్థిరపడతారని తెలిపారు.
తాత్కాలిక ఆనందం గురించి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. క్లాస్ రూమ్ లలో అందరితో కలిసి ఉండాలని ఏదైనా సమస్య ఉంటే వెంటనే సంబంధిత క్లాస్ టీచర్కు లేదా హెడ్మాస్టర్ కు తెలియపరచాలి. లేకపోతే పోలీసులకు, షీటీమ్స్ ను కానీ సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య , హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుల్ ప్రశాంతి, కానిస్టేబుల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం..

### ధరణి స్థానంలో భూభారతి
### భూభారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి
### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
### భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

వెల్దుర్తి, ప్రజా జ్యోతి, ఏప్రిల్ 24:
భూ భారతి చట్టం పై జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి







ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులను జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా గురువారం వెల్దుర్తి రైతువేదికల్లో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధించిన భూ భారతి చట్టం 14 ఏప్రిల్ 2025 న ప్రారంభించడం జరిగిందని, చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ధరణీ స్తానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు.రెవెన్యూ శాఖ పక్షాన గతంలో ఉన్న ధరణి ద్వారా ఎలా నష్టం జరిగిందో ఇప్పుడు కొత్తగా భూ భారతి చట్టాని తీసుకొచ్చింది భూ భారతి చట్టంలో రికార్డుల్లో సవరణ చేయడానికి ఆప్షన్ ఉంది ప్రజా వాణి లో ధరణి లో తప్పు పడిన పేర్లు తొలగించే ప్రయత్నం చేసిన కాలేదని,భూమి అంటేనే ఆత్మగౌరవం, అలాంటి భూమి వివాదాల్లో ఉండడం తదితర అంశాల పరిష్కారానికి ఈ చట్టం ఉపయోగపడుతుందన్నారు. మ్యుటేషన్ ,రిజిస్ట్రేషన్ , ఫోర్జరీ , కబ్జా లాంటివి తహశీల్దార్, ఆర్డీవో,కలెక్టర్ స్థాయిలో అయిపోతుందని తెలిపారు. భూ రికార్డుల్లో ఎవరి పేరు ఉంది.. ప్రభుత్వ భూమి గా ఎలా మారింది,అసైన్డ్ భూమి గా ఎలా మారింది అనే దానిపై ఈ చట్టంలో అన్ని రికార్డులు పహాని తదితర కాపీలు తీసుకోవచ్చు అని సుదీర్ఘంగా వివరించారు.ఆధార్ తరహాలో రైతులకు భూదార్ కార్డుల జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. గతంలో ధరణీలో అప్పీలు కు ఆస్కారం లేనందున సివిల్ కోర్టుకు వెళ్ళవలసి ఉండేదని, ప్రస్తుతం తహసీల్దార్ ఇచ్చిన తీర్పులో అభ్యంతరం ఉంటే ఆర్డీఓ కు, ఆర్డీఓ తీర్పులో అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు. చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, ఆర్డీవో జై చంద్రారెడ్డి, తాసిల్దార్ కృష్ణ, ఏవో ఝాన్సీ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం

### టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్

మెదక్ (ప్రజాజ్యోతి )
జమ్ము కాశ్మీర్ లోని పహల్గాంలో పర్యటకులను నిర్దాక్షణ్యంగా కాల్చి చంపిన ఉగ్రవాదుల చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక టీఎన్జీవో భవన్లో అత్యవసర కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి మంగళవారం రోజు కాశ్మీర్లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన మారణకాండను కార్యవర్గం తీవ్రంగా ఖండించింది. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. భారతదేశంలో హిందూ ముస్లిం క్రిస్టియన్ సిక్ తదితర మతాలు ఉన్న వారి వారి ఆచారాలను గౌరవిస్తూనే కుల మత జాతి భాష ప్రాంతాలకతీతంగా భారత పౌరులు ఐకమత్యంగా, హవాజ్ ధో



హామ్ ఏక్ హై అనే నినాదంతో భిన్నత్వంలో ఏకత్వం ప్రదర్శిస్తున్నారని వారి ఐక్యతను చదరగొట్టి మత చిచ్చు పెట్టాలన్నదే ఉగ్రవాదుల అభిమతమని వారిని భారత ప్రభుత్వం ఉపేక్షించేది లేదని వెల్లడించారు. తమ దేశంలోని కాశ్మీర్ అందాలను ఆస్వాదించడానికి వెళ్లిన అమాయక పర్యటకులపై ఉగ్రవాదులు జరిపిన కాల్పులు పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా భారత ప్రభుత్వం కఠినమైన చర్యలు చేపట్టాలని ఉగ్రవాదాన్ని అంతముందించేందుకు ప్రతి ఒక్క భారత పౌరుడు నడుంబిగించాలన్నారు. తదనంతరం కొవ్వొత్తులు వెలిగించి పహల్గాన్ అమరులకు జోహార్ అంటూ నినాదాలు చేస్తూ అశ్రు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా సహ అధ్యక్షులు ఎండి ఇక్బాల్ పాషా, ఉపాధ్యక్షులు ఎండి పజులుద్దీన్, కోటి రఘునాథరావు, సంయుక్త కార్యదర్శి పంపరి శివాజీ, క్రీడల కార్యదర్శి గోపాల్, కార్యవర్గ సభ్యులు సతీష్, సలావుద్దీన్, అల్లాదుర్ యూనిట్ అధ్యక్షులు ధర్మచందర్, ఏడుపాయల వనదుర్గ యూనిట్ కార్యదర్శి ప్రశాంత్, నీటిపారుదల శాఖ ఫోరం కార్యదర్శి శ్రీ హర్ష, పంచాయతీ కార్యదర్శుల ఫోరం బాధ్యులు సంతోష్, లింగప్ప, భరత్, మెదక్ యూనిట్ బాధ్యులు సలీం, శ్రీధర్, రామకృష్ణ, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో రైతులు లబోదిబో

శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 24:
శివ్వంపేట మండలంలో గూడూర్ ఎదులాపూర్ తిమ్మాపూర్ పలు





గ్రామాలలో రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కల్లల వద్ద రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఆరబోయగా అకాల వర్షం రావడంతో వర్షందాటికి రైతులు పండించిన వరి ధాన్యం కొట్టుకుపోయింది అని రైతులు దిక్కు తోచని స్థితిలో లబోదిబోమంటూ వరి ధాన్యం చూస్తూ ఉండిపోయారు,వరి కోతకు వచ్చే సమయంలో చెడగొట్టు వానలతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు,అకాల వర్షంతో నష్టపోతున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేశారు,

## భూ భారతి చట్టంతో భూ సమస్యలన్నీ పరిష్కారం

### హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు చక్కని అవకాశం
### రైతులందరూ అవగాహన పెంచుకోవాలి.. భూ భారతి చట్టం2025 అవగాహన
### జిల్లాకలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి

నారాయణఖేడ్( ప్రజాజ్యోతి)
భూ భారతి చట్టం తో భూ సమస్యలన్నీ పరిష్కరించడం జరుగుతుందని, పేద రైతులకు ఒక వరం లాంటిదని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. నాగల్ గిద్ద మండల న్నారు. భూ భారతి కొత్త ఆర్ ఓఆర్ చట్టంపై జిల్లాలో అవగాహన సదస్సులో నిర్వహించడం జరుగుతుందన్నారు. గత ధరణిలో అనేక లేని వెసులుబాటును నూతన చట్టం భూ భారతిలో పొందుపరిచినట్లు తెలిపారు. ఈ చట్టంలోని చూపించాలని ఉద్దేశంతో భూ భారతి చూపించాలని ఉద్దేశంతో భూ భారతి చట్టం తెచ్చుమని తెలిపారు. ఆధార్ తరహా లో భవిష్యత్తులో భూమికి సంబంధించిన సర్వే చేసి కొలతలు హద్దులు వంటి సమగ్రమైన వివరాలతో విజ్ఞప్తుల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ధరణి పోర్టల్ తొలగించి భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు. మార్పులు చేర్పులకు






కేంద్రం మండల ప్రజా పరిషత్ ఉన్నంత పాఠశాల, మనూరు మండల కేంద్రంలో ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్, సిర్గాపూర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం ఎంతో ప్రతిష్టకంగా తీసుకొచ్చిన భూభారత చట్టం భూమి హక్కుల రికార్డు అవగాహన సదస్సు కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ డి. మాధురి, డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, ఆర్డిఓ అశోక చక్రవర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చింది అంశాలను సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరైనా న్యాయ సాయం అవసరమైతే ఉచిత న్యాయస్థానాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. భూభారతి చట్టంలో భూ సమస్యలన్నీ పరిష్కరించడం జరుగుతుందని మా మార్పులు చేర్పుల అవకాశం లేదని ప్రస్తుతం చట్టంలో రెవెన్యూ అధికారులు అన్ని అనుమతులు ఇవ్వడం వల్ల రైతుల సమస్యల పరిష్కారం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎంతోమంది అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ప్రజల నుంచి వచ్చిన సమాచారాన్ని క్రోడీకరించి భూములకు సంబంధించిన శాశ్వత పరిష్కారం భూ ఆధార్ కార్డు తీసుకొస్తామని వారు అన్నారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ వల్ల నష్టపోయిన లక్షలాదిమంది ప్రజలు మేరకు రైతులు విజ్ఞప్తుల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ధరణి పోర్టల్ తొలగించి భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందన్నారు. మార్పులు చేర్పులు గతంలో అవకాశం లేదని ప్రస్తుతం చట్టంలో రెవెన్యూ అధికారులు అన్ని అనుమతులు ఇవ్వడం వల్ల రైతులకు సమస్యలు పరిష్కారం లభిస్తుందన్నారు. పొరపాట్లకు తావు లేకుండా భూ భారతి చట్టం తీసుకువచ్చాం అన్నారు. పది సంవత్సరాలుగా గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల నష్టపోయిన లక్షలాదిమంది ప్రజలు రైతుల గతంలో అవకాశం లేదని ప్రస్తుత చట్టంలో రెవెన్యూ అధికారులకు అన్ని అనుమతులు ఇవ్వడం వల్ల రైతులకు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. నాగల్ గిద్ద మండలంలోని అనేక గ్రామాలలో గతంలో బిఆర్ఎస్ నాయకులు ఎంతోమంది అమాయకమైన ప్రజల నుంచి వారిని బెదిరించి వారిపై కేసులు పెట్టి మరి భూములను రైతుల నుంచి కబ్జాలకు పాల్పడ్డారని, అలాంటి భూములకు ఈ భూభారతి చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని అలాంటి సమస్యలు ఉన్న ఈ భూభారతి చట్టం ద్వారా సమస్య పరిష్కారానికి ఎంతో సులువుగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లో శివకృష్ణ, విష్ణు సాగర్ ,నజీబ్ ఖాన్, ఏడిఏ నూతన్ కుమార్, ఎంపీడీవో లు మహమ్మద్ హుస్సేన్, మహేశ్వర్, మల్హార్ నాయక్, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో సమ్మర్ క్యాంప్ ప్రారంభం





**పరిగి, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి) :** పరిగి మండలంలోని ప్రాథమిక పాఠశాల మిట్ట కోడూరులో ప్రధానోపాధ్యాయులు ఎండి ఉస్మాన్ అలీ శిక్షణ ఫౌండేషన్ మెంటర్ హనుమంతు, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పాఠశాలలో సమ్మర్ క్యాంపును (సమ్మర్ స్కూల్) ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు స్వచ్ఛందంగా వేసవి సెలవులలో సమ్మర్ క్యాంప్ హాజరై తెలుగు, ఇంగ్లీషు గణితంతో పాటు చిత్రలేఖనం, కళలు, సృతిక కార్యక్రమాలు , ఆటలలో నైపుణ్యాలను నేర్చుకోవడానికి సమ్మర్ క్యాంపు ఉపయోగపడుతుందని తల్లిదండ్రులు తమ తమ పిల్లలను స్వచ్ఛందంగా ఇట్టి క్యాంపుకు పంపించాలని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జహీరా బి జహంగీర్ ఉపాధ్యాయులు ఏ కృష్ణయ్య గ్రామ మహిళా సంఘాల అధ్యక్షురాలు శ్రీమతి అనిత, గ్రామ యువకులు వేమన్న విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గొల్ల చెరువు భూమిని రక్షించండి

**– అక్రమార్కుల చేతిలో గొల్ల చెరువు – బిఆర్ఎస్ పార్టీ వార్డు ఇంచార్జ్ సందీప్ రెడ్డి**



**తాండూర్ ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి :** రోజురోజుకు గొల్ల చెరువు అక్రమార్కుల చేతుల్లోకి వెళుతుందని తాండూర్ పట్టణం 23వ వార్డు బిఆర్ఎస్ పార్టీ వార్డు ఇంచార్జ్ సందీప్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం గొల్ల చెరువును కోట్ల రూపాయల నిధులతో మినీ ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేయడంతో పాటు చెరువు శికం భూమిని కాపాడే విధంగా ప్రత్యేక ప్రణాళిక చేశారన్నారు. వాల్మీకి నగర్ ప్రాంతానికి వచ్చే సర్వే నంబర్ 107 ఇరిగేషన్ పరిధిలో ఉన్న ఇట్టి భూమిని కబ్జా కోరుల నుండి కాపాడాలని డిమాండ్ చేశారు. ఎన్నో సంవత్సరాలనుండి ఇక్కడి మత్స్య కారులు చాపల పెంపకంతో ఉపాధి పొందే వారన్నారు. తాండూర్ పట్టణంలోని 23 వ వార్డ్ వాల్మీకి నగర్ లో సర్వే నంబర్ 107 గొల్ల చెరువు శిఖం భూమి కబ్జాకు గురి కాకుండా గత 15 ఏండ్లుగా మత్స్య కారులు కాపాడుకుంటున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్య కారులకు జీవనోపాధినిచ్చే చెరువు భూములను రియల్టర్లు కబ్జా తీసుకుంటున్న పట్టించుకోరా అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వం దిగిరాకపోతే మత్స్యకారులకి అండగా నిలిచి దీక్ష చేయడానికి కూడా వెనుకాడమని హెచ్చరించారు.

## పుప్పాల మల్లయ్య మొదటి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**కుటుంబ సభ్యులు, ప్రముఖులు స్మృతుల్లోకి**



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి) :** పుప్పాల మల్లయ్య మొదటి వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు కుమా రుడు పుప్పాల ధరణికుమార్. పుప్పాల యాదయ్య పుప్పాల రామచందర్ ఘన నివాళి అర్పించిన సీనియర్ జర్నలిస్టు వాసాల.బాలరాజు రమేష్ మురళి జి .అనిల్ బి.వినోద్.

## ఇసుక టిప్పర్ సీజ్.ఎస్ ఐ.రాజేష్ నాయక్



**ముని పల్లి ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి) :** అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్ సీజ్ చేసి కేసును నమోదు చేసినట్లు ముని పల్లి యస్ ఐ రాజేష్ నాయక్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నార నీ వచ్చిన విశ్వాస నీయ సమాచారము మేరకు 65వ,జాతీయ రహదారి పై గల కం కోల్ టోల్ ప్లాజా వద్ద తనిఖీలు చేపట్టి సీజ్ చేసినట్లు తెలిపారు.టిప్పర్ నంబర్ ట్స్ 12 %తి లి% 0611 ఆ నే వాహనములో ఇస్మాయిల్ ఖాన్ పేట నుండి బీధర్ తరలిస్తున్నట్లు తెలిపారు.కర్నాటకలో ఇసుక ధరలు ఎక్కువ ఉండటంతో ఇలా తరలిస్తున్నట్లు తెలిపారు.తిప్ప ర్ ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు వివరించారు.టిప్పర్ కు ఏ లాంటి కాగితాలు కూడ లేవని చెప్పారు.టిప్పర్ యజ మాని నయీము పటే ల్,డ్రైవర్ యాదుల్ల పాషా,లో పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## భారత్ ఎలక్ట్రానిక్స్‌లో గీతం విద్యార్థులకు ఉద్యోగం

**– ఫిక్స్‌డ్ టర్మ్ ఇంజనీర్‌గా ముగ్గురికి అవకాశం**



Bhattu Saisrija Gayatri Rachana Tripurana Kakkireni Manikanta

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి (ఏప్రిల్ 23) :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన ముగ్గురు విద్యార్థులు భారత ప్రభుత్వ రక్షణ రంగ సంస్థ భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్)లో ఉద్యోగం పొందారు. హైదరాబాద్‌లోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాల జీలో ఈసీఈ విభాగంలో చివరి సంవత్సరం చదువుతున్న భట్టు సాయిశ్రీజ, గాయత్రి రచన త్రిపురాణ, కక్కిరేణి మణికంఠలను ఫిక్స్‌డ్ టర్మ్ ఇంజనీర్స్ (ఈ–I గ్రేడ్)గా ఐదు సంవత్సరాల కాలానికి నియమించారు. బీఈఎల్ నిర్వహించిన రాతపరీక్ష,ఇంటర్వ్యూ లో ఉత్తీర్ణులై ప్రాంగణ నియామకాల ద్వారా ఎంపికయ్యారు. విద్యార్థుల విజయాన్ని గీతం అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, సీజీసీ డైరెక్టర్ డాక్టర్ కె.మమతా రెడ్డి తదితరులు అభినందించారు. ఈ విజయంతో గీతం విద్యా నైపుణ్యాలకు వ్యాపార రంగానికి ఉన్న బలమైన అనుబంధం వెల్లడయిందని పేర్కొన్నారు.

# నిరుపేదలకు వరం... ముఖ్యమంత్రి సహాయ నిధి



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి) :** చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన దాదాపు 60 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన 21.41 లక్షల రూపాయల విలువగల చెక్కులను కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, మహిళా నాయకురాలు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నిరుపేదలకు వరం సీఎం సహాయనిధి ఒక వరమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధిని వినియోగించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు కె. ఎం.గౌరిష్, జగన్, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, రఫీ, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు ఎత్తరి మారయ్య, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్రాజ్, గుమ్మడి మధుసూదన్ రాజు, గుబ్బల లక్ష్మీనారాయణ, అడ్వకేట్ కమలాకర్, సిద్దిక్, కుంట సిద్ధిరాములు, నదీం రాయ్, తెలంగాణ సాయి, ఇబ్రహీం ఖాన్, నవాబ్ భాయ్, కూన వెంకటేష్ గౌడ్, సుధాకర్ గౌడ్, యేసు, ఇస్మాయిల్, చెట్ల వెంకటేష్, బస్వరాజ్, సదానంద్ చారి, మధు, నార్లకంటి బాలయ్య, ఆంజనేయులు, వెంకటేష్, ప్రసాద్, రంజాన్, మహిళా అధ్యక్షురాలు సంధ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచులకు కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ వరం లాంటిది - ఎమ్మెల్యే, కలెక్టర్





**బషీరాబాద్ ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండల కేంద్రంలో గురువారం రోజు నవాంధ్గి రైతు వేదికలో తాసిల్దార్ వెంకటేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, కలెక్టర్ ప్రతిక్ జైన్ చేతుల మీద 51 మంది లబ్ధిదారులకు రూపాయలు 51, 05,916 విలువగల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెప్పులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ నిరుపేద కుటుంబాలకు ఒక వరం లాంటిదని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు పెళ్లికి ఎంతో అవసరం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ వెంకట రామిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మార్కెట్ వైస్ చైర్మన్ చందర్ నాయక్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకటేష్ మహారాజ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహులు గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు,యూత్ ప్రెసిడెంట్ సతీష్ కుమార్, మండల్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శాంతి గోపాల్, మాణిక్ రెడ్డి, నర్సిరెడ్డి, శంకర్ రెడ్డి, రాము నాయక్, పవన్ ఠాకూర్, సాయిగౌడ్, నరేష్ చౌవన్, సిద్దు,ఆర్ ఐ సుధా, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశం, సెక్రెటరీ జయకర్, ఫారెస్ట్, వ్యవసాయ, వివిధ శాఖ అధికారులు, జూనియర్ అసిస్టెంట్ నరసమ్మ, నవీన్, మునీర్, కాలీద్, నరేష్ రాథోడ్, కళ్యాణి లక్ష్మి మహిళా లబ్ధిదారులు, ఎస్ఐ శంకర్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

**ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. జఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో జరగబోయే శుభకార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## అభివృద్ధి, కార్య దక్షతకు ప్రతిరూపం కాంగ్రెస్

**యాలాల్ ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి :** గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కార్య దక్షతతో ముందుకు వెళ్లడం కాంగ్రెస్ నైజం అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం బండమీదిపల్లి గ్రామం నుండి మైలవరం వరకు రోడ్డు విస్తరణ పనులను వారు పిఏసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతి గ్రామానికి సిసి రోడ్డు నిర్మించే విధంగా పక్క ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం అన్నారు. కాంగ్రెస్ హయాంలో ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకు వెళ్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి డైరెక్టర్లు మాజీ సర్పంచులు బిసి సెల్ అధ్యక్షులు అమృతప్ప అగ్గనూర్ మాజీ సర్పంచ్ భీమప్ప జుంటుపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు విజయ్ కుమార్ అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధరణి నీ బంగాళాఖాతంలో కలుపుదాం

- పెద్దోడి కోసం తెచ్చింది ధరణి,
- పేదోడి కోసం వచ్చింది భూ – భారతి
- ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి
- భూభారతి చట్టం–రైతుల చట్టం
- రైతుల అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, ఎమ్మెల్యే





**బషీరాబాద్ ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండల కేంద్రంలోని గురువారం రోజు నవాంధ్గి రైతు వేదికలో బషీరాబాద్ తాసిల్దార్ వై.వెంకటేష్ ఆధ్వర్యం లో "భూ భారతి చట్టం"పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ నాయక్, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ నాయక్ మాట్లాడుతూ భూమి హక్కుల భద్రం సమస్యల సత్వర పరిష్కారం రైతుల మేలుకో సమే భూభారతి చట్టం రైతుల చట్టం అవగాహన కార్య క్రమం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ మ్యుటివేషన్ చేయడానికి ముందు భూముల సర్వే మ్యాప్ తయారు చేసుకోవాలని అన్నారు. ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూభారతి వస్తుందని దాని ద్వారా రైతులకు ఎంతో మేలు అవుతుందనీ మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.భూమి హక్కుల ఏ విధంగా సక్రమించిన మోటివేషన్ చేసే రికార్డులో నమోదు చేస్తారని అన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం ఉంటుందని పేర్కొన్నారు ఈ విధంగా భూభారతి చట్టం పై రైతులకు అవగాహన చేయడం జరిగింది. ఈ సందర్భంలో సొసైటీ చైర్మన్, వైస్ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ, ధరణి వచ్చినా సంవత్సరం నుంచి రైతులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు, చిన్న సమస్య పరిష్కారం కాలేకపోయిందని అన్నారు, బషీరాబాద్ మండలంలో నూతనంగా నిర్మిస్తున్న ఇళ్లకు రోడ్లకు ఎర్రమట్టి కావాలని కలెక్టర్ గారికి తెలపడం జరిగింది, జీవన్గి ఎస్సీల భూముల గురించి 162, 238 సర్వే నంబర్ భూముల పాసు బుక్కులు రాలేవని కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది, ఇట్టి విషయాలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించడం స్పందించారు. ఈ సందర్భంలో కలెక్టర్ ప్రతిక్ జైన్ మాట్లాడుతూ 20 చట్టం ఖాస్తు కాలం తీసేయడం జరిగిందని పట్టాదారుడు కాస్తుదారుడు ఉన్నందువలన సమస్య ఏర్పడుతుందని కొత్త చట్టం ద్వారా రైతుకు తప్పకుండా పాస్బుక్ ఉండాలి ఈ చట్టంలో తాసిల్దార్ తప్పు జరిగితే ఒక మామూలు రైతు సివిల్ కోర్టుకు వెళ్లలేకపోయేది ఇప్పుడు కలెక్టర్ సబ్ కలెక్టర్ ఎమ్మార్వో ఈ అవకాశం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఏవైనా భూమికి సంబంధించిన సమస్యలు ఉంటే ఇక్కడనే పరిష్కరించు కోవచ్చు 80 శాతం అని సూచించారు. ప్రభుత్వం భూ చట్టం తీసుకురావడం జరిగింది కానీ ఇది ఈ చట్టం అమలు చేయాలంటే చాలా కష్టం పడవలసి వస్తుందని పేర్కొన్నారు. జీవన్గి సంబంధిం చిన 162, 238 సర్వే నెంబర్ల అటువంటి ఇంకా ఎన్నో ఉన్నాయి వాటిని కూడా ఈ చట్టం ద్వారా పరిష్కరించ వచ్చు అన్నారు, వికారాబాద్ జిల్లా కలెక్టర్గా వచ్చి పది నెలలు అవు తుంది అంతకుముందు 14000 వేలఅప్లికేషన్లు పెం డింగ్లో ఉండేవి వాటిని 9000 అప్లికేషన్ పరిష్కరించ డం జరిగింది ఇంకా 5000 అప్లికేషన్లు మిగిలి ఉన్నాయి. వాటిని కూడా భూ చట్టం ద్వారా సానుకూలంగా అన్ని పరిష్కరిస్తామని ఎటువంటి సమస్య లేకుండా ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేటట్లు చేస్తానని సూచించారు. భూ సమస్య లేకుండా రెవెన్యూ యంత్రాంగం మీ వెంటనే ఉంటుందని మీకు ఏం సమస్యలు ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ ఉంటుంది ఒక చిట్టాలాగా తీసుకుంటాం మీరు కూడా మాకు సహకరించాలి బషీరాబాద్ కానీ డివిజన్ జిల్లా గానీ భూ సమస్య లేకుండా ప్రతి ఒక్కరికి పాసుబుక్కు వచ్చేటట్లు మా సాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధరణిని బంగాళాఖాతంలో కలుపుదాం అని అన్నాం కలిపేసామని అన్నారు ధరణి కేవలం నలుగురి కోసమే చేశారు. తెలంగాణ రైతు బిడ్డలందరు ధరణితో బాధపడ్డరు. ఎలక్షన్స్‌లో చెప్పిన మాట ప్రకారం ధరణి తీసేసి, కమిటీ వేసి, మేధావులతో చర్చించి రైతు మేలు కోసం తెచ్చిందే భూ – భారతి. భూ సమస్యల పరిష్కరించేందుకు గ్రామాలకు అధికారులు వస్తారు. గ్రామాలలో రెవెన్యూ అధికారులు ఉంటే భూ సమస్యలు రాకుండా ఉంటాయి.ఈ చట్టం వల్ల ఏదైనా సమస్యలు ఎదురైతే నేరుగా అధికారులకు చెప్పవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, మార్కెట్ చైర్మన్ మాధవ , సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరసింహులు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకటేష్ మహారాజ్, శంకర్ రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ సతీష్ కుమార్, రాము నాయక్, పవన్ ఠాకూర్, సిద్దు, సాయిలు గౌడ్, సెక్రెటరీ జయకర్, మునీర్ ఆర్ఐసుదా, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశం, మాణిక్ రెడ్డి, నర్సిరెడ్డి, శంకర్ రెడ్డి రాము నాయక్, రెవెన్యూ సిబ్బంది, వ్యవసాయశాఖ, ఫారెస్ట్ శాఖ, ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో రైతు కష్టాలు దూరం

**– నాలుగు గోడల మధ్య తెచ్చిన ధరణి వ్యవస్థను బంగాళాఖాతంలో కలిపాం**

**– భూ భారతి చట్టం రైతులకు చట్టం – తాండూర్ ఎమ్మెల్యే బీఎంఆర్ – జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**






**తాండూర్ ఏప్రిల్ 24 ప్రజాజ్యోతి :** భూ భారతి కొత్త రెవిన్యూ చట్టంతో రైతుల కష్టాలు ఇక దూరం అవుతాయని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గుర్తు చేశారు. గురువారం రోజు తాండూర్ మండలం అంతారం రైతు వేదిక భవనంలో భూ భారతి చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి వ్యవస్థతో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా చిన్న భిన్నమైందని గుర్తు చేశారు. రైతుల భూ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఎంతోమంది అధికారులు సైతం ఇబ్బందులకు గురికా తప్ప లేదని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఇబ్బందిలకు గురి చేస్తున్న ధరణి వ్యవస్థను బంగాళాఖాతంలో కలుపుతామని చెప్పిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోని 18 రాష్ట్రాల రెవెన్యూ చట్టాలను పరిశీలించేందుకు ప్రత్యేక బృందాలతో ప్రణాళిక బద్ధంగా తెచ్చిన చట్టమే భూభారతి చట్టం అన్నారు. మరిప్పుడు కూడా రైతులకు కష్టాలు తెలియని విధంగా రూపకల్పన చేసిన చట్టమే భూభారతి చట్టమన్నారు. అందుకే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పుట్టిన రోజు కానుకగా ఈ చట్టాన్ని రూపాంతరం చేశామన్నారు. రైతులకు మేలు చేసే విధంగా భూభారతి చట్టాన్ని తీసుకుని కాకుండా రెవెన్యూ వ్యవస్థను ప్రక్షలను చేసి ప్రజలకు మరింతగా అందుబాటులోకి తీసుకురానున్న మన్నారు. స్థానిక తాహశీల్దార్ వద్దనే భూ సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నారు. ధరణి వ్యవస్థ కేవలం నలుగురి కోసమే చేశారన్నారు. తెలంగాణ రైతు బిడ్డలందరు కూడ ధరణితో బాధపడ్డరని చెప్పారు.ఎన్నికలలో చెప్పిన మాట ప్రకారం ధరణి వ్యవస్థను రద్దు చేసి మేధావులతో చర్చించి రైతు మేలు కోసం తెచ్చిందే భూ భారతి చట్టం అన్నారు. భూ సమస్యలను పరిష్కరించేందుకు త్వరలోనే గ్రామాలకు అధికారులు వస్తారన్నారు. గ్రామాలలో రెవెన్యూ అధికారులు ఉంటే భూ సమస్యలు రాకుండా ఉంటాయ న్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి చట్టంతో రైతుల సమస్యలు తక్షణమే పరిష్కరించే విధంగా రూపకల్పన చేశారన్నారు. ఇకనుండి రైతులెవ్వరు కూడా కార్యా లయం చుట్టూ తిరగకుండానే ఒక దరఖాస్తుతో రెవెన్యూ వ్యవస్థ గ్రామస్థాయిలోకి వస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డిసిసిబి వైస్ చైర్మన్ రవీం దర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగప్ప, పలువురు ప్రజా ప్రతినిధులు రైతులు మహిళలు పాల్గొన్నారు.

## కోర్వి చెడ్ గని గ్రామంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి

**బషీరాబాద్ ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండలంలో కొర్విచెడ్ గని గ్రామంలో శ్రీ వెంకటేశ్వర దేవాలయం దగ్గర బషీరాబాద్ మండల్ వర్కింగ్ ప్రెసి డెంట్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి చేతుల మీద రిబ్బెన కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవికాలం ఉష్ణోగ్రత ఈ సంవత్సరం ఎక్కువగా ఉంది కాబట్టి రోడ్డు పక్కన వెళ్లే వారికి చలివేంద్రాన్ని యువ నాయకుడు మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చలివేంద్రం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని పేర్కొన్నారు. ఇలాంటి సామాజిక కార్యక్రమాలు ఏర్పాటు చేసిన సందర్భంగా లక్ష్మణరావును అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మార్కెట్ వైస్ చైర్మన్ చందర్ నాయక్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, శంకర్ రెడ్డి, రాము నాయక్ ,గ్రామస్తులుగురు స్వామి రాములు, ఎల్లప్ప, వీరన్న, గురువప్ప, శంకర్, గ్రామ యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మామిడి వ్యాపారుల మోసాలను అరికట్టాలి

## కొరవడిన మార్కెట్ అధికారుల పర్యవేక్షణ
## ట్రేడింగ్ నిబంధనలు పాటించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు
## వేలంద్వారా మాత్రమే మామిడిని కొనుగోలు చేయాలి :మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల టౌన్,ఏప్రిల్24, (ప్రజాజ్యోతి): జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో గురువారం మాజీ మంత్రి వర్యులు విలేకరుల సమావేశం. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో వరి సాగుతో పాటు మామిడి, ఉద్యాన వన పంటలు పెద్ద ఎత్తున సాగు చేస్తున్నారు.మామిడి విక్రయాల కోసం 2008-09 లో చల్ గల్ లోని 25 ఎకరాలు మామిడి మార్కెట్ కోసం కేటాయించినం.మామిడి మార్కెట్ తో ట్రేడర్లతో పాటు రైతులకు, కూలీలకు ఉపాధి కల్పించేవిధంగా మార్కెట్ ఏర్పాటు చేసినం.మామిడి రైతులు దిగుబడి తగ్గడంతో పాటు ట్రేడర్లు ట్రేడింగ్ నిబంధనలు పాటించకపోవడంతో రైతులు తీవ్రం గా ఇబ్బందులు పడుతున్నారు.మామిడిలో నాణ్యత లోపిస్తుంది అని 5 శాతం సూట్ తీస్తున్నారు. సూట్ తీసిన తర్వాత నాణ్యత నెపం తో మళ్ళీ గ్రేడింగ్ చేయడంతో రైతులు నష్టపోతున్నారు. వేలం పద్ధతి తో మార్కెటింగ్ శాఖ పర్యవేక్షణలో వేలం వేయకపోవడంతో వేలం నామ మాత్రమే అయింది. మార్కెట్ అధికారుల పర్యవేక్షణ కొరవడింది.అధికారికంగా కమిషన్ 4 శాతం.. అని పేర్కొంటూ, 10 శాతం దాకా విధిస్తున్నారు. మార్కెటింగ్ శాఖ లోపంతో రైతులు దోపిడికి గురి అవుతున్నారు.కేవలం ట్రేడర్లు వేలంలో పాల్గొంటే అది వేలమే కాదు.మార్కెటింగ్ శాఖ అధికారి పర్యవేక్షణలో జరిగితేనే వేలం.మామిడి మార్కెట్లో జరిగే అవకతవకలకు మార్కెటింగ్ అధికారులదే బాధ్యత.మామిడి మార్కెట్ లక్ష్యం నీరుగారకుండా రైతులకు అండగా నిలవాలి.మార్కెట్ లోని కూలీలకు మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్య త మార్కెటింగ్ శాఖా తీసుకోవాలి.మామిడి మార్కెట్ లోని కులీలకు వసతులు కల్పించడంలో కార్మిక శాఖ కూడా చొరవ తీసుకోవాలి. వ్యవసాయ మార్కెట్ లో వెవింగ్ బ్రిడ్జి ఉన్నప్పటికీ మామిడి రైతులు బయటకు వెళ్లాల్సి రావడం తో రైతుల పై భారం పడుతోంది.వేలంలో ట్రేడర్లు అందరూ పాల్గొనాలి.వేలం ద్వారా మాత్రమే మామిడి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.నాగపూర్ మార్కెట్ లో మామిడి కాయల ధర మార్కెట్ లో బోర్డు ఏర్పాటు చేయాలి.గతంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎటువంటి మార్పు లేకపోవడం తో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళాను.ఇప్పటికే రైతులు ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోతున్నారు.పంటలకు మద్దతు ధర కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది.ఉద్యాన వన పంటలకు మద్దతు ధర లేకపోవడం తో రైతులు దోపిడికి గురికాకుండా అండగా నిలవాలి.మార్కెటింగ్ పర్యవేక్షణలో కొనసాగాల్సిన ట్రేడింగ్ ట్రేడర్ ఆద్వర్యంలో జరుగుతోంది. మార్కెటింగ్ శాఖ ఆదాయం నష్టపోవడంతో పాటు, రైతులు పదింతలు నష్టపోతున్నారు.జిల్లా అధికారులు తరచూ మామిడి మార్కెట్ ను సందర్శించాలి. మార్కెటింగ్ శాఖలో నిబంధనలు పాటించేలా రెవెన్యూ అధికారినీ నియమించాలనీ, బాధ్యుల పై చర్యలు చేపట్టాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, స్వయంగా పరిశీలించి,చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని జీవన్ రెడ్డి తెలిపారు.



## స్వామి వారిని దర్శించుకున్న జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి

ధర్మపురి (ఏప్రిల్24)ప్రజా జ్యోతి : గురువారం రోజు జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి దేవస్థానమునకు జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి శ్రీ లక్ష్మి నరసింహా స్వామి వారిని





దర్శించుకున్నారు.వీరికి దేవస్థానం పక్షాన మేల తాళాలతో స్వాగతం పలికిన పిదప దేవస్థానం వేద పండితులు అర్చకులు ఆశీర్వచనం ఇచ్చినారు.తదుపరి స్వామి వారి శేష వస్త్రం, ప్రసాదం చిత్రపటంను దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ జక్కు రవీందర్ అందజేసి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్య నిర్వహణ అధికారి సంకటాల శ్రీనివాస్, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ జక్కు రవీందర్, దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు బొల్లారం పోచయ్య,కొమురవెల్లి పవన్ కుమార్, మందుల మల్లేష్,రాపర్తి సాయికిరణ్ దేవస్థానం సూపరిడెంట్ కిరణ్,దేవస్థానం వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ, ముఖ్య అర్చకులు చిలకముక్కు రమణయ్య, దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ అల్వాల శ్రీనివాస్, అర్చకులు నంభి నరసింహమూర్తి,సిబ్బంది అర్చకులు పాల్గొన్నారు.

## భారతదేశం వైపు కన్నెత్తి చూడటానికే వెన్నులో వణుకు పుట్టేలా చర్యలు ఉండాలి

### -విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి (ఏప్రిల్ 24)ప్రజా జ్యోతి : జమ్ము కాశ్మీర్ లోని అనంత్ నాగ్ జిల్లాలోని పహాల్గం లోని బైసారన్ లోయలో పాకిస్థాన్ ఉగ్రవాద ప్రేరేపిత సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ అనే ఉగ్రవాద ముష్కరులు జరిపిన దాడిలో 28మంది మృతి చెందగా,20 మంది తీవ్రంగా గాయపడగా అట్టి సంఘటనకు నిరసనగా



జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని స్థానిక నంది విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప కార్యక్రమంలో ప్రభుత్వ విప్-ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్ లోని అనంత్ నాగ్ జిల్లాలోని పహాల్గం లోని బైసారన్ లోయలో పాకిస్థాన్ ఉగ్రవాద ముష్కరులు జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని,ఇలాంటి ఘటనలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని,భారతదేశం వైపు కన్నెత్తి చూడటానికే బయపడే విదంగా అట్టి చర్యలు ఉండాలని,చనిపోయిన మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని,ఇట్టి చర్యకు రాజకీయాలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వనికి మేము అన్ని విధాలుగా అండగా ఉంటామని,పాకిస్థాన్ పైన కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కొన్ని చర్యలను విధించిన ఆంక్షలను మేము హర్షిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల విధులు బహిష్కరణ

ధర్మపురి (ఏప్రిల్ 24)ప్రజా జ్యోతి : జమ్మూ కాశ్మీర్లోని పహల్గామ్ గ్రామంలో మన భారతీయ పౌరుల పైన అమానుషంగా దాడి చేసి అనేకమంది మరణాలకి కారణమైన ముష్కరుల దుశ్చర్యలను ఖండిస్తూ జగిత్యాల జిల్లా ధర్మపురి కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు సంఘీభావం తెలియజేస్తు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు విధులను రెండు రోజులు పాటు బహిష్కరించాలని న్యాయవాదుల కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చనిపోయిన వారి ఆత్మలకు శాంతిచేకురాలని,రెండు నిమిషాల పాటు మౌనం పాటించడమైనది.అధ్యక్షులు అలుక వినోద్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ముష్కరుల దుశ్చర్యలను తీవ్రంగా ఖండించారు.ఈ నిరసన కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మామిడాల శ్రీకాంత్ కుమార్,ఉపాధ్యక్షులు బందెల రమేష్, సీనియర్ న్యాయవాదులు రౌతు రాజేష్,అప్పల నిరంజన్, ఏ జి పి ఇమ్మడి శ్రీనివాస్, కీర్తి ఇతర న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా రాజ్ కుమార్

చొప్పదండి, ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి): చొప్పదండి మండలం కొలిమికుంట గ్రామానికి చెందిన ఎగోల్లపు రాజకుమార్ గౌడ్ ను చొప్పదండి మండల బి సి సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా గా నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర బి సి సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బి సి సంక్షేమం కోసం కృషి చేయాలని సూచించారు. తనను నియమించిన బి సి సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్, జాతీయ అధ్యక్షులు జజుల శ్రీనివాస్ గౌడ్, ఉమ్మడి జిల్లా బి సి సంఘం అధ్యక్షులు ఎన్నం ప్రకాష్ లకు కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో విద్యను అభ్యసించి విజయ కేతనం ఎగుర వేసిన విద్యార్థులు

### లక్షలు పోసి ప్రైవేట్ కళాశాలలో చదవకుండా ప్రభుత్వ కళాశాలలో చదివి ర్యాంకులు పొందిన విద్యార్థులు
### అభినందించిన పదవ తరగతి వరకు చదువు చెప్పిన గురువులు

జగిత్యాలటౌన్, ఏప్రిల్24, ప్రజాజ్యోతి: ఏప్రిల్ 22 మంగళవారం రోజున ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో జగిత్యాల జిల్లా మండలం లోని తాటిపల్లి గ్రామం విద్యార్థుల విజయకేతనం ఎగుర వేశారు వివర్లోకి వెళ్లితే జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి పూర్తి చేసుకుని ఇంటర్మీడియట్ అడ్మిషన్ కొరకు పలు రకాల పోటీ పరీక్షల్లో మంచి ర్యాంకులు సాధించి ఈ మంగళవారం నాడు ప్రకటించిన ఫలితాలలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు . జగిత్యాలకు అతి దగ్గరలో ఉన్న లక్ష్మీపూర్ గ్రామంలో ఉన్నటువంటి మహాత్మా జ్యోతిబా పూలే కళాశాలలో సీటు సాధించి ఇంటర్మీడియట్ ఎంపీసీ సెకండ్ ఇయర్ పూర్తి చేసిన పొడేటి హంసిక 778 మార్కులతో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించింది. అదేవిధంగా ఇదే కాలేజీలో ఇంటర్మీడియట్ ఎంపీసీ మొదటి సంవత్సరం లో మంచి మార్కులు సాధించిన విద్యార్థినిలు నీరటి అక్షిత 435 మార్కులు, డి. గగన 425 మార్కులు, టక్కూరి శ్రీ దీక్షిత 415 మార్కులు, లంక దాసరి అమూల్య 390 మార్కులు సాధించారు. అదేవిధంగా మల్యాల మండలం తాటిపల్లి రెసిడెన్షియల్ కళాశాలలో ఇంటర్మీడియట్ బైపిసి రెండవ సంవత్సరం పూర్తి చేసుకొని పారకొండ అక్షయ 936 మార్కులు సాధించింది. అదేవిధంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని నేరెళ్ల లో గల రెసిడెన్షియల్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో బైపిసి చదివి ఆకుల సుజాత 427 మార్కులు సాధించింది. అదేవిధంగా మోడల్ కాలేజ్ కండ్లపల్లి లో ఇంటర్మీడియట్ సిఇసి మొదటి సంవత్సరం చదివి బాదినేని శరత్ మంచి మార్కులతో ఉత్తీర్ణత చెందాడు. ఈ విధంగా ప్రైవేట్ కళాశాలలో లక్షలు లక్షలు పోసి చదవకుండా, ప్రభుత్వ కళాశాలలో ప్రవేశ పోటీ పరీక్షల్లో మంచి ర్యాంక్ సాధించి, ప్రభుత్వ కళాశాలలో సీటు సాధించి , ఎలాంటి ఒత్తిడి లేకుండా, ఆరోగ్యకరమైన వాతావరణంలో, రుచికరమైన భోజనం చేస్తూ, నిష్ణాతులైన అధ్యాపకుల సమక్షంలో, చక్కని నడవడికతో, పట్టుదలతో చదివి మంచి మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు మరియు వారికి పదవ తరగతి వరకు చదువు నేర్పిన ఉపాధ్యాయులు ఎంతగానో మెచ్చుకున్నారు. వారి భవిష్యత్తు బాగుండాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆ భగవంతుని మనసారా కోరుకున్నారు. అందుకే పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయడానికి సహకరించాలని తాటి పెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు కూరగాయల చంద్రశేఖర్ కోరారు.

## ఇంటర్ ఫలితాలలో ఎస్వీజేసీ ప్రభంజనం

కరీంనగర్ బ్యూరో,ఏప్రిల్ 24, (ప్రజాజ్యోతి) ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో మా కరీంనగర్ ఎస్ వి జె సి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభకనబరిచారు. ఇంటర్మీడియట్ ఎం పీ సీ ప్రథమ సంవత్సరం లో సిహెచ్ రాజశేఖర్ రెడ్డి 468, బి వెన్నెల 466, బి శ్రీనిత్య 466, బి హరిణి 465, ఎన్ అరుణ్ తేజ 464, కె సహస్ర 463, తమన్నా 463, జె సునీల్ 462, పీ సంజన 462, ఎ హర్షవర్ధన్ 462,




బైపీసీ విభాగంలో పీ సహస్ర 437, డి శివకుమార్ 437, డి శ్రీనిధి యాదవ్ 435, ఎం స్పందన 434, అనికేత్ మిశ్రా 434, శ్రీవల్లి 432, బి రుచిత 431, నిహారిక 430 మార్కులు సాధించారని కరెస్పాండ్ ఉట్కూరి మహిపాల్ రెడ్డి తెలిపారు. అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరం బై పి సి విభాగంలో ఈ దిలీప్ 994, జె పద్మారాణి 992, స్పూర్తి 992, కె రోహిణి 989, ఈ హర్షిత 988, ఎం పీ సి విభాగంలో పీ లిఖిత 992, మీ స్పూర్తి 992, ఎస్ రిషిక 991, టి లిఖిత్ గౌడ్ 989, మేఘన 988, కె కార్తీక్ 988, ఎస్ లావణ్య 987, ఎం త్రిణిజ 987, ఎస్ రక్షిత 987 మార్కులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కాంతాల రాంరెడ్డి, మేడ వెంకట వరప్రసాద్, డైరెక్టర్లు సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖనిలో విధులు బహిష్కరించిన న్యాయవాదులు

గోదావరిఖని , ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి): కాశ్మీర్ లోని పహల్గాం లోయలో ఉగ్రమూకల ఊచకోతను గోదావరిఖని బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది.నిరసనగా గురువారం 3మున్సిఫ్ కోర్ట్ లతో పాటు,సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్,అదనపు జిల్లా న్యాయస్థానంలో న్యాయ వాదులు విధులు బహిష్కరించారు.అనంతరం మున్సిఫ్ కోర్ట్ కాంప్లెక్స్ నుంచి స్థానిక ప్రధాన చౌరస్తా వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్ లోయ,దేశం లో అశాంతిని నెలకొల్పేందుకు కొన్ని దుష్ట శక్తుల పన్నాగాలను దేశ ప్రజలంతా తిప్పికొట్టాలన్నారు.ఉగ్రవాద దాడుల్లో మృతిచెందిన 27 మంది అమరుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్,ప్రధాన కార్యదర్శి సిరిగ సంజయ్ కుమార్,నాయకులు ఎండి.ఉమర్,ముచ్చకుర్తి కుమార్,ఎరుకల ప్రదీప్ కుమార్,రాగం శ్రీధర్,పులిపాక రాజ్ కుమార్,సబా తబస్సుం,పంగ శంకర్,న్యాయవాదులు జాగిరి రాజయ్య,గౌర్రె రమేష్,మేడ చక్రపాణి,చందాల శైలజ,అరె మధు,కొసన



శ్రీనివాసరావు,రంగు శ్రీనివాస్,శీతకారి చంద్రశేఖర్,రామటెంకి శ్రీనివాస్,జూపాక వెంకటేశ్వర్లు,చెలికల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పహల్గాం ఉగ్రదాడి పిరికి చర్య

### - జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి

రామగిరి, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి) : జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాం ప్రాంతంలో ఇటీవల పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓడేటి చంద్రశేఖర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ దాడిని ఆయన "పిరికి పందుల చర్య"గా అభివర్ణించారు. ఇది కేవలం ఉగ్రవాద దాడి మాత్రమే కాదు, భారతదేశ ప్రజల ఐక్యతను ఛిద్రం చేయాలన్న దుష్టప్రయత్నమని, ఒకే మతాన్ని లక్ష్యంగా చేసుకొని ఇలాంటి దాడులు చేయడం ఎంతో విచారకరమని ఒక పత్రిక ప్రకటన ద్వార పేర్కొన్నారు. ఒక సమగ్ర కుటుంబంలా కూడి ఉన్న భారతదేశ ప్రజల మధ్య విభజనలు కలిగించాలనే ఈ ప్రయత్నాలు ఎప్పటికీ విజయవంతం కావు," అని చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు దేశ ప్రజల్లో భయం, ఆందోళన కలిగిస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదంపై గట్టి వైఖరి అవలంబించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. "భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరుగకుండా ప్రధాని నరేంద్ర మోదీ ఈ దాడికి తగిన బుద్ధి చెప్పే విధంగా చర్యలు తీసుకోవాలి," అని ఆకాంక్షించారు. "ఉగ్రవాదులు భయం పుట్టించేలా భారత్ స్పందించాలనీ, మరెప్పుడూ భారత్ పై దాడి చేయాలన్న ఆలోచన కూడా వారి కలల్లోకి రాకుండా గట్టి జవాబు ఇచ్చినప్పుడే మృతుల ఆత్మలకు శాంతి కలుగుతుంది, వారి కుటుంబాలకు ఓదార్పు లభిస్తుంది," అని ఆయన పేర్కొన్నారు.



## మేడే స్పూర్తితో 4లేబర్ కోడ్ లు రద్దుకు పోరాటం చేయాలి

### ఐఎఫ్టీయు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు నరేష్

గోదావరిఖని , ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి): కార్మిక వర్గానికి వ్యతిరేకంగా ఉన్న 4కోడ్ లను రద్దు చేయాలని కోసం పోరాటం చేయాలని ఐఎఫ్టీయు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు



ఈ.నరేష్ పిలుపునిచ్చారు.గురువారంఆర్జీ1 డివిజన్ ఉదయ నగర్ సివిక్ విభాగంలో క్రియేటివ్ కార్యకర్తల ముఖ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఐఎఫ్టీయు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఈ. నరేష్ మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను అమలు చేసి దేశంలో ఉన్న 50 కోట్ల మంది కార్మికుల సమస్యలను పరిష్కరించవలసిన బాధ్యతను మోడీ ప్రభుత్వం విస్మరించడం శోచనీయమని విచారం వ్యక్తం చేశారు.మోడీ ప్రభుత్వం కార్పోరేట్ అధిపతులు అంబానీ,ఆదానీ లకు ప్రజా సంపదను కట్టబెట్టెందుకే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్మిక వర్గానికి మరణశాసనం రాస్తుందని మండిపడ్డారు. రైతన్నను,వ్యవసాయ రంగాన్ని బలిపీఠం ఎక్కిస్తున్న కేంద్రం విధానాలను నిరసించాలని ఆయన పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతు వ్యతిరేక విధానాలను,అన్యాయాన్ని ప్రశ్నిస్తే కార్మికులను నిర్బంధిస్తుందని విమర్శించారు.కేంద్ర సర్కార్ ఫాసిస్ట్ పాలన కొనసాగిస్తూ ఎమర్జెన్సీని మరిపిస్తోందన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి వేయడం ఆపాలని,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం వెంటనే అమలు చేయాలని,8గంటల పని విధానాన్ని కొనసాగించాలని,దేశంలోని కార్మికులందరికీ పీఎఫ్,ఈఎస్ఐ చట్టాలను అమలు చేయాలని,స్వేచ్ఛ భారత్ లో అగ్ర భాగాన ఉన్న గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధి కేటాయించి,ఉద్యోగాలను,సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను పర్మనెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.చికాగో అమరవీరుల అమరత్వం స్పూర్తితో మేడే సభలు నిర్వహించి,కార్మిక ఉద్యమానికి సమర శంఖం పూరించాలని నరేష్ పిలుపునిచ్చారు. అనంతరం 139వ మే డే పోస్టర్లను విడుదల చేశారు.ఈ పోస్టర్ ఆవిష్కరణలో నాయకులు ఐ.రాజేశం,ఎడ్ల రవికుమార్,దీక్ష కుమారి,రాజేశ్వరి,సాయి,హరి, జే లక్ష్మి,మమత,దుర్గ,సంపత్ పోసమ్మ శేఖర్ పాల్గొన్నారు.

## ఉగ్ర వాదుల దుర్మార్గ చర్యకు నిరసనగా కొవ్వొత్తులతో ర్యాలీ

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 23 పాకిస్తాన్ ఉగ్రవాదులు చేస్తున్న దుర్మార్గపు పనులకు నిరసనగా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో బుధవారం రోజున కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి మృతులకు ఆత్మశాంతి చేకూర్చాలని అన్నారు పాకిస్తాన్ ఉగ్రవాద దాడులను ముక్తకంఠంతో ఖండించాలని సూచించారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు మీర్జంపేటమాజీ ఎంపిటిసి గూడెపు జనార్దన్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ షకీనాపల్లి శంకరాచారి బిజెపి నాయకులు ఎండి రఫిక్ చ ల చంద్రమౌళి ముల్కోజ్ వెంకటేశ్వర్లు కాల్వ రాధాకృష్ణారెడ్డి చిలుముల కుమార్ తనుగుల శ్రీనివాస్ నరేందర్ సింగ్ మర్రి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు



## అంత్యక్రియలకు రామకృష్ణ సేవా సమితి ఆర్థిక సాయం

చొప్పదండి ,ఏప్రిల్ 24 ( ప్రజా జ్యోతి): చొప్పదండి మున్సిపాలిటీలోని రజకవాడలో నివాసం వుంటున్న చీకటి వెంకటి అనే ఒంటరి వృద్ధుడు గురువారం అనారోగ్యంతో మృతి చెందారు.సమీప బంధువులు అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం కొరకు చొప్పదండి రామకృష్ణ సేవాసమితి ని సంప్రదించారు. సమితి సభ్యుడు తాళ్లపెల్లి గంగన్న(108 అంబులెన్స్ ) స్పందించి మృతుని కుటుంబసభ్యులకు అంత్యక్రియల నిమిత్తం రు. 5000 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెరుమాళ్ళ గంగయ్య గౌడ్, నిజానపురం చందు, రజక సంఘం సభ్యులు నిజానపురం శంకర్, రామకృష్ణ సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.



# కాశ్మీర్ నరమేధంపై ఖమ్మంలో గర్జించిన ఐఎంఏ

## సర్దార్ పటేల్ స్టేడియం నుండి డా.బీఆర్ అంబేద్కర్ సెంటర్ వరకూ కొవ్వొత్తుల ర్యాలీ

## భారీగా తరలివచ్చిన ఖమ్మం ప్రయివేటు వైద్యులు

## శాంతియుతంగా ర్యాలీ, కాశ్మీర్ మృతులకు నివాళులు

ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:
స్థానిక భూ లోకంలో స్వర్గాన్ని తలపించే కాశ్మీర్‌లో నరమేధానికి పాల్పడి.. పచ్చని భూమిపై నెత్తుటి సంతకం చేసి యావత్ దేశాన్ని ఆందోళనకు గురిచేసి.. 28 మంది పర్యాటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాద మూకల దుశ్చర్యను ఖండిస్తూ బుధవారం రాత్రి ఖమ్మంలో ఐఎంఏ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించింది. పర్యాటక ప్రాంతంగా దేశ విదేశాలనుండి పర్యాటకులు తరలివచ్చి ఆనందంగా గడిపే కాశ్మీర్‌లో ఉగ్రవాదులు నరమేధానికి పాల్పడి పచ్చని కాశ్మీర్‌ను నెత్తుటితో తడిపారని జమ్ము కశ్మీరులోని పహల్గాంలో మంగళవారం పర్యాటకులపై కాల్పులు జరిపి నరమేధానికి పాల్పడిన ఉగ్రవాదుల దుశ్చర్యను ఖండిస్తూ ఖమ్మం లోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ఖమ్మంలో గర్జించింది. మానవ హననానికి పాల్పడిన దుర్మార్గులను అంతం చేయాలంటూ మృతిచెందిన విదేశీ, భారతదేశ పర్యాటలకులకు నివాళులు అర్పిస్తూ ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియం నుండి డా.బీఆర్ అంబేద్కర్(జడ్పీ) సెంటర్ వరకూ కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ చేపట్టారు. ఐఎంఏ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.కే.జగదీష్ బాబు, ఐఎంఏ బాధ్యులు, సీనియర్ వైద్యులు డా.యలమంచిలి రవింద్రనాథ్, డా.కూరపాటి ప్రదీప్‌కుమార్, డా.గోంగూర వెంకటేశ్వర్లు, డా.సతీష్‌బాబు, డా.కుసుమరాజు




రవికుమార్, డా.వై. ప్రసాద్, డా.సునీల్‌కుమార్ జంగాల, డా.రెహానాబేగం, డా.కేవీ కృష్ణారావు, డా.బాబూ రత్నాకర్, తదితరుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వైద్యులు శాంతి ర్యాలీకి తరలి వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...భారతదేశంలో పాకిస్తాన్ ఉగ్రవాదులు ఇలాంటి నరమేధానికి పాల్పడటం హేయమైన చర్య అని ఖండిరచారు. మొత్తం 28 మందిని పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను వెంటాడి, వేటాడి అంతం చేయాల్సిందేనని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పర్యాటక ప్రాంతంగా దేశ విదేశాలనుండి పర్యాటకులు తరలివచ్చి ఆనందంగా గడిపే కాశ్మీర్‌లో ఉగ్రవాదులు నరమేధానికి పాల్పడి పచ్చని కాశ్మీర్‌ను నెత్తుటితో తడిపారని ఇది అత్యంత విషాధకమరి ఖమ్మం వైద్యులు పెద్దఎత్తున నిరసన వ్యక్తం చేశారు. తొలుత సర్దార్ పటేల్ స్టేడియం నుండి కొవ్వొత్తులతో ర్యాలీగా బయలు దేరి డా.బీఆర్ అంబేద్కర్ సెంటర్‌కు చేరుకున్నారు. అక్కడ జై హింద్ నినాదాలు చేస్తూ కాశ్మీర్ మృతులకు నివాళులు అర్పించారు. ఇలాంటి దుర్మార్గపు ఘటనకు పాల్పడుతున్న పాకిస్తాన్ ఉగ్రవాద మూకలను కూకటి వేళ్లతో పెకిలించి వేయాలని ఐఎంఏ ప్రతినిధులుగా ఉన్న వైద్యులు నినాదాలు చేశారు. ప్రశాంతతకు మారుపేరు, భూ లోకంలో స్వర్గంలా ఉండే కాశ్మీర్‌పై పర్యాటకులకు భయం కలిగేలా ఏకే 47 గన్‌లతో దాడులకు దిగడమే కాకుండా విచక్షణా రహితంగా కాల్పులు జరిపి అన్యాయంగా 28మందిని మృత్యువు ఒడిలోకి చేర్చారని మండి పడ్డారు. ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పెకిలించి వేయాలని ఖమ్మం ప్రయివేటు వైద్యులు పెద్ద ఎత్తున డిమాండ్ చేశారు. ఇలాంటి కవ్వింపు చర్యలతో భారతదేశంలోని సమగ్రత, సమైక్యతను దెబ్బతీయలేరని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రయివేటు వైద్యులు డా.సుదీంద్ర రెడ్డి, డా.జంగాల స్వాతి, డా.సిద్ధికి, డా.ప్రియాంక, హాస్పిటల్స్ సిబ్బంది, వివిధ ప్రయివేటు హాస్పిటల్ల యాజమాన్యాలు, సహాయకులు, టెక్నికల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నాయుడు కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ మట్టా

సత్తుపల్లి ఏప్రిల్24(ప్రజా జ్యోతి):
మండల పరిధిలోని కిష్టాపురం గ్రామానికి చెందిన నాయుడు నరసింహా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం ఆయన దశదినకర్మ కావటంతో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ వారి స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం,సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో పొన్నగంటి జోగారావు,గాదె చెన్నారావు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గా వేజండ్ల సాయి కుమార్

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు బుధవారం ఉదయం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , రాయల నాగేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఆశీస్సులు తీసుకొంటున్న జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్ ఈ



సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , రాయల నాగేశ్వరరావు లు యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమించబడిన వెజండ్ల సాయి కుమార్ అభినందించి శుభాకాంక్షలు తెలియజేసినారు వారు మాట్లాడుతూ.. జిల్లాలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చెయ్యాలని, యువతను రాజకీయాలలోకి తీసుకురావాలని మా మద్దతు యూత్ కాంగ్రెస్ కు ఎల్లవేళలా ఉంటుందని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో వారితో పాటు రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ దర్జీ చెన్నారావు,రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల అంజనీకుమార్, యిజ్జగాని సత్యం, క్రాంతి, బెజ్జం గంగాధర్,రామకృష్ణ, జిల్లా మైనారిటీ కార్యదర్శి షఫీ తదితర నాయకులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఇల్లందు, ఏప్రిల్ 24, ప్రజాజ్యోతి :
సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను సూచించారు. గురువారం ఇల్లందు మండలంలోని రొంపేడు చెక్ పోస్ట్ వద్ద జిల్లా



ఎస్పీ ఆదేశాల మేరకు ఇల్లందు డిఎస్పి ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. 60 వాహనాలు పట్టుకొని కాగితాలు చెక్ చేసి ఎలాంటి కాగితాలు లేని 5 ద్విచక్ర వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించడం జరిగిందన్నారు. మత్తు పదార్థాలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహనా, హెల్మెట్ లేకపోవడం వల్ల జరిగే ప్రమాదాలు, బండి ఇన్సూరెన్స్ చేయించుకోవాలని కోరారు. గుడుంబా వల్ల ఎంతో నష్టం జరుగుతుందన్నారు. అదేవిధంగా మత్తు పదార్థాలను గుర్తించే డాగ్స్ తో ప్రతి కిరాణా దుకాణం, అనుమానస్పద స్థలాలను పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. సమాజంలో రోజురోజుకు సైబర్ నేరగాళ్ళు సరికొత్త ఎత్తుగడలతో ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐ సూర్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జనరల్ మజ్దూర్లు ఇక జనరల్ అసిస్టెంట్స్

ఇల్లందు, ఏప్రిల్ 24, ప్రజాజ్యోతి:
సింగరేణి సంస్థలో పనిచేస్తున్న జనరల్ మజ్దూర్లను ఇక నుంచి జనరల్ అసిస్టెంట్స్ గా మార్చడం జరిగిందని ఏరియా జియం వీసం. కృష్ణయ్య తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో జియం మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో కేటగిరి-1 లో పనిచేసున్న జనరల్ మజ్దూర్స్ ను ఇకపై ఆ పేరుతో కాకుండా జనరల్ అసిస్టెంట్ గా మారుస్తూ సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారి చేసిందన్నారు. ఇల్లందు ఏరియాలో 190 జనరల్ మజ్దూర్లు ఉన్నారని పేర్కొన్నారు. కారుణ్య నియామకాల్లో ఉన్నత విద్యావంతులు సైతం తొలుత బదిలీ వర్కర్స్ గా ఎంపికై ఏడాది తరువాత జనరల్ మజ్దూర్స్ గా గుర్తింపు పొందుతున్నారన్నారు. వీరికి సముచిత గౌరవం ఇవ్వాలనే ఉద్దేశంతో జనరల్ మజ్దూర్స్ హోదాను జనరల్ అసిస్టెంట్ గా మార్చడం జరుగుతుందని తెలిపారు. జనరల్ మజ్దూర్ నుంచి జనరల్ అసిస్టెంట్స్ గా మారిన వారందరికి జియం శుభాకాంక్షలు తెలిపారు.



## విద్యతోపాటు విద్యార్థులకు ఉపాధి కల్పించడమే మా లక్ష్యం ప్రిన్సిపల్ చలసాని

సత్తుపల్లి, ఏప్రిల్24 (ప్రజా జ్యోతి):
విద్యార్థులకు మంచి విద్య తో పాటు ఉపాధి అవకాశాలు కల్పించడమే



తమ లక్ష్యం అని మిస్ట్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరికృష్ణ అన్నారు. గురువారం తమ మదర్ తెరిసా ఇంజనీరింగ్ అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏమొటెక్ కంపెనీలో కళాశాల విద్యార్థుల ఎంపిక చేయటం జరిగింది అన్నారు. బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న సి ఎస్సి మరియు సి ఎస్ ఎం బ్రాంచ్ లకు చెందిన 7 విద్యార్థులు శీలం శ్రీలేఖ, షేక్ సభ కౌసర్, దారా నాగలక్ష్మి, మల్లాది అఖిల,కానూరి రమ్య,ఉప్పాల రూపనాగ శ్రీ, షేక్ తస్లీమా ఒక్కొక్కరు 4.5 లక్షల వార్షిక వేతనంతో పైతాన్ ఫుల్ స్టాక్ డెవలపర్ గా ఏమొటెక్ పిటిఈ లిమిటెడ్ సింగపూర్ కంపెనీలో ఎంపికవటం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించడమే కాకుండా, వారి ఉపాధి అవకాశాలకు తమ కళాశాల పూర్తి మద్దతుగా ఉంటుందని, చదువుకున్న కళాశాల ద్వారా ఉపాధి విద్యార్థులు కల్పించడం అదృష్టం అని అన్నారు. ఉపాధి కల్పించే విధంగా క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నామని, తెలియజేసేందుకు సంతోషిస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థి కళాశాలలో జాయిన్ అయిన రోజు నుండి ఒక గోల్, ఒక లక్ష్యంతో ఉండాలని వారికి పూర్తి సపోర్టుగా కళాశాల ఉంటుందని అన్నారు. ఇప్పటికే తమ కళాశాల తరఫున కొన్ని వందల మంది విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించామని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధి అవకాశాలు పొందిన విద్యార్థులు మాట్లాడుతూ, కళాశాలలో క్రమశిక్షణతో కూడిన తరగత గది బోధనతో పాటు కమ్యూనికేషన్స్ స్కిల్స్, సాఫ్ట్‌స్కిల్స్ మరియు అర్థమెటిక్, రీజనింగ్ అనే అంశాలను ప్రిన్సిపాల్ ప్రత్యేక చొరవతో మాకు నేర్పించడం ద్వారా,ఈ విజయం సాధ్యమైనది అన్నారు. ఈ విజయాన్ని సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్,సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీ చలసాని సాంబశివరావు, చైర్మన్ శ్రీ కంచర్ల సత్యనారాయణ, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ ఏ.బి శ్రీనివాసరావు ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ జాకీర్ హుస్సేన్ ఐ. క్యు ఏ.సి.కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.వి.రామచంద్ర రావు, సిఎస్సి విభాగం అధిపతి శ్రీ పి మారేశ్వరావు, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ టి రాఘవ రాజు,వివిధ విభాగాల అధిపతులు మరియు అధ్యాపకులు అభినందనలను తెలియజేశారు.

## జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

### -అదనపు డిఆర్‌డిఓ రవి

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 24, ప్రజాజ్యోతి :
పాల్వంచ మండలం,జగన్నాధపురం గ్రామపంచాయతీలో "జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం" సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో ముఖ్య అతిథిగా అదనపు డి ఆర్ డి ఓ - ఎన్. రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా




వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సమస్యలు మనమే గుర్తించి వాటిని పూర్తి చేసుకోవడమే స్థానిక స్వపరిపాలన ఉద్దేశం. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఇంట్లో వ్యక్తిగత మరుగుదొడ్డి, ఇంకుడు గుంత ఉండాలని సూచించారు. గ్రామ సభకు హాజరైన సభ్యుల చేత స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గురువారం నాడు పాల్వంచ మండలంలోని 36 గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఓ పోరండ్ల రంగా, కార్యదర్శి సాయిరాం, ఎస్ బి ఎం కన్సల్టెంట్ రేవతి, క్షేత్ర సహాయకులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## డీజీపీఎస్ సర్వే తో నూతన భూ కొలతలు

నేలకొండపల్లి, ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి:
ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన భూ భారతి చట్టం చట్టంతో భూ సమస్యలు పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ ముజిమ్మిల్ఖాన్ అన్నారు. మండలం లోని ముజ్జుగూడెం లో గురువారం నిర్వహించిన





రెవిన్యూ సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. భూమి స్వభావం, కొలతలు ఎక్కడ ఉంది తెలితేనే భూ సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని అన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకుని భూ భారతి చట్టం ను ప్రవేశపెట్టిందని అన్నారు. 1910 నుంచి 1930 వరకు నైజాం కాలంలో భూ సర్వే జరిగిందని అన్నారు. భూ సమస్యల పరిష్కారం సర్వేతోనే సాధ్యమని అన్నారు. జీపీఎస్ సాంకేతికతతో కూడిన యంత్రాలతో సర్వే చేపట్టం జరుగుతుందని ప్రతీ గ్రామానికి సర్వేయర్ల ను కేటాయించి సర్వే పూర్తి చేస్తామని, మండలం లోని సర్వేయర్ సర్వే సరిగా జరిగినట్లు ధృవీకరణ జరుపుతారని అన్నారు. భూమి కొలతలు, ఎక్కడ ఉందో తెలిసిన తరువాత యాజమాన్యం హక్కు తేల్చాల్సి ఉంటుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో దాదాపు లక్షకు పైగా సాదాబైనామా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీరికి పట్టాలు అందించేందుకు భూ భారతి చట్టం సౌలభ్యం కల్పించామని అన్నారు. వారసత్వ భూములకు రిజిస్ట్రేషన్ మ్యూటేషన్ చేసే ముందు తప్పనిసరిగా కుటుంబ సభ్యులందరికీ నోటీసులు జారీ చేయాలని, తరువాత మాత్రమే భూ హక్కుల బదలాయింపు జరగాలని కొత్త చట్టం చేర్చుకున్నామని, దీని వలన వివాదాలకు తావు లేకుండా ఉంటుందని అన్నారు. భూ హక్కుల రికార్డులలో తప్పులు జరిగితే అప్పీల్ చేసుకునేందుకు గతంలో సివిల్ కోర్టు కు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, భూ భారతి చట్టం ప్రకారం రెవిన్యూ కోర్టులకు ప్రవేశపెట్టిందని అన్నారు. నిర్దేశిత సమయంలో ప్రజలకు సేవలు అందేలా చట్టంలో అధికారుల పై బాధ్యత పెట్టిందని అన్నారు. భూ హక్కుల రికార్డు మ్యూటేషన్ దరఖాస్తులను 30 రోజుల లోగా పూర్తి చేయాలని, చేయని పక్షంలో దరఖాస్తు ఆటోమేటిక్ గా అమోదం పొందుతుందని అన్నారు. ఈ సదస్సులో భూ భారతి చట్టం పై అడ్వకేట్ సునీల్ పలు అంశాల పై వివరించారు. రైతులు వివిధ అంశాల పై అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. . సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ "పి.శ్రీనివాసరెడ్డి, తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ సంఘం పి.శ్రీనివాసరెడ్డి, తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ సంఘం సభ్యులు, అడ్వకేట్ సునీల్, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, పాలేరు ప్రత్యేకాధికారి రమేష్, ఏడీఏ బీ.సరిత, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో యం.యర్రయ్య, ఏవో యం.రాధ తదితరులు పాల్గొన్నారు

## మేడే సాక్షిగా సమస్యల పరిష్కారానికి ప్రతినబూనుదాం

### సింగరేణి పరిరక్షణకు కార్మికవర్గం ఒక్కటవ్వాలి

### బొగ్గుగనులు, కార్మిక క్షేత్రాల్లో మేడేను ఘనంగా నిర్వహించాలి

### వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, జి వీరాస్వామి

కొత్తగూడెం, ఏప్రిల్ 24 ప్రజాజ్యోతి :
ప్రపంచ కార్మికుల పర్వదినం మేడే సాక్షిగా సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంకోసం, కార్మికుల హక్కుల పరిరక్షణకోసం పోరాడతామని ప్రతినబూనాల్సిన అవసరం ఏర్పడిందని, భవిష్యత్తులో జరుగబోయే పోరాటాలకు కార్మికవర్గం సిద్ధంగా ఉండాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్



కేంద్రకమిటీ కార్యదర్శి వంగవెంకట్, ఆర్గనైజింగ్ కార్యదర్శి జి వీరాస్వామి పిలుపునిచ్చారు. 139వ మేడే సందర్భంగా యూనియన్ ప్రచురించిన డిమాండ్ల గోడ ప్రతిని గురువారం ఏఐటీయూసీ కార్యాలయం శేషగిరిభవంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన బొగ్గుగనుల ప్రారంభించాల్సిన అవసరం ఉందని, బొగ్గు వెలికితీత పనుల్లో ప్రేవేటి కార్మికులను నియమించే విధానాన్ని యూనియన్ వ్యతిరేకిస్తుందన్నారు. సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాల సవరణ, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన రూ. 40వేల కోట్లను తక్షణమే తిరిగి సంస్థకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లతో మేడేను జరపాలని, బొగ్గుగనుల, ఉపరితల విభాగాల్లో మేడే జెండాలను ఆవిష్కరించాలను కోరారు. సమావేశంలో నాయకులు ఎస్వి రమణమూర్తి, మల్లయ్య, రాజేశ్వరరావు, మాచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలి

ఇల్లందు, ఏప్రిల్ 24, ప్రజాజ్యోతి :
ఈ నెల 27న వరంగల్ లోని ఎల్కతుర్తి లో జరగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు బిఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ లు కోరారు. గురువారం ఇల్లందు పట్టణ, మండల పార్టీ శ్రేణులతో కలిసి బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ఇంటి పార్టీ 25వ పండుగకు స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారు. తెలంగాణ అనే పదాన్ని పలకడం నిషేధించిన సభ నుంచే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పార్టీ గులాబీ పార్టీ అని, ఒకే ఒక్కడుగా పార్టీని స్థాపించి నాలుగు కోట్ల మంది తెలంగాణ





ప్రజలకు ఇది మా తెలంగాణ అని సగర్వంగా చెప్పుకునేలా చేసిన నాయకుడు మన బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ అన్నారు. మాది తెలంగాణ అని చెప్పుకోవడంలో నాముషీ పడ్డ తెలంగాణ ప్రజలకు ఇది మా తెలంగాణ, మన తెలంగాణ అని సగర్వంగా గల్లా ఎత్తుకొని చెప్పుకునేలా చేసింది గులాబీ జెండా, గులాబీ అధినేత కేసిఆర్ అని పేర్కొన్నారు. రజతోత్సవ పండగకు ప్రతి ఇంటి నుండి గులాబీ దండులాగా కదిలి, ఊరు వాడ ఏకమై, ప్రతి వాడ వాడలో గులాబీ జెండాను ఎగురవేసి స్వచ్ఛందంగా కదలి రావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిలివేరి సత్యనారాయణ, లకావత్ దేవి లాల్ నాయక్, పరుచూరి వెంకటేశ్వర్లు, ఎస్. రంగనాథ్, జాఫర్ హుస్సేన్, శీలం రమేష్, ఖమ్మంపాటి రేణుక, అజ్మీరా బావు సింగ్ నాయక్, అబ్దుల్ నబీ, మహమ్మద్ జబ్బార్, గిన్నారపు రాజేష్, సాతల హరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, రాచపల్లి శ్రీను, లలిత్ కుమార్ పాసి, నెమలి నిఖిల్, సుందరగిరి శ్రీను, తోటకూర శ్రీకాంత్, వంగ సునీల్, రామ్ లాల్ పాసి, ములుగుండు ఉపేందర్, బజారు సత్యనారాయణ, వార రమేష్, డేరంగుల పోశం, యలమద్ది రవి, భూక్య సురేష్, పరికపెల్లి రవి, శనిగరపు శ్రీరామ్, వైకుంఠం, భూక్యా నందు నాయక్, మాన్య భూఖ్య నందు నాయక్, భూక్యా హుస్సేన్, అంజి కుమార్, బోద రమేష్, లస్కర్, శ్రీను, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పహల్గమ్ మృతులకు టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో నివాళులు

భద్రాచలం టౌన్, ఏప్రిల్ 24, ప్రజాజ్యోతి : స్థానిక నీటిపారుదల శాఖ సర్కిల్ ఆఫీస్ లో జమ్ము కాశ్మీర్ పహల్గమ్ నందు ఉగ్రవాదులు జరిపిన కాల్పులలో అశువులు బాసిన 27 మంది చిత్రపటాలకు టీఎన్జీవోస్ అధ్యక్ష కార్యదర్శులు డెక్క నరసింహారావు గగ్గూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి



వ్యక్తపరిచి, మౌనం పాటించారు. తదనంతరం నల్లబ్యాడ్జీలు ధరించి పాకిస్తాన్ చర్య పట్ల తీవ్ర నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు శ్యామల శ్రీనివాస్, సాధిక్ భాష మాట్లాడుతూ పాకిస్తాన్ చర్య పిరికిపంద చర్యలని, ఇటువంటి చర్యలకు తగిన గుణపాఠం చెప్పాల్సిన బాధ్యత భారత ప్రభుత్వంపై ఉన్నదని, దానికి అనుగుణంగా త్వరలోనే భారత ప్రభుత్వం ధీటైన సమాధానం చెబుతుందని, యావత్ ప్రపంచ దేశాలు ముక్తకంఠంతో ఈ చర్యను తీవ్రంగా ఖండించాయని తెలియజేశారు. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు ఇటువంటి పిరికిపంద చర్యలకు పాల్పడితే భారత సైన్యం త్వరలోనే బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైనదని త్వరలో అది జరిగితీరుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పడిగ నరసింహారావు, బాలకృష్ణ హరన్ గాంధీ, లింగమూర్తి వెంకటరమణ, మల్లికార్జున ప్రసాద్, శాంత కుమారి, గంగరాజు, అన్వర్, పాపారావు, సత్యనారాయణ తదితర ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదం నశించాలి..

### కాశ్మీర్ మరణ కాండను ఖండిస్తున్నాం.. ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ కొత్తగూడెం

కొత్తగూడెం, ఏప్రిల్ 24, ప్రజాజ్యోతి : ఉర్దూఘర్ జమ్మూ కాశ్మీర్ పహల్గాం పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడిలో మృతి చెందిన సంఘటన దేశం మొత్తం తీవ్ర దిగ్భ్రాంతికి లోనైందని ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ కొత్తగూడెం ఆధ్వర్యంలో గురువారం ఖండించారు. మృతి చెందిన





కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కొన్ని నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. దేశ ఐక్యత శాంతి పరిరక్షణ ముఖ్యమని, ఉగ్ర మూకలను కఠినంగా శిక్షించాలని, దేశంలో ఉగ్రవాదాన్ని అణిచివేయాలని రేపు 25 న శుక్రవారం నాడు అన్ని మసీదులలో పహాల్గం ఉగ్రదాడుల్లో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రత్యేక ప్రార్థనలు జరపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నయీామ్ ఖురేషి, అబ్దుల్ రబ్, ఏ డబ్ల్యు ఎస్ అధ్యక్షులు అమీర్ ఖాద్రి, ఆబిద్ హుస్సేన్, షరీఫ్ భాయ్, సయ్యద్ అన్వర్ అలీ, బాబు జానీ ఖాన్, రామవరం మస్జిద్ అధ్యక్షులు, అంకుష్, ఉస్మాన్, షమీయుద్దీన్, ఎండి జమాల్,ఖాజా ఉస్మాన్, హమీద్, తదితరులు పాల్గొన్నారు.

# పహాల్గామ్ ఉగ్రదాడి అమానవీయం

## అమాయక ప్రజలపై జరిగిన పాశవిక దాడిని ముక్తకంఠంతో ఖండించాలి

## జమ్మూ-కాశ్మీర్ ప్రజలకు భారత పౌరసమాజం అండగా ఉంటుంది

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

కొత్తగూడెం, ఏప్రిల్ 24, ప్రజాజ్యోతి : జమ్మూ-కాశ్మీర్ పహల్గామ్ యాత్రికులపై ఉగ్రవాదులు జరిగిన పాశవిక, పైశాచిక దాడి, మారణహోమం అమానవీయమని, ఈ దాడిని భారత కమ్యూనిస్టు పార్టీ కండిస్తుందని ఆ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని రామవరం ఆటో అడ్డాలో జరిగిన కార్మికుల సమావేశం సందర్భంగా ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి నివాళులర్పిస్తూ మౌనం పాటించారు. అనంతరం జరిగిన సమావేశంలో సాబీర్ పాషా మాట్లాడుతూ ఉగ్రవాదులు దేశపౌరులపై కాల్పులు జరిపి హత్య చేయడం అనాగరిక చర్యని ఈ దాడిని యావత్ భారత పౌరసమాజం ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ఉగ్రవాదులు కేవలం హిందువులని లక్ష్యంగా చేసుకొని కాల్చి చంపడం దేశంలో మతసామరస్యాన్ని దెబ్బతీసేందుకేనని స్పష్టమవుతోందని, ఇది ముమ్మాటికీ పిరికిపంద చర్యేనని స్పష్టం చేశారు.




హిందూ, ముస్లింల మధ్య చిచ్చు రేపి దేశ సమైక్యతను దెబ్బతీసేందుకు పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు ఇలాంటి దుచర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దేశంలో కొందరు హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ పబ్బంగడుపుకుంటుంటే ఉగ్రవాదులు దాన్ని ఆసరాగా చేసుకొని మత చిచ్చు పెడుతున్నారన్నారు. కొద్ది రోజులక్రితం పాక్ ఆర్మీ చిఫ్ అదేవిధంగా ఉగ్ర లష్కరే తోయిబా చీఫ్ కమాండర్ పరోక్షంగా హెచ్చరించినా కేంద్రం నిర్లక్ష్యం చేయడంవల్ల ఉగ్రదాడి జరిగిందని ఆరోపించారు. జరిగిన ఉగ్రదాడి ఇంటిలిజెన్స్ వైఫల్యమా, భద్రతా సిబ్బంది నిర్లక్ష్యమా కేంద్రమే తేల్చుకొని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా పకడ్బందీ చెర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, డిమాండ్లు, మేడే ఉత్సవాలపై చర్చించారు. సమావేశంలో ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కంచర్ల జమలయ్య, మర్రి కృష్ణ, జలీల్, శ్రీనివాస్, హాబీబి, రాఫ్య్, ఆనందరావు, జంజర్ల శివ, బాషా, నాగుల్ మీరా, గుబ్బల శ్రీను, యూసుఫ్, జానీ, రవీందర్, సలీం, జిలాని, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో భూసమస్యలు పరిష్కారం

- రైతులకు ఉచిత న్యాయ సేవలు
- ఆధార్ తరహాలో భూకమతాలకు భూదార్ సంఖ్య కేటాయింపు
- ఏటా భూ రికార్డుల ఆధునీకరణ
- అవగాహన సదస్సుల్లో కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో ,ఏప్రిల్ 24, (ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంతో గడువులోగా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. గురువారం మానకొండూర్ లోని కేఎస్ఆర్ ఫంక్షన్ హాల్,శంకరపట్నంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులకు కలెక్టర్ హాజరై చట్టంతో కలిగే ప్రయోజనాలు వివరించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మండలంలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో ధరణి చట్టంతో చిన్న సమస్య పరిష్కారం కోసమైనా సివిల్ కోర్టుల చుట్టూ తిరుగుతూ ఇబ్బంది పడే వారన్నారు.కానీ భూభారతి చట్టంలో రెండంచెల అప్పీలు వ్యవస్థ తీసుకొచ్చారని దీంతో చాలావరకు భూ సమస్యలు తహసీల్దార్, ఆర్డీఓ స్థాయిలోనే పరిష్కారం అవుతాయని వివరించారు.నూతన చట్టంలో తప్పుల సవరణకు అవకాశం ఉంటుందని.పేదలకు ఉచిత న్యాయ సేవలు కూడా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మనకు ఆధార్ తరహాలో భూ కమతాలకు భూదార్ సంఖ్య కేటాయించనున్నట్లు వివరించారు.దీంతో భూ ఆక్రమణలకు అడ్డుకట్ట పడుతుందన్నారు. గతంలో రికార్డులు చూసి రిజిస్ట్రేషన్లు చేసేవారని కొత్త చట్టంలో మాత్రం క్షేత్రస్థాయిలో పరిశీలించి,వివరాలు తెలుసుకున్న తరువాతనే రిజిస్ట్రేషన్లు చేస్తారని అన్నారు. భవిష్యత్తులో వివాదాలకు ఆస్కారం లేకుండా పట్టాదారు పాసు పుస్తకాల్లో సమగ్ర వివరాలతో హద్దులను పేర్కొంటూ భూమి పటం (మ్యాపు) పొందుపరుస్తామని వివరించారు.ఈ చట్టం లో నివాస స్థలాలు, గ్రామకంఠం, ఆబాది స్థలాలు, వ్యవసాయేతర భూముల వివరాలను కూడా పొందుపరుస్తున్నట్లు పేర్కొన్నారు. ఎవరైనా మోసపూరితంగా ప్రభుత్వ భూములు, దేవాదాయ శాఖ, ఆబాది భూములు, అసైన్డ్ భూములు పొందితే విచారించి వాటిని రద్దు చేసే అధికారం అధికారులకు ఉంటుందని స్పష్టం చేశారు. తమ భూ సమస్యలు పరిష్కరించాలని అప్పీలు చేసుకున్న రైతులకు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి తమ భూములపై పూర్తి హక్కులు కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. భారతి చట్టం ప్రవేశం పెట్టడానికి ముందు క్షేత్రస్థాయిలో భూ సమస్యలు పరిష్కరించేందుకు తహసిల్దార్, ఆర్డీవో, అదనపు కలెక్టర్, కలెక్టర్ కు అధికారాలు ఇచ్చారన్నారు. దీంతో గతంలో కలెక్టర్



వద్ద పెండింగ్ లో దరఖాస్తుల సంఖ్య 11వేల నుంచి రెండు వేలకు తగ్గిందన్నారు.అదనపు కలెక్టర్ (రెవిన్యూ) లక్ష్మీ కిరణ్ మాట్లాడుతూ.. ధరణి పోర్టల్ కారణంగా భూ సమస్యలు పెరిగిపోయాయని అన్నారు. అప్పుడు కేవలం భూ సమస్యలను పరిష్కరించే అధికారం కలెక్టర్ కి ఉండేదని.. నూతన చట్టంతో కిందిస్థాయి అధికారులకు కూడా అధికారాలు ఇచ్చారని తెలిపారు.ఏవైనా భూసమస్యలు ఉంటే తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని రైతులకు సూచించారు. సాధ్యమైనంత త్వరగా దరఖాస్తులను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.కరీంనగర్, హుజురాబాద్ ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు మాట్లాడుతూ చట్టంలోని వివిధ రకాల సెక్షన్లను వివరించారు. సాదా బైనామా పెండింగ్ దరఖాస్తులపై కోర్టు స్టే విధించడం వల్ల ధరణిలో పరిష్కరించేందుకు అవకాశం లేకపోయిందని.. ప్రస్తుత ఈ కొత్త చట్టంలో పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతుల నుంచి సలహాలు సూచనలు స్వీకరించారు. అంతకుముందు కాశ్మీర్ లోని పహల్గామ్ ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి సంతాపంగా మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, ఎంపీడీవోలు, నాయకులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# పదేళ్ల బీఆర్ఎస్ పాలన స్వర్ణయుగం

హైదరాబాద్,ఏప్రిల్24(ప్రజాజ్యోతి): తన పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేసీఆర్ ఉద్యమ నినాదాలను నిజం చేశారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గ్రామస్వరాజ్యం కోసం జాతిపిత మహాత్మాగాంధీ కన్న కలలను కూడా సాకారం చేశారని చెప్పారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా కేటీఆర్.. బీఆర్ఎస్ హయాంలో జరిగిన పల్లె ప్రగతిని గుర్తుచేస్తూ తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. ఆ పోస్టులో కేటీఆర్.. 'పదేళ్ల పాలనలో ఉద్యమ నినాదాలను నిజం చేయడమేగాక గ్రామస్వరాజ్యం కోసం జాతిపిత మహాత్ముడు కన్న కలలను కూడా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సాకారం చేశారు. ఇవాళ జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం జరుపుకుంటు-న్న వేళ.. పల్లెసీమలే దేశానికి పట్టు-గొమ్మలన్న మహాత్మా గాంధీ ఆశయాలే స్ఫూర్తిగా బీఆర్ఎస్ పాలనలో ప్రాణం పోసిన 'పల్లెప్రగతి'ని గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. సమైక్య పాలనలో దశాబ్దాలపాటు- దగాపడ్డ పల్లెలను దర్జాగా కాలర్ ఎగరేసుకునే స్థాయికి తీర్చిదిద్దిన సందర్భాలు అపూర్వం. అనితర సాధ్యం.' అని పేర్కొన్నారు. సమస్యల సుడిగుండంలో విలవిలలాడిన ప్రతి పల్లె




నాడు సకల సౌకర్యాల హరివి÷-లలైంది. కేసీఆర్ సంకల్పంతో ప్రతి పల్లెసీమ ప్రగతిసీమగా మారింది. ప్రతి పల్లెలో డంప్ యార్డు తప్ప.. చెత్త కంపు లేని స్థితి వచ్చింది. కూలిపోయే స్థితి ఉన్న ఖాళీ ఇండ్ల కిరికిరి నుంచి పొంగిపొర్లే మురికి కాలువల శుభ్రత వరకూ ప్రతి సమస్యకు పదేళ్ల పాలనలో శాశ్వత పరిష్కారం దొరికింది. కలుషిత నీటి కలకలం లేకుండా, సీజనల్ రోగాల చింతలేకుండా సాగిన పంచాయతీల ప్రస్థానం గ్రామ స్వరాజ్యంలో ఓ స్వర్ణయుగం.' అని కేటీఆర్ రాసుకొచ్చారు. పచ్చదనానికి కొదవ లేకుండా, నిధులకు కొరత లేకుండా, విధులకు ఆటంకం లేకుండా, ప్రతి ఊరును మెరుగైన జీవనానికి మారుపేరుగా మార్చింది కేసీఆర్ విజనే. దేశంలో 3 శాతం జనాభా ఉన్న తెలంగాణ, పల్లెప్రగతిలో 30 శాతం అవార్డులను గెలుచుకోవడం పల్లె ప్రగతిలో భాగస్వాములైన ప్రతి ఒక్కరి విజయం. నాడు పదేళ్లపాటు- మురిసిన పల్లె, కాంగ్రెస్ పాలనలో నేడు మళ్లీ కన్నీరు పెడుతోంది. కాంగ్రెస్ పాలనలో గ్రామస్వరాజ్యం పూర్తిగా గాడితప్పింది. ఏడాదిన్నర గడిచినా స్థానిక సంస్థలకు ఎన్నికలు లేవు. 15వ ఆర్థిక సంఘం నిధులు లేవు. గ్రామాల్లో కనీస వసతులు లేవు. పల్లె ప్రజలకు గుక్కెడు మంచినీళ్లు దిక్కు లేవు.' అని కేటీ-ఆర్ నేటి దుస్థితిని వివరించారు. చివరికి రాష్ట్రంలో పంచాయతీ సిబ్బందికి వేతనాలు లేవు. ఉపాధి హామీ కూలీలకు పనిదినాలు లేవు. మాజీ సర్పంచ్‌ల బిల్లులకే మోక్షం లేదు. దేశంలోనే ఆదర్శ గ్రామాలకు చిరునామాగా నిలిచిన తెలంగాణ పల్లెలు అధ్వాన పరిస్థితులకు అడ్రస్‌గా మారడం అత్యంత బాధాకరం. ఢిల్లీ పార్టీలను నమ్మిన పాపానికి పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిన తీరును తెలంగాణ పల్లె ప్రజలు గమనిస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉండి తీవ్ర అన్యాయం చేస్తున్న బీజేపీకి, పచ్చని పల్లెలను సంక్షోభంలోకి నెట్టిన కాంగ్రెస్ పార్టీకి జనం కర్రుకాల్చి వాతపెడుతరని హెచ్చరించారు.

# అప్రమత్తతతో నౌకాదళం

**మొదటిపేజీ తరువాయి..**

వంటి వాటిని సీస్కిమ్మింగ్ టార్గెట్‌లుగా పేర్కొంటారు. ఐఎన్ఎస్ సూరత్, వివిధ రకాల మిలటరీ ప్లాట్‌ఫామ్‌లతో కలిసి లక్ష్యాన్ని ట్రాక్ చేస్తూ ధ్వంసం చేసింది. ఇక టార్గెట్‌పైకి మీడియం రేంజ్ సర్ఫేస్ టు ఎయిర్ మిసైల్ ను వినియోగించారు. పహల్గాం ఉగ్రదాడితో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో తాము ఉపరితలంపై నుంచి ఉపరితలంపైకి ప్రయోగించే క్షిపణి పరీక్షలు నిర్వహిస్తామంటూ పాక్ మిలటరీ నోటమ్ విడుదల చేసింది. ఈ పరీక్షలు 24, 25 తేదీల్లో చేపడతామని వెల్లడించింది. అదే సమయంలో ఐఎన్ఎస్ సూరత్ సరికొత్త మైలురాయిని చేరే సీస్కిమ్మింగ్ పరీక్షను నిర్వహించడం గమనార్హం. వాస్తవానికి సర్ఫేస్ టు సర్ఫేస్ క్షిపణులపై ఎంఆర్-ఎస్ఏఎంలు ప్రభావవంతంగా పనిచేస్తాయి. విమానవాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్ అరేబియా సముద్రంలోకి వచ్చింది.

ఉపగ్రహ ఛాయా చిత్రాలు దీనిని ధ్రువీకరించాయి. ప్రస్తుతం కర్ణాటకలో కార్వార్ పోర్టు సమీపంలో ఇది గస్తీ కాస్తోంది. కాకపోతే కొన్ని వారాల ముందే అనుకొన్న ప్రణాళిక ప్రకారమే దీని మోహరింపు జరిగిందని చెబుతున్నా.. పహల్గాం దాడి వేళ ఈ సమాచారం బయటకు రావడం గమనార్హం. ఈ విజయవంతమైన పరీక్ష భారతదేశ రక్షణ సామర్థ్యాలను పెంపొందించడంలో మరో ముఖ్యమైన భూమిక పోషిస్తుంది. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత ఈ పరీక్ష జరిగింది. పాక్ సైన్యం ఈ మారణ హోమానికి కుట్ర పన్నినట్లు- నివేదికలు అందుతున్న నేపథ్యంలో తాజా టెస్ట్ ఫైర్ పాకిస్తాన్‌కు ఒక వార్నింగ్ గా ట్రీట్ చేస్తున్నారు. అంతేకాదు, ఇవాళ లేదా రేపు పాకిస్తాన్ తన కరాచీ తీరప్రాంతం నుండి, దాని ప్రత్యేక ఆర్థిక మండలంలో, ఉపరితలం నుండి ఉపరితలం వరకు క్షిపణి పరీక్షను నిర్వహించాలని ప్రణాళికలు వేస్తున్నట్లు నిఘా వర్గాల సమాచారం నేపథ్యంలో మన టెస్ట్ ఫైర్ జరగడం విశేషం. పరీక్షా ప్రయోగం యొక్క వీడియోను పంచుకుంటూ, భారత నావికాదళం.. తాజా స్వదేశీ గైడెడ్ క్షిపణి విధ్వంసక నౌక ఒకా సూరత్ సముద్ర స్కిమ్మింగ్ లక్ష్యాన్ని విజయవంతంగా నిర్వహించిందని, ఇది మన రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేయడంలో మరో మైలురాయిని సూచిస్తుందని పేర్కొంది.ఇప్పటికే దౌత్య విభాగంలో పాక్‌తో సంబంధాలను భారత్ మరింత తగ్గించుకొంది.






Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967